SOME PAGES IN THE ORIGINAL CONTAIN FLAWS AND OTHER DEFECTS WHICH APPEAR ON THE FILM

శరత్చంద్ర, చట్టోపాధ్యాయ, 1876-1938

మృత్యురంగిణి

రాజమహేంద్రవరము, 1924

Record no. 496

Śaratcaṃśaratcandra,

Caṭṭopādhyāya, 1876-1938

Mṛtyuraṅgiṇi

Rājamahēndravaramu, 1924

Record no. 496

Bibliographic Record Target

శరత్చంద్ర, చట్టోపాధ్యాయ, 1876-1938.

మృత్యురంగిణి / శరచ్చంద్రసర్కారు వంగభాషనుండి తెలిఁగించినది శ్రీ చిల్లరిగె శ్రీనివాసరావు.- 1st ed.- రాజమహేంద్రవరము : సరస్వతీగ్రంథమండలి, 1924.

150 p. ; 19 cm.

Record no. 496

Śaratcaṃśaratcandra, Caṭṭopādhyāya, 1876-1938.

Mṛtyuraṅgiṇi / Śaraccandrasarkāru Vaṅgabhāṣanuṇḍi Teliṁgiñcinadi Śrī Cillarige Śrīnivāsarāvu.- 1st ed.- Rājamahēndravaramu : Sarasvatīgranthamaṇḍali, 1924.

150 p. ; 19 cm.

Record no. 496

మృత్యురంగిణి.

శ్రీ శరచ్చంద్రసర్కారు

వంగభాషనుండి తెలిఁగించినది

శ్రీ చిల్లరిగె శ్రీనివాసరావు, బి. ఏ.

సరస్వతీ గ్రంథమండలి
రాజమహేంద్రవరము

Saraswathi Press: Rajahmundry
Printed and Published by
A. Lakshmanaswamy Naidu
1 St Edition—1924

మృత్యురంగిణి

ప్రథమ పరిచ్ఛేదము

ఓగిల్బి సాహేబు వృత్తాంతము

౧౮౮౮—సంవత్సరము జూలై ౨వ తారీఖు రాత్రి ఎనిమిదిగంటలవేళ నేను మాయింటి వెలుపల గదిలోఁ గూర్చుండియుంటిని. అప్పు డొక్క తెల్లజాతివాఁడు నా లోనికి వచ్చెను. అతని వేషమును అభినయములును ఉత్తమ వంశజాతుఁడని తెలుపుచుండెను. కాని ముఖలక్షణములు మాత్రము సందేహమును బురికొల్పుచుండెను. ఏమైన నేమి? నేను వానిఁగూర్చుండుమని మర్యాదచేసితిని.

ఆతఁడు కూర్చుని నావంకఁదిరిగి ఇట్లుగాఁ బల్కరించెను, ‘మహాశయా! తమ రిప్పు డొక్కసారి అనుగ్రహించి ఆలీపురము రాఁగలరా? నాబంధువు లొక్కరు చాల వ్యాధిగ్రస్తులై యున్నారు. తమతో నాయన యేమో మాటలాడవలెనని యుద్దేశపడి యున్నట్లు మాకుఁ దోచుచున్నది. ఆయన తన బాధలో మాటిమాటికి మీపేరు నుచ్చరించుచున్నారు. అందుచేత నాయన భార్య మిమ్ములను వెంటఁబెట్టుకొని రమ్మని చెప్పిన మీఁదట నేను వచ్చితిని!

నేను—ఆయన పేరేమి?

వాఁడు—వ్రజేశ్వరరాయి.

నేను—ఓః! ఆయనను నేను బాగుగా నెఱుఁగుదును. ఆ
హిందూధర్మమును బరిత్యజించి క్రైస్తవుఁడైనపుడు గ
గంద్రగోళమైనది. వాని బంధువు లందఱును కో
పులై చాల యల్లరి చేసినారు. అప్పుడు మేమిద్దఱము
కాలేజిలోఁ గలిసి చదువుకొనుచుండెడివారము.
నేను డాక్టరు పరీక్షకు చదివినాను. అతఁడు యమ్.
బి. యల్ చదివి వకీలైనాడు. నేను వైద్యవృత్తి
లంబించినాను. న్యాయస్థానములో నాతనికి త్వరిత
నభివృద్ధి లభించినది. నేను మెల్లమెల్లగా నున్నతినొం
చున్నాను. అతఁ డెంత యెక్కువ ధనము నంపాదించి
తన చిన్ననాటి లోభిత్వమును మరువలేకుండనున్నా
అది యంతయు నిప్పుడెందుకు? ఆయన వ్యాధి యేమి?

వాడు—ఏదో ఒక విధమైన మూర్ఛరోగమువలెఁ గాన్పి
చున్నది. ఎటుల వచ్చినదో ఏమైనదో ఏమియును జెప్ప
వీలులేదు. ఆయన భార్య చాల భయపడుచున్నది
మిమ్మును దోడితెమ్మని నన్ను పంపినది.

నేను—ఇంకను మూర్ఛ అటులనే యున్నదా? స్మృతి
మైన వచ్చినదా?

వాడు—అటులనే యున్నది.

నేను—ఆయన ప్రథమభార్య చనిపోయినది కాదా?
తరువాత నొక ఇంగ్లీషు స్త్రీని వివాహమాడినట్లు నేను విన్నా

వాడు—చిత్తము. ఔను. నేనా ఇంగ్లీషు స్త్రీయొక్క సోదరు

నేను—ఓః! అటులనా, అటులనా, మంచిది మంచిది
ఈ మాట లాడిన విమ్మట నే నా యాగంతుకునితో
వెంటనే బయలుదేరి వెడలితిని.

౨

నేను వర్జేశ్వరరాయియొక్క బావమరదితో నొక
బండినెక్కి వెంటనే ఆలీపురమునకై బయలుదేరితిని.
ఆకాశమున నప్పుడు చిన్నచిన్న మేఘపంక్తులు సంచారము
సేయుచున్నవి. మందవాయువులచే నవి మెల్లమెల్లగఁ బయ
నమై పోవుచున్నవి. కోలాహలమంతయు నొక్కసారిగా నాగి
పోయినది. కలకత్తా పురమధ్యమున మైదానముయొక్క
...వు ఆసమయమునఁ జూడవలెను.

మైదానమును దాటి సకాలములో మేము వర్జేశ్వర
రాయి... యిల్లు చేరితిమి.

వర్జేశ్వరరాయిగారింటికి నే నిదివఱకనేకసార్లు పోయి
యుంటిని. ఇల్లు చాల పురాతనమైనది. బయటివైపు
మాత్రము బాగుగా గచ్చు చేయించి కొంత వఱకు నూతన
ముగాఁ గనఁబడునట్లు ఉంచఁబడినది.

లోపలకు ప్రవేశించుటకు ముందుగా కబురు పంప
...కవసరము లేక పోయినది. ఏలయన, నావెంట వర్జే
శ్వరరాయిగారి బావమరిదియున్నాఁడు. అతఁడు నన్ను నర
సరి అంతఃపురములోనికి తీసికొనివెళ్ళినాఁడు.

రెండవ అంతస్థుమీద సుసజ్జితకక్ష్యయున్నది. అక్క

నొక శుభ్రమైన పక్కమీద నా స్నేహితుడు వజ్రేశ్వరరాయి పడుకొని యున్నాడు. నేను ఇంట్లో ప్రవేశించినతోడనే నా వెంట వచ్చినవాడు తన సోదరిని పిలిచి 'డాక్టరు ఓగిల్వీగారు వచ్చినా'రని చెప్పెను.

సహోదరుని మాట విని వజ్రేశ్వరరాయిగారి నవవివాహితభార్య ఆసనమునుండి లేచి కొంచెము ముందుకువచ్చి నన్ను మర్యాదచేసి మాటలాడెను. ఈమె ఇంగ్లీషు స్త్రీ కావున నీమె పేరు చెప్పినప్పుడు నేను మిసెసు రాయి అని చెప్పిన పాఠకులకు సులభముగ తెలియఁగలదు.

మిసెసు రాయియొక్క వయస్సు సుమారు ముప్పది సంవత్సరము లుండవచ్చును. అయినను ఆమె సుందరరమణి యని నేను చెప్పఁగలను. ఆమె బాగుగ ప్రౌఢయైనను యౌవన లావణ్యము నేమియుఁ గోల్పోలేదు. ఆమెయొక్క ముఖవిలాస మంత చిత్తాకర్షకము కాకపోయినను ఆమె అంగసౌష్ఠవమును వర్ణమాధుర్యమును మనోహరకలితమై యొప్పారుచుండెను. ఆమెయొక్క వివిధాంగసామంజస్యము అసమానధురీణతం జెందియుండెను. శరీరకాంతి గులాబి పువ్వుల [illegible]రపించుచుండెను. కృష్ణకాంతుల వెదజల్లు నామె కేశభారము పృష్ఠోపరిభాగమునఁ బడి సంచరించుచుండెను.

వజ్రేశ్వరుని భార్య కంఠస్వర మతికోమలమై [illegible] మధురమై యొప్పుచుండెను. ఆమె చూపులయందే మా[illegible] [illegible]తను చపలతలేదు. ఇట్టి సుందర రమణియొక్క ముఖము

నం దెంత లావణ్య మొప్పుచున్నదో యంత లావణ్యము మనోరంగమునం దున్నట్లు కాన్పించదు. అంతేకాదు. ఆరూపరాశిమధ్యమునుండి బయలు వెడలి యామె ముఖమున నొక్క దారుణకఠోరచిహ్నము మూర్తీభవించి యున్నట్లు ప్రస్ఫుటమగుచుండెను. కనుంగవఁ జూచిన నొక్కింత గర్వమున్నట్లు కాన్పించుచున్నది.

అంతట రెండుమూడు ప్రస్తావన వాక్యములాడి నేను రోగిని పరీక్ష సేయఁ దొడఁగితిని. పరీక్ష యెంత సేపో పట్టలేదు. వెంటనే యాతఁడు ప్రాణాపాయకరమగు రోగముచే పీడితుడైనట్లు నాకు గోచరించెను. చైతన్యము చాలవరకు నశించెను. విశేషదినములు బ్రతుకునట్లులేదు. అంతట చికిత్సకుని కర్తవ్య మేమి? మిసెసు రాయికి రెండుమూడు ఉత్సాహవాక్యములు 'ఏమియును విశేషము భయపడవలసిన పనిలేదు. నెమ్మదిమీద నిమ్మళింపవచ్చును. ఫరవాలేదు' అనిచెప్పి అక్కడనుండి సెలవుపుచ్చుకుని బయటకు వచ్చితిని.

మిసెసు రాయియొక్క సహోదరుడు—అనగా మా యింటికి వచ్చి నన్ను పిలిచికొని వచ్చినవాడు—నాతోఁగూడ బయటకు వచ్చెను. వీనిపేరు మిస్టరు [illegible]క్. ఈతఁడు నన్ను చింతాయుక్తునిగాఁ జూచి 'జబ్బు చాలా యెక్కువగా నున్నదా యేమి?' అని అడిగెను.

నేను—ఔను, ఎక్కువ వన్న మాటే!

కుక్—నాసోదరితో నే మాత్రమును మీరామాట చెప్పలేదేమి? పైగా ధైర్యముగా మాటలు చెప్పివచ్చినారు.

నేను—కోమలమనస్కులగు నాడవారియొద్ద నాసన్నవిపత్తును గూర్చి మాటలాడుటంత యుక్తముగాదు. అట్లుచెప్పుట వలన నామెకు కష్టముగా నుండునని తలంచితిని.

కుక్—అయితే మిస్టరురాయి బ్రతుకు నాశ లేదా?

నేను—ఆశ బొత్తుగా లేదని చెప్పజాలను గాని బహుకొంచెము. ఆయన బ్రతుకుట చాల దుర్లభము.

కుక్—అంత నిరాశయా! ఎట్టి దుఃఖము సంప్రాప్తమైనది! నాసోదరి యింత త్వరలో పతివిహీనయగునా? అటులైన వ్రజేశ్వరరాయి కొక కుమార్తెయున్నది. మిస్ మనోమోహిని, ఆమెకీ విషయము తంతి యిచ్చుట మంచిదని తలంచెదను.

నేను—ఏమి, ఆమె ఎక్కడున్నది?

కుక్—ఆమె ఒడలియందు రుగ్మత కల్గినది. అందుచేత బొంబాయివెళ్ళి వ్రజేశ్వరరాయియొక్క స్నేహితుని ఇంటియొద్దనుండి మందు పుచ్చుకొనుచున్నది.

నేను—ఆమెకు తంతి ఇచ్చినను తండ్రి బ్రతికియుండగా వచ్చి చేరలేదని తలంచెదను.

ఈ విధముగా ఇంకను నాలుగు మాటలు మా[illegible]న పిమ్మట నేను ఔషధ పత్రమును వ్రాసి యిచ్చి ఇంటికి వచ్చినాను.

3

మఱునాడు ఆదివారము ఉదయము పదిఘంటలకు నేను వ్రజేశ్వరరాయిగారి యింటికి వెళ్ళి ఆయనను చూచి వచ్చితిని. ఆయన పూర్వమువలెనే స్మృతితప్పి పడియుండెను. ఈపర్యాయమును మిస్టరు కుక్కు నన్ను మేడమీదకు తీసికొనివెళ్ళెను. ఆసాయంకాల మేడుగంటలకొక్కసారియు ఆమరునా డుదయమున నొక్కసారియు తిరిగి వెళ్ళి నేను చూచితిని. ఆయన బ్రతుకునట్టి ఆశ యేమాత్రమును గాన్పించలేదు. కడచిన మూడు దినములలోను ఆయన కొక్కసారియు తెలివిరాలేదు ఆయనకు స్మారకము వచ్చుటకు నే ననేక ప్రయత్నములు చేసితిని. స్నేహితుని బ్రతికించుటకు చాల యాలోచించి నేను సర్వోత్కృష్టములగు మందులనేకములు వాడితిని. కాని వాని వలన నే మాత్రమును ప్రయోజనము కనబడలేదు. సేవశుశ్రూషాదులందే మాత్రమును లోపములేదు. మిసెసురాయి అన్నాహారములు మాని సదా, స్వామిసేవయం దప్రమత్తురాలై శయ్యాపార్శ్వమునఁగూర్చుని యుండెను. ఆమె చేయవలసిన యత్నము నందును పరిశ్రమ యందును ఏ ప్రకారము వంకఁ బెట్టుట కెట్టి అవకాశము లేశమాత్రమును లేదు.

సోమవారము మధ్యాహ్నము మూడుగంటలకు నేను మఱియొకసారి రోగిని చూచుటకు వెళ్ళితిని. ఇంట్లో ప్రవేశించిన తోడనే వైఖరిఁజూడగా వ్రజేశ్వరరాయి, పరల

గతుఁడైనట్లు స్పష్టముగాఁ దెలియవచ్చినది. మేడక్రింద చావడిలోనే మి. కుక్కును మిసెసు రాయియు నాకు కనఁబడిరి.

మిసెసురాయి నన్ను చూడఁగనే పెద్దపెట్టున నేడువఁజొచ్చెను. మి. కుక్ 'ప్రతాపేశ్వరరాయిగారొక్క అరగంట క్రింద కాలము చేసినారు' అని నుడివెను.

నేనా మాట విని మి. కుక్కుతోఁ గూడ మేడ యెక్కి మృతకళేబరమును జూచి క్రిందకు దిగి వచ్చితిని.

'పాపము! మిస్ మనోమోహిని సమయమునకు రాఁజాలదని తలంచెదను' అని పలికితిని.

మి. కుక్ అత్యంతవిచారభావముతో, 'రాఁజాలదు. నేను నా సోదరి నొక్క నిమిషమైన విడిచిపెట్టి బయటకు వెడలఁజాలకపోతిని. అందుచేత టెలిగ్రాపు కూడ ఇయ్య లేక పోతిని.'

వాని మాటలు పూర్తి కాకముందే ఒక బండి వచ్చి ఇంటి వాకిట నిలిచెను. ఆ బండిలోనుండి ఒక్క నవీన సుందరీమణి క్రిందకు దిగెను. గుమ్మము దాటి లోపల ప్రవేశించిన తోడనే ఆకన్య 'నాయనా! నాయనా!' అని పిలిచెను.

నవనవలాడు పట్టు గౌను నామె ధరించియుండెను. తయు దొరసాని వేషముతో నామె మెరయుచుండెను. ఇమ్మచే నామెను చూచినతోడనే మొట్టమొదట నేను

ఆమెను ఇంగ్లీషుకుమారితెయని తలంచితిని. కాని తరువాత కొంచెము సేపటిలో నామెయే మిస్ మనోమోహిని—ప్రతాపేశ్వరరాయియొక్క ఏకమాత్రపుత్రిక—యని గ్రహించితిని. ఆమెయొక్క మోమున మొలకనవ్వులను కనుంగవ బెళుకు చూపులను, ముఖమండలముయొక్క హాసభావములను జూచినప్పుడీ యభాగిని తన తండ్రియొక్క యవస్థనేమియు నింతవఱకెఱుఁగదని తెలియవచ్చుచున్నది.

బండి గుమ్మము యొద్దకు వచ్చి నిలువఁబడినంతనే మేమందఱమును ఆసనములనుండి లేచితిమి. అంతలో నామె లోపలఁ బ్రవేశించెను.

మిసెసురాయి ఆమెను జూచి విస్మితయైనట్లు 'ఇదిగో మిస్ మనోమోహిని వచ్చినదే!' అని పల్కెను. మిస్ మనోమోహిని నిర్ఘాంతపోయి అందఱి ముఖముల నాకను తేరిపారఁ జూచెను. మఱుక్షణమందు కొంత నెమ్మది నొంది, 'నాయనగారెక్కడ?' అని అడిగెను.

'మనోమోహినీ! ఈయన డాక్టరు ఓగిల్బి—' మిసెసు రాయి అంతవఱకు చెప్పి ఇఁక మాటలాడ లేక పోయెను. ఆమె నాలుక తడబడి పోయెను. మనోమోహిని తనసవతి తల్లియొక్క వికారభావమును జూచి యామె మాటలను గ్రహింప లేక నా దిక్కు చూచెను. నేను నిట్లూగు వుచ్చితిని.

'నాయనగారి కెట్లైన జబ్బుగా నున్నదా? ఉపద్ర-

మేమియును లేదుగద!' అని మిస్ మనోమోహిని అడిగెను. అంత నామెయొక్క మందస్మిత ముఖరంగముపై నీలచ్ఛాయ లరుదెంచి వ్రాలెను. అంత నతాత్తుగ నామె విషాదకారణమున మేనెల్ల రాయియై బొమ్మవలె నిశ్చేష్టురాలు కాజొచ్చెను.

'మీ తండ్రి చాల అస్వస్థుడై యున్నాడు' అని నేను చెప్పితిని.

ఈ మాట విన్నంత మనోమోహిని ముఖమండలము మిగుల రక్తవర్ణము ధరించెను. అధరబింబము కంపింప దొడంగెను. ఆమె తన సవతితల్లి దిక్కు న దేహాదృక్కులఁ జూచుచు 'అట్లైన నన్ను రమ్మని కబురు చేయ లేదేమి?' అని అడిగెను. అటుపిమ్మట నా దిక్కు తిరిగి 'డాక్టరు గారూ! మా నాయనగారికి కొన్ని దినములనుండి జబ్బా? వారము రోజుల క్రిందట నా కాయన జాబు వ్రాసినారు. అప్పు డాయన కేమియు జబ్బులేదు' అని ప్రశ్నించెను.

శుక్ తన స్నేహభావంబును వెల్లడి పరచుటకు, 'నేను మీకు ఈ రోజుననే టెలిగ్రాఫ్ ఇయ్యవలె ననుకున్నాను. ఇంతలో నీ యాపద సంభవించినది,' అని నుడివెను—'

'ఆ మాట విని నంత మనోమోహిని ముఖభావము ఒక్కసారిగా ఆశ్చర్యముతో మారిపోయెను. నే నింక నామె ముఖమును జూడలేక పోతిని.

"ఆపద—ఆపద! ఏమిటది? నాయన ఇకలేడా?" అని నిట్టూర్పు విడిచి మిస్ మనోమోహిని నా దిక్కు చూచి

డాక్టరుగారూ! నా తండ్రిగారికి మీరే వైద్యము చేసినారనుకొనెదను. ఏ మేమి జరిగినదో మీరు నాతోఁ జెప్పఁగలరా? యదార్థము చెప్పుడు. ఇఁక నా ధైర్య మాగకుండ నున్నది.'

ఈ అవస్థయం దేమి చెప్పుటకును ఎంత యాలోచించినను తోచలేదు. మాటలాడకుండ యూరకొనుటయుఁ గష్టముగానే యున్నది. అందుచే నింక నే యుపాయమును దోచక చివరకు, 'అమ్మా! మీతండ్రి—నా స్నేహితుఁడు—ప్రజేశ్వరరాయి ఒక్క అరగంటకాలముక్రింద స్వర్గస్థుడైనాడు.'

ఆ అభాగిని ఒక్క పెద్ద నిట్టూర్పువుచ్చెను ఆమె సర్వాంగములు వణికి పోవుచుండెను. నెత్తిమీది టోపీతీసి పియానోపై పారవేసెను. ఏడ్చుచు నేడ్చుచు, 'పదండి, నన్ను మేడమీదకు తీసికొని పదండి—' అనెను.

మిసెసురాయి ఏమిచేయఁగలదో నాకేమియుఁ దోచలేదు. ఆమెకు నోట మాట రాకుండెను, ఆమె మానసి కావస్థ నాకేమి తెలియును? నాయవస్థను బట్టి దానిని కొంతవఱకు గ్రహించితిని. కొంతకాలము మాలో నెవ్వరును మాట్లాడలేక పోయిరి.

మిసెసురాయి కొంచెము స్వస్థపడిన తరువాత మెల్ల మెల్లగా లేచి మిస్ మనోమోహిని దగ్గఱ కరిగి కరుణాపూర్వకముగ నిట్లనియె, 'బిడ్డా! నీ విప్పుడు పైకి వెళ్ళి తండ్రిని చూచుట యుక్తముగాదు. అదృశ్యమును [illegible]

చూచి యోర్చుకొనలేవు. నీ మనోనిబ్బరము చాలదు. నీవు ధైర్యమవలంబింపనంత కాలము తండ్రి మృతదేహమును జూచుటకు ప్రయత్నింపవద్దు. ఆహా! అది అత్యంత భయానకము! అతి భయంకర దృశ్యము! నీ కోమలప్రాణ మా దృశ్యమును జూచి యే మాత్రమును భరింపలేదు.

మనోమోహిని కన్నుల నీరుగార్చుచు, 'అట్లుకాదు, నన్నచ్చటికి తీసుకొని పొండు. నా గుండె రాయి చేసికొంటిని ఇక నే నెట్టి దానినైన సహింపగలను. నాకిప్పుడు భయము లేదు. నా యొడలు కొంత స్వస్థపడినది—"

మనోమోహిని నోటినుండి మాటలన్నియు దిన్నగా రాక ముందే ఆమె సవతి తల్లి అడ్డము వచ్చి, 'డాక్టరుగారిచ్చటనే యున్నారు. నా మాట లబద్ధ మేమో కనుగొనుము. నీ యొడలియందు పూర్ణ స్వస్థత కలుగక ముందు మేడ మీదకు వెళ్లి చూచిన నీకాపద రాగలదు.'

"ఆపద రాగలదు' అను మాటలు నా హృదయమున గూడ ప్రతి ధ్వనింపసాగెను. 'మనోమోహిని తన తండ్రి [illegible]వార్తను విని ఒకటి రెండు కన్నీటి బిందువులు కంటె యెక్కువ కార్చలేదు. అంతటితో నా దుఃఖవేదన చల్లారునా? చల్లారదు. లోపల నామె హృదయములోని [illegible]గ్నిప్రవాహము అంతర్గతమై యున్నది. తండ్రి శవమును చూడగనే అగ్నిపర్వతమువలె నది యొక్కసారిగా పైకి విజృంభించి యామె ప్రాణమును భిన్నభిన్నము చేయును.' అని

నాకును దోచినది. అందుచే నేనును, 'మీ యమ్మ చెప్పిన మాట సత్యము. కొంచెము సేపు సేద దీర్చుకొని పిమ్మట యా భీషణ దృశ్యమును జూడవచ్చును. లేని యెడల మీరు చూచి భరింపలేరు. విశేషము సేపు అక్కరలేదు. రెండుమూడు ఘంటలు కొంచెము మనస్సు చల్లబడిన తరువాత మీ తండ్రియొక్క మృతదేహమును జూడవచ్చును."

మనోమోహిని నిరాశనొంది యొక్క దీర్ఘనిశ్వాసమును విడిచి ప్రక్కనున్న యొక కుర్చీ మీద చతికిలబడెను. అటు పిమ్మట కొలది కాల మచ్చట నుండి వారియొద్ద సెలవుగైకొని విచారముతో నింటికి తిరిగి వచ్చితిని.

౪

ఇంటికి తిరిగి వచ్చితిని కాని యా విషాదప్రతిమ నా చిత్తమునందు ప్రతిఫలించుచుండెను. తండ్రియొక్క మరణవార్త వినినంత మనోమోహినియొక్క ముఖచంద్రమండల మెట్లు రాహుగ్రస్తమైనట్లు దోచినదో యా స్మృతిని నేను మరువవలె నన్నను మరువలేకుంటిని. ఎంత ఆయాసపడి నా మనోదృష్టినుండి దానిని తొలగించుకొనవలెనన్నను అది తొలగక పోకుండెను. ఆ మంచుబిందువులతో నిండిన పద్మపత్రంబుల బోలు కన్నులు, ఆ క్షణక్షణ కంపంబు నొందుచున్న బింబాధరము, ఆ శోకమేఘాచ్ఛన్న ముఖచంద్రమండలము, ఆ సంచలిత కోమల తనూలత, నా మనోనేత్రముల ముందు తాండవ మాడుచుండెను. ఆ రాత్రి నే నెంత ప్రయత్నించినను

కంటికి కునుకు దెచ్చుకొన లేకపోతిని. కన్నులు మూసు
కొనినను తెరచినను ఆమెయే నాకన్నెదుట కాన్పించుచుండెను.

మరుసటిదినము ఉదయమున నా యింటికి వచ్చిన రోగు
లందఱికిని ఔషధముల నిచ్చి పథ్యపానాదులను తెలియఁజెప్పి
నేను ఊరిలోని రోగులను జూచుటకు బయలుదేరుటకు సిద్ధమై
యున్న సమయమున మనోమోహిని వచ్చి నాయెదుట కనఁ
బడెను. ఆమె నంతకు పూర్వ మా వేషముతో నేను చూడ
లేదు. తండ్రి కాలము చేసిన పిమ్మట నామె తన వేషము
నంతను మార్చి వేసెను. తెల్లగాను తీసివేసి నల్లనిగాను శోక
చిహ్నముగా దాల్చెను.

ఆమె గృహమధ్యమునఁ బ్రవేశించి, 'నేను మీయొద్ద
కందఱు రోగులు వచ్చినట్లు మందుకొఱకు రాలేదు. రోగ
మునుగూర్చి సలహా యడుగుటకు రాలేదు. నే నిక్కడకు
వచ్చుటకు పూర్తిగా వేఱు కారణమున్నది.'

నే నా మాటలువిని, 'నేనును అటులఁదలంచలేద'ని మన
స్సులో ననుకొన్నాను. కారణ మామె ముఖము చూడఁ
గనే యామె తలలో నేదియో పెద్ద విచారము గుండుచున్న
దని నాకు తోఁచెను. ఆమె మాటలాడుట కెంతయో నెరచు
చుండెను. పెద్దనిట్టూర్పువుచ్చెను. ఎవరైన వచ్చుచున్నా
రేమో యని విహ్వల మనస్కురాలై యిటునటు బెదరి బెదరి
చూచుచుండెను.

ఆమె బెదరుచూపులను జూచి నేను కొంత విస్మితుడనై

యామెను కూర్చుండుమని చెప్పి, 'మీరు నాతో నేమి
చెప్పఁ దలచుకొని వచ్చిరో నిర్భయముగఁ జెప్పుఁడు; చెప్ప
వచ్చును. నాచేతనైన కార్యమేమైన నున్న యెడల దానిని
తప్పక చేసెదను?'

మనోమోహిని—నే నిట్టి యసమయమున వచ్చి మీ
పని కాటంకము చేయుట మీకు చోద్యముగా నుండవచ్చును.
కాని మీరు నాతండ్రికి చాల స్నేహితులనియు నొకప్పుడు
సహపాఠులనియు విని మీ యొద్ద మంచి సలహాను దీసుకొన
వలెనని వచ్చితిని. నాతండ్రిగారి బంధువుల సందఱిని నే
నెఱుంగను. ఎరిగినవారైనను ఎక్కడ డెక్కడనున్నారో నాకు
తెలియదు. ఒకవేళ వారి గృహములను నేను కనుఁగొన్నను
వారిట్టి దుఃఖసమయములో నా యెడల సానుభూతినిఁ జూపిం
తురో లేదో యని నాసందియము. మిమ్ములను జూచినప్పటి
నుండి మీరు మంచి హృదయము గలవారని నాకు తోఁచి
నది. అందుచేత మీ యుపదేశము నిట్టి యవస్థలో చేకొను
టకు వచ్చితిని. మీరు నాకు సదుపదేశము నొసఁగి నాకు
సహాయము చేయరా?

నేను—మీరు నాయొద్దకు వచ్చుట చాలమంచిపని, ప్రస్తుత
మీకేమి చేయవలెనో చెప్పుడు. ఏ విషయములో మీకు
నేను సలహా నియ్యవలెను? చెప్పిన యెడల దానినిగూర్చి నా
అభిమతమును మీకు వెంటనే తెలియఁ బరచెదను.

మనో—నా మాటలు వినిన మీ కంతయు బోధపడును.'

ఈ మాటలుచెప్పి యామె భయచకితనేత్రయై వెనుకకు తిరిగి చూచి కొంచెము వడక నారంభించెను.

నేను — మీ కెందు కంత భయము? ఇక్కడ కిప్పు డెవ్వరును రారు. చింతగాని సందేహముగాని లేక మీ వృత్తాంతమంతయును జెప్పవచ్చును.

ఆ మాట లని నేనును ఆసనముపై కూర్చుంటిని. ఆమె చెప్పిన దంతయును సావధానముగా వినుచుంటిని.

మనో — నిన్న సాయంత్రము నా తండ్రియొక్క మృతదేహమును జూడనిమ్మని నా సవతి తల్లి నడుగుటయు నామె చూడవలదని నన్ను వాదించుటయు మీ రెరుగుదురు గదా? మీరు వెడలి పోయిన తరువాత నేను మాటి మాటికి ఎన్ని సారులు తండ్రిని చూడఁ బో నిమ్మని యడిగినను ఆమె నన్ను శయనగృహమునకు బోనిచ్చినది కాదు. నాకు కోపము వచ్చినది. అభిమానము హెచ్చినది. నిరాశ పుట్టినది. నాకడుపు తఱుగుకు పోయి నేమియుఁ జేయనేరక రాత్రి పది ఘంటలకు దిగులుతో బడలి మంచము మీద పడుకొంటిని. నౌకరు లందఱు మా యింటి కొలువు వదలిపెట్టి వెడలపోయిరి. కారణమేమని నేను విమాత నడిగితిని ఆమె వారలందరును నమ్మకముగా పని చేయుట లేదనియు నందుచేత తీసివేసితిననియుఁ జెప్పెను వెంటనే క్రొత్త నౌకర్ల నామె కుదిర్చెదననెను పాత నౌకర లొక్క దాసీ మనిషిమాత్ర మున్నది. అదియు తనకు నియమించిన పని పూర్తిచేసికొని వెడలి పోవును.

నేను మంచముమీద పండుకొని యుంటి నన్నమాటయే కాని నా కంటికి నిద్ర రాలేదు. తండ్రి మరణమునకు నే నెంతయో యేడ్చుచుంటిని. ఒక్కదానినే గదిలో పడి యేడ్చి యేడ్చి వికలమతినైతిని. చిన్ననాటి మాట లన్నియు జ్ఞాపకమునకు వచ్చెను. తండ్రియాదరము, ఆయన చల్లని ప్రేమవచనములు అన్నియు స్వప్నగత వృత్తాంతములవలెఁ గాన్పించెను. 'నా తల్లి చనిపోయినది. పిమ్మట నా తండ్రి ఈ ఇంగ్లీషు మహిళను వివాహమాడెను. నే నెక్కడికో పోయితిని. అకాత్తుగ నా తండ్రి నాకు లేడయ్యెను. ఈ సంగతులకు సంబంధించి చిత్రవిచిత్ర కష్టసుఖ పరంపరలు వచ్చి నాస్మృతిరంగమున నాట్యమాడదొడంగెను. నా తండ్రి నా కన్నులకు గట్టినట్లుండెను. నా యెదుట మాటలాడుచున్నట్లుండెను. ఆయన కంఠస్వరము నా చెవులలో వినఁబడు చున్నట్లుండెను. ఆయన ఇంత త్వరలో నీ యిహలోకమున నన్ను విడిచి పోవునని నే నెన్నడును దలంచలేదు. నా స్వప్నమునందును అట్టి భావము నా మనోవీథి నుదయించలేదు. అయ్యో! ఇంక నే నాయన నీ జన్మయందు చూడను గదా! ఆయన స్నేహపూర్ణముఖమును జూడనుగదా! నాయెడల నున్న మాయా మమతను విడిచి ఆయన పరలోకమున కేగినాడు. నన్ను దుఃఖాకుల సాగరంబున విడిచిపుచ్చినాడు. నే నెటుల నీ సాగరంబు విడిచి యొడ్డున చేరఁగలను?' ఈ విధముగ నేను శోకించుచు కుందుచుంటిని.

నా జీవితములో నాకు మొట్టమొదటి నిరాశ దిన

మిదియే. ఇక ముందు నే పడఁబోవు కష్టముల కిది మొదటి శిక్ష గాఁబోలు. నా తల్లి చనిపోయి నప్పుడు నా కంతఁగా బుద్ధి తెలియదు. మా నాయనగారు ఎంతో ప్రేమతో నన్ను లాలించి పాలించి మా తల్లిపోయిన దుఃఖము నుకొలఁది కాలములో మఱచి పోవునట్లు చేసినాడు. కాని అయ్యో! ఇప్పుడు నా దుఃఖము నెవరు పోఁగొట్టెదరు! నా తండ్రి కంతి ప్రాణాపాయకరమైన జబ్బు చేసినను ఆయన కడుపునఁ బుట్టిన ఒక్క బిడ్డనైన నాకు కొంచెమైన కబురు రాకపోయెనే! ఈ మాట ఎల్లకాలము నా మనసున నాటియుండఁగలదు. భగవంతుడు నన్నెంత మందభాగ్యురాలినిగా, జేసినాడు! ఇక నిప్పుడు నా సర్వస్వభాగ్యము నిచ్చినను నా తండ్రి తిరిగి రాడు గదా. ఈ దుర్దాంతశోకభారము నెట్లు భరింతునో చెప్ప నలవి కాదు. ఈ దారుణవజ్రఘాతమునకు నే నేమి పాపము చేసితిని?

"రాత్రి పదునొకండున్నర ఘంటలైనది. నేను దీపము ఆరిపివేసి శిరోవేదనను భరింప లేక తెరచియున్న కిటికీ యొద్దకు వచ్చి నిలువఁబడితిని. చల్లని గాలి వీచుచుండెను. అందువలన కొంత యుపశాంతి కలిగెను. బయటకుఁ జూడ నంతయు నంధకారమై యుండెను. నా మనోరంగమువలెనే ఆకాశమును మేఘాచ్ఛన్నమైయుండెను. ఎక్కడో యొకటి రెండు నక్షత్రములు మినుకు మినుకు మనుచుండెను. యాకాశము నెదుర్కొని నా భవిష్యత్తును గూర్చి

చింతింప నవకాశముండునో యంతయుఁ జింతించితిని. తెల్లవారి వెలుతురు వచ్చినను ఇంటిలో మునుపటివలె నిండుగా నౌకరులు గనఁబడరు గదా. అందఱును వెడలిపోయిరి. వారందఱును మమ్మును విడిచి పెట్టవలసిన కారణమేమో నాకు బోధపడలేదుగదా అటుల చింతించుచు గవాక్షము గుండ మరల మా తోటవైపునకు చూచితిని. అందు వృక్షరాజములు తప్ప మఱేమియుఁ గాన్పింపలేదు. ఇదివఱకు నౌకర్లతోను చాకర్లతోను సందడిగ నుండెడిది. ఇప్పుడు ఏ మాత్రమును చలిచప్పుడు లేకుండ శ్మశానవాటికవలె నాకు కన్పట్టెను.

"ఈ ప్రకారము చింతాభారముచే నా చిత్తము కృంగి పోయెను. నా మస్తిష్కము దహించుకొని పోవుచుండెను. దానికి నేను తాళఁజాలక తిరిగి మంచము మీదకు వచ్చి పరుంటిని. కొంచెము నిద్రపట్టినదో లేదో నాకు తెలియదు. ఎక్కడుంటినో ఏమైపోతినో నాకు తెలియదు. కొంత సేపటికి తిరిగి స్మృతివచ్చెను. నేను లేచి మంచముమీద కూర్చుంటిని. అప్పటికి అంధకారము నలుదిక్కులనల్లే యుండెను. మనస్సునందు ఏకవిధమైన భయ సంచారముదయించెను. ఇట్టి సమయమున నెక్కడనుండియో ఎవరో దప్పును చేసినట్లు వినఁబడెను.

"ఎవరిదీ ధ్వని! ఎక్కడనుండి వచ్చుచున్నది! అని యోచించితిని. (ధప్-ధప్-ధప్-అని వినఁబడెను.) ఈ గభీర రాత్రి ఎవరీ సావధానముగా ఎవరీ యుల్లాసముగా నీ పనిని

చేయుచున్నారని అనుకొంటిని ధప్-ధప్-ధప్-అని మరల వినఁబడెను. ఆ ధ్వని క్రమక్రమముగాఁ దగ్గుచుండెను, కాని వినఁబడుచునేయుండెను. ఇది నిజముగా చప్పు డగుచున్నదా లేక నా భ్రమయా యని నాకే సందేహము పుట్టెను. ఇంకను తెలివి తెచ్చుకొని శ్రద్ధగా వింటిని. ఇంకను అలాగుననే ధప్, ధప్, ధప్.

“తత్క్షణము నా మనస్సులో నొక భయంకరమైన యాలోచనపుట్టెను. ఎవరో పారతో మట్టి కొట్టి బయట పోయుచున్నారని నాకు తోచెను. ఇంత రాత్రి మన దొడ్డిలో గొయ్యి త్రవ్వుచున్నా రెవరో? ఎందుకై యుండును? ఎవరైన గోరీ త్రవ్వి సిద్ధము చేయుచున్నారా? మా తండ్రి గారిని మా దొడ్డిలోనే భూస్థాపితముచేసెదరా? యని నా యాలోచనలు పోయెను. ఇంకను శ్రద్ధగా విన్నాను. ఎవరో థప్, ధప్ అని మట్టి త్రవ్వుచున్నారు. నాకు స్పష్టముగా వినఁబడెను. పారపట్టుకొని మట్టిమీద కొట్టి నట్లును ఆమంటి నెత్తి బయటకు విసరివేసినట్లును ఈ రెండు విధములైన ధ్వనులును స్పష్టముగా నా చెవులకు వినఁబడెను. ఒకసారి నిది భ్రమ యేమో యని తలంచితిని. ఒకసారి నాది భ్రమకాదు. సత్యమేయని తలంచితిని. ఇట్లు నా మనస్సు ఆందోళనతోఁ గొట్టుకొనుచుండెను. పక్కమీద నుండి లేచి నిలచితిని. గదిలో దీపము తిరిగి వెలిగించి సన్నగా నుంచితిని. అయినను నా భయమేమియుఁ దగ్గ

లేదు. పైగా భయము వృద్ధి యగుచుండెను. చేతులును కాళ్ళును ఒడలును క్రమముగా వశము దప్పి కంపింపఁదొడఁగెను. నే నేమి పిచ్చిదానినై పోవుదునా? నేను మేలుకొని యుంటినా? నిద్రలో స్వప్నమును జూచుచుంటినా? అని తల్లడిల్లితిని.

“ఆ ధ్వని పూర్వమువలెనే ఇంకను నా చెవులఁబడుచునే యుండెను. కాని మునుపటి యంత గట్టిగాలేదు. నిదానముగా మెల్లగా వినఁబడుచుండెను. ఎవరో సావధానముగా సంతుష్టిగాఁ ద్రవ్వుచున్నట్లు నాకు తోచెను.

“కొన్ని నిమిషములైన పిమ్మట ‘మనూ—మనూ—అమ్మా’ అని నన్ను పిలిచినట్లు వినఁబడెను. ‘ఎవరో నన్ను పేరు పెట్టి ఈ గభీర రాత్రివేళఁ బిలుచుచున్నారు!’ అని మరలఁ జెవియొగ్గి శ్రద్ధగా వింటిని. ‘మనూ—మనూ—మా అమ్మా’ అని మరల వినవచ్చెను. ‘ఏమిది! ఇది నా తండ్రి కంఠస్వరము!’ అనుకొంటిని. ‘నా తండ్రి కంఠస్వరమిక ఈ భూమిమీద నెక్కడిది? ఆ ఆశనొక్క క్షణమైనఁ బెట్టుకొనుట కవకాశములేదు?’ అని మరల నిట్టూర్పు పుచ్చితిని.

“‘మనూ-మనూ-మా అమ్మా’ అని మరల వినవచ్చెను. దుఃఖములో నేమి ఈ వింత! వృథాభ్రమ! అని మరింత దుఃఖించితిని. మరల నదియే ధ్వని అదియే కంఠస్వరము! హీనస్వరము-అతిహీనస్వరము. ‘తండ్రి నన్ను పిలుచుచున్నాడు. ఎక్కడ

నుండియో బహు దూరమునుండి ఆయన పిలుపు వినవచ్చు చున్నది. అందుచేతనే అతి హీనస్వరముగా వినఁబడుచున్నది కాఁబోలు. ఆయన స్వర్గధామమున గూర్చుని నన్ను పేరు పెట్టి పిలుచుచున్నాడా యేమి?' అని తలపోసితిని. అట్లు తలంచి [illegible]మునుండి దిగి మోకాళ్ళపై నాని దేవుని ప్రార్థింప నారంభించితిని. 'ఈ విధముగా భావించి భావించి నేనున్మాదిని గాకుండ రక్షింపు'మని ప్రార్థించితిని. నా ప్రార్థన ఆఖరైనది. నామన సొకింత దిట్టపడినది. కాని యా కంఠ స్వరము మరల యథాప్రకారము నా వీనులఁబడఁజొచ్చెను.

చాలసేపు భయభావన నా మనంబున సంచరించి పిమ్మట నొక మూలకు చేరిన దాయెను. నాకు కొంచెము ధైర్యము వచ్చెను. ఇన్నిసారులు ఈ భ్రమ నన్ను పీడించునా? ఇది భ్రమ కాదేమో. నా తండ్రి యొక వేళ జీవించియే యున్నాడేమో అని ఆశ యుదయించెను. నేను నెమ్మదిగ చప్పుడు లేకుండ అడుగులు వేయుచు బయటికి బయలు దేరితిని. నేను పండుకొని యున్న గదికి దగ్గరగనే నాయన గారి గది యుండెను. నాలుగువైపులను నిస్తబ్ధముగా నుండెను. ప్రభాతవాయువులు కొంచెము సంచలింప నారంభించెను. పక్షులు కొంచెము కలకల నాడ మొదలిడెను. [illegible]లో గూడు కట్టుకొన్న పిచ్చికలు కిచకిచలాడుచుండెను. ఇట్టి సమయములో నేను తండ్రిగారి శయనగృహమువైపున కరిగితిని. ఆయన కింకను ప్రాణము పోకుండ నున్నదేమో

చూతమను నాశతోనే నా గది ద్వారముయొద్దకు పోయి నిలచితిని. కాని అంత అదృష్టమా నాకు! తలుపు తాళము వేసిఁయుండెను. ఆశ నిరాశయైనది. ఇక నేనక్కడ నున్నఁ జూచి ఏమాత యేమనునో ఇంకెవ్వరైన నేమందురో యని గట్టిగ నిరాశ చేసుకొని వెనుకకు మరలి వచ్చుచుంటిని. అంతట మరల నా క్షీణకంఠస్వరము 'మనూ—మనూ' అని స్పష్టముగా వినవచ్చెను.

"ఎక్కడనుండి ఈ ధ్వని వచ్చుచున్నది? ఆ పరలోకము నుండియా? అక్కడనుండి ఈ లోకమున కేవృత్తాంతమును రాదే. ఎవ్వరును ఏసమాచారమును అచ్చటనుండి ఇదివరకు తీసుకొని రాఁజాలరే! ఈ క్షీణకంఠస్వరమునా కొఱకచ్చట నుండి వచ్చుచున్నదా?" యని వితర్కించితిని. అంత తిరిగి ఆ కంఠస్వరము వినఁబడెను ఇక నాది భ్రమకాదు నేను సత్యముగ వినుచున్నానని యనుకొంటిని నే నప్పుడు నాబుద్ధి భ్రమించియే నాతండ్రి కంఠస్వరము కాదనుకొనుచున్నాను గాని నిక్కముగ నదియే అనుటలో సందేహము లేదని స్పష్టము చేసుకొంటిని. జగత్తులో నేయన్యవిషయమైన అబద్ధము కావచ్చును, దానినిగూర్చి అనుమానింపవచ్చును, గాని 'మనూ మనూ' అను క్షీణకంఠస్వరము నా తండ్రిది గాక మఱి యెవ్వరిదిని కానేరదని సిద్ధాంతము చేసికొంటిని. ఒకసా కాదు, రెండుసారులుకాదు, అనేకసార్లు నా చెవిని బడినను నే నింకను సందేహింపవలెనా? నా కింక మనస్సు నిలు

వలేను. ఒక్కసారిగా జోరుగా తాళ మూడలాగి చూడవలెనని నాకు బుద్ధి పుట్టినది. లాగిచూచితిని. రాలేదు. ఇటునటు చూచితిని. దగ్గర నొక బ్రాకెటుమీద మఱిరెండు తాళములును వానికి తాళము చెవులునుండెను. అందులో నొక తాళపు చెవిని తీసి గదికి వేసిన తాళములో పెట్టి గట్టిగా త్రిప్పితిని. తాళము ఊడివచ్చెను.

“సాహసముచేసి గదిలో ప్రవేశించితిని. గదిలో ఏ మూల నేమి యున్నదో నాకు తెలియును. అందుచేత తిన్నగా నిరాటంకముగా లోపలకు పోతిని. ప్రభాతము యొక్క సన్న వెలుగు లోపల కొంచెము కాన్పించుచుండెను. అందుచేత నేనేమియును తడుము కొనవలసిన యవసరము కలుగలేదు. కాలికేదియు నడ్డముగా లేదు. మా తండ్రి శయనించిన మంచము దగ్గఱకు పోతిని. అదియే మంచము. అదియే పక్క. మా నాయనగారు మామూలుగఁ బడుకొను చోటనే పడుకొనియున్నారు. ఒక యుత్తరీయము మాత్రము ఆయన కాపాదమస్తకము గప్పియున్నది. అట్లుకప్పబడిన మృతదేహమును జూచినపుడు నాహృదయమునుండి దుఃఖసముద్రము వెల్లి విరిసినది. తండ్రియొక్క చావు సంగతి నా హృదయమున నప్పుడు పూర్ణముగ నాటినది. నేను పితృహీనుడనైతినని పూర్ణముగ నప్పుడు తెలిసికొంటిని.

“నేను తండ్రియొక్క మంచము ప్రక్కను పోయి నిలిచితిని. పైనున్న ఉత్తరీయమును దీసి తండ్రి నొక్కసారి

చూడవలెనని యున్నది. కాని వెంటనే తీసి చూచుటకు నాకు ధైర్యము చాలకపోయెను. కొంతసేపు అటులనే యుంటిని. ఉదయవాయువులతోఁ గలిసి సన్న వెలుంగులు ఆ గదిలోఁ బ్రవేశించి నా భయమును కొంత తరిమివేసెను. చాల చింతించి భావించి ధైర్యమును గూడఁ దీసుకొని ఇటునటుఁజూచి ఉత్తరీయము నొకమూల కొంగు పట్టుకొని మెల్లగాఁ దీసితిని. జీవితావస్థయొక్క యంతిమదశను జూచుట కష్టమే. కాని ఆయన ముఖమును జూడవలెనని నాకెంతయో కోరిక యుండెను. ఉత్తరీయమును దీసి చూచితిని. ఏమి ఆశ్చర్యము! నా విస్మయము వర్ణింప నలవికాదు. నా భాష చాలదు. ఎట్టి సర్వనాశము ఈశవము నా తండ్రిదికాదు! ఏ రోగము వచ్చినను నాయన ముఖమిట్లు మారునా? ఎన్నటికిని మారదు.

“మరల నొక్కసారి బట్ట బాగుగా తీసి చూచితిని. ఇది యెన్నటికిని నా తండ్రి శవదేహము కాదని స్పష్టము చేసుకొంటిని. డాక్టరు ఓగిల్వీగారూ! నేను ఒట్టుపెట్టుకొని చెప్పుచున్నాను. ఆమృతదేహము నా తండ్రిదికాదు.”

౫

మనోమోహిని ఇంత వఱకు చెప్పి మరల నీ దిక్కు నా దిక్కు చూడ నారంభించెను. ఆమె ముఖమును నయన భంగమును చూచి యామె యత్యంత భీతినొందుచున్నదని నేను తలంచితిని. ఆమె ఆపాదమస్తకమును కంపించు చుండెను. ఆమె నాదిక్కు

చూచుచున్నదను మాటయే గాని నే నామె కంటికి గాన్పించు చున్నటులలేదు. ఆమెచూపు వెఱ్ఱిచూపుగా నుండెను.

ఆమె తన గతరాత్రి వృత్తాంతమును జెప్పునప్పుడు మనోస్థైర్య మేమాత్రము నున్నట్లు కన్పించలేదు. ఆమె మనస్సులో నున్న వేదనమంతయును నాతోఁ జెప్పుకొనుట కేమియు సందేహించుటలేదు. నాకును ఆమెయొక్క వృత్తాంతమును పూర్ణముగాఁ దెలిసికొనుట కాతురతగా నుండెను.

నేను—అటుపిమ్మట మీరు గదిలోనుండి బయటకువచ్చినారా?

మనో—చిత్తము. ఔను.

నేను—మీ విమాత మిమ్మును చూడలేదా?

మనో—లేదు.

నేను—ఇప్పుడు మీరేమి చెప్పుదురో చెప్పుడు. పిమ్మట నే నేమి చేయఁగలనో చెప్పెదను.

మనోమోహిని మరలఁ జెప్ప నారంభించెను. "ఆవిధముగా శవమును జూచి తిరిగి పై నున్న బట్టతోఁ గప్పి వేసితిని. శవదేహము నీ విధముగా పరిక్ష చేయుట కొంచెము నీతి విరుద్ధమైనను నే నట్లు చేయ వలసి వచ్చినది. చచ్చిన వాని యెడల నది యగౌరవము చేయుటయే. కాని చుట్టు ప్రక్కల నున్న అందులకు నిందించువా రెవ్వరును లేరు గదా యని నా మనస్సులో నున్న ఆతురత కొలదిని అట్లు చేయుటకు సాహసించితిని. ఇంతలో నెవ్వరైన వత్తురేమో యని యచ్చట నుండి, సాధ్యమైనంత త్వరలో పాఱిపోవుటకు ప్రయత్నపడితిని.

మెల్ల మెల్లగా చప్పుడు గాకుండ గది వెలుపలకు వచ్చితిని. తాళ మెప్పటి యట్ల తిరిగి వేసితిని. తాళపుచెవి పూర్వస్థానమునఁ బెట్టితిని. నా గదిలోనికి తిరిగి వచ్చితిని. ఇది వఱకున్న ఆలోచనలన్నియుఁ బోయినవి. ఈ క్రొత్త యాలోచన నా మనస్సు నాందోళన పఱచ నారంభించెను. కాని తిన్ననైన యాలోచనకు తావెక్కడ? నా శిరస్సు అగ్నిహోత్రముతో దహించుకొని పోవుచున్నట్లుండెను. స్థితిగతులు విచారించుటకు శక్తి శూన్యమాయెను. అంతయు నంధకారము! అంతయు మాయ. ఇంద్రజాలముగా నుండెను. కన్నులు తెరచి చూచినను వెలుగు చూచునట్లులేదు. చీకటితో తడుముకొనుచున్నట్లుండెను. చెవులలో భోం భోం మని గట్టిగా గొట్టుకొనుచుండెను. గుండెలలో దడదడ ఎగిరిపోవుచుండెను. నా యొడలు నాకు దెలియదు. కాని ఆ ఆపాదమస్తకముఁ గప్పబడిన మృతదేహము నా తండ్రిది ఎన్నటికిని కాదు. ఆ ఒక్కసంగతి మాత్రము నా మనోనేత్రములకు స్ఫుటముగాఁ గనఁబడుచుండెను."

నేను—అటులయిన మీ తండ్రియొక్క మరణమును గూర్చి సందేహించుచున్నారా?

మనో—ఆ మాటయు మీకు స్పష్టముగాఁ జెప్పలేకున్నాను. ఇట్టి యవస్థయందు నా మాటయుగాదు నా బుద్ధియందును నాకే నమ్మకము కుదరకుండ నున్నది. ఇంకను నాకు నలుదిక్కులను చీకటియేగాని వెలుతురు కన్పించుటలేదు. నా యవస్థయే నాకు తమోమయముగా నున్నది.

నేను—ఆ మంచముమీద నున్న శవము మీ తండ్రిది కాదని మీరు మనస్సు స్థిరముచేసుకొని చెప్పఁగలరా?

మనో—చెప్పఁగలను. ఆ మృతదేహము వ…త్రిది యెన్నటికిని కానేరదు. అట్లైన నాయన యెక్కడున్నాడు? ఆయన యేమయినాడు? ఎక్కడకు వెళ్ళినాడు? ఆ కంఠస్వర మెక్కడనుండి వచ్చినది? ఆ కంఠ స్వరము మా నాయన గారిది. దానిని నేను స్పష్టముగా విన్నాను. అది యే మాత్రమును నా భ్రమకాదు, సత్యము, అయిన నెవ్వరి కొఱకు రాత్రి గొయ్యి తయారగుచున్నది? తండ్రిగారీటు లైన నింకను జీవించియే యున్నారా? నా నమ్మక మింకను ఆయన బ్రతికియే యున్నారని యున్నది. ఆయన నా పేరు పెట్టి పిలిచినారు. కాని ఆయన యెచ్చటున్నారు? వార లాయన నెచ్చట దాచి యుంచినారు? నాకేమియుఁ దోచుట లేదు. ఈ సమస్యను మీరు నాకు విడఁగొట్టి తెలియఁజెప్పఁ గలరా? ఇట్టి సందర్భమునసే నేమి చేయుట యుచితమో మీరు సదుపదేశమును చేయఁగలరా?"

వజ్రేశ్వరరాయి చచ్చిపోయినట్లు నేను చూచినాను. ఆయన శవదేహమును నా కండ్లతో నేను చూచి వచ్చితిని. నాకేమి యును సందేహములేదు. అందుచేత నాకు మనోమోహిని మాటలయందు నమ్మకమెట్లుపుట్టును? ఇదంతయు నామె వెఱ్ఱి యని తలంచితిని. నేను నిర్లక్ష్యముగా, 'ఈవిషయ ములోనే నేమైన సహాయము చేయవలసినఁ జేసెదను' అంటిని.

మనోమోహిని కొంచెము రోషపూర్వకముగ, 'డాక్టరు ఓగిల్బీగారూ! మీరనాయాసముగా నా కొంతో సహాయము సేయఁగలరు, మీకు మనస్ఫూర్తిగ సహాయము సేయవలెనని యుద్దేశ మున్న యెడల ఆ మృతదేహమును తిరిగి చూపింప మని మీరు జోరుచేసి అడిగి చూడఁగలరా? అట్లుఁజూచిన యెడల ఆశవము మా నాయనగారిది కాదని స్పష్టపడఁగలదు మీ రాయనకు చికిత్సచేసినవారు మీకంతమాత్ర మధికార ముండదా? సంపూర్ణ అధికార మున్నది. అనాయాసముగా మీ రీ విషయమై కనుఁగొనవచ్చును. అట్లుఁజేసిన యెడల ఈసంగతుల మధ్య నేదియో భయానక గూఢరహస్యము దాగి యున్నదని నిశ్చయముగఁ దెలియవచ్చునని నా విశ్వాసము." అని పలికెను.

నేను—నేను మరల మృతదేహమును చూపింప వారల నడిగిన వారలపై ననవసరముగా ననుమానపడిన నుండును. మూడు నాలుగు రోజులుమీ నాయ వైద్యముచేసి జీవితాశలేదని నేను స్పష్టముగా నమ్మ చెప్పి ఇప్పుడు వారిపై నేమని సందేహము పె మర్యాదగానుండదు అంతేకాక పైగామీ తల్లి

మాటకడ్డము వచ్చి మనోమోహిని, " మాట మీరనవద్దు. ఆ మాట వినిన నా మ ముగానుండును. మా నాయనగారు వివాహము

ఇంగ్లీషు మహిళ-ఇప్పుడు మా యింటియందు మీరు చూచిన యీమె నా స్వంతతల్లి కాదు. ఆ సంగతి మీ రిదివరకే యెరిగి యున్నారు. కాని ఆమెయొక్క పూర్వచరిత్ర నా కేమియుఁ దెలియదు. ఆమె పరిస్థితచరిత్ర నా కర్థమగుటలేదు. నాయన గారు ఆమెను వివాహము చేసుకొనినారన్న మాటయేగాని ఆయనయు నామెనుగూర్చి బాగుగ నెరింగినట్లు నాకు కనఁబడ లేదు. ఆమెను వివాహ మాడుటకు పూర్వము కొద్దిరోజుల క్రిందటనే అలహాబాదు రైల్వేస్టేషనులో నామెను మొట్ట మొదట కలిసికొన్నారు. ఆమె తన సహోదరుఁడగు మి. కుక్కుతోఁ గలిసి కలకత్తాకు వచ్చుచున్నది. విమాతయొక్క వంశ మెద్దియో బంధువు లెవ్వరో మాకు తెలియదు. కాని మమ్మును గూర్చి మాత్రము ఆమె సమస్తము తెలిసికొన్నది?

నేను—ఆమె మిమ్మునుగూర్చి తెలిసికొన్న సమస్తమేమిటి?

మనో—నాయనగారు వకీలుపనిలో నంతగా డబ్బు సంపా
ం. ఆయన ఆయవ్యయము సమానముగానుండెడివి.
డబ్బు ఏమియు మిగులు చుండెడిది కాదు. మా నాయ
గారిసంబంధీకుడైన ఒక చుట్టము ఉండెడివాడు.
కే ధనసంపత్తియుండెడిది. ఆయన చనిపోయిన
న ఆస్తి మా నాయనగారికి సంక్రమించినది.
మాకు చెందుటకు మా నాయనగారు వ్యా
వ్యాజ్యమాడవలసి వచ్చినది. చాల సంవత్సరములు
ు జరిగిన తరువాత మాకు గెలుపు కలిగినది. ఈసఁ

గతి మీ రిదివరకు విని యుండలేదా? ఇది చాల ప్రసిద్ధ మైన విషయమే.

నేను కొంచెము సేపాలోచించి, 'ఓ నాకు-జ్ఞాపకము ౘచ్చినది. ఆ వ్యాజ్యము-అబ్బా!-ఎన్నాళ్లో పట్టినది! అందులో గెలిచిన మీదట మీ నాయనకు ఇరువది లక్షలు వచ్చినవి.' అని జవాబు చెప్పితిని.

మనో—మా నాయన ఆ వ్యాజ్యము గెలువక పోయిన యెడల ఈ ముప్పు వచ్చెడిది కాదు. నాకట్లు దోచుచున్నది. వ్యాజ్యములో జయమే యాయనకు మృత్యుదేవతయైనది. ఆయన కున్న ఆస్తి కూడ పోయినను ఇంతలో పరలోకప్రాప్తి కలిగెడిది కాదు. నాయనగారి కున్న దానితోడనే మేమేదో యొక ప్రకారము సంసారమును సుఖముగాఁ గడపుకొనెడి వారము. ఆయన యెన్నటికిని ఇంకొక స్త్రీ ముఖముచూచెడి వాడు కాదు. ఈ ఇంగ్లీషు మనిషి ఆయన ముఖము చూచె డిది కాదు. ధనముతోనే ఈ చేటు సంభవించినది. మా నాయన ఇంత ధనవంతుఁ డయ్యెనని ఆమెకు తెలియుటయే ఈ చావుకు మూలము—అంత పర్యంతము చెప్పి మనోమో హిని పితృశోకముచే ధైర్యము చెడి కుర్చీమీద వెనుకకుఁ జేరగిలఁబడెను. క్షణకాలము ఆమె యే మాటయు మాట లాడ లేక పోయెను. అంత నే నామె దుఃఖము నపనయింపఁ శాంతవాక్యముల ప్రబోధించిన మీదట నామె, 'డాక్టరు గారూ, నా మాటలు విని మీ రేమి భావింతురో నాక

తెలియదు. బహుశః నన్ను మీరు పిచ్చిదాననని భావింతురు కాఁబోలు. కాని నన్ను మీ రేమియు నెరుఁగక పోయినను”

మఱల నామె రెండు కండ్లను అశ్రుజలప్రవాహమునఁ గొట్టుకొని పోవుచుండెను. ఆమె కంఠస్వరము గద్గదికంబరయ్యెను. నే నామెను మఱల సాంత్వనవచనంబుల నూరడింపఁ బ్రయత్నించితిని.

మనో—నన్ను గూర్చి మీ రేమి తలంచినను, నన్ను మీ రేమియు నెఱుఁగక పోయినను, మీతో నిట్లు మొఱఁబెట్టుకొనక తప్పినది కాదు. నా కింకొక యుపాయము లేదు. ఈ అవస్థలో నే విన్నదియు నెఱిఁగినదియు దాచుకొని యూరకుండఁ గలనా? ఏమైనను సరే, ఏదోయొక యుపాయము చేయవలెను. మా నాయన బ్రతికియే యున్నవాడని నా విశ్వాసము చెప్పుడు. ఏ యుపాయముచేత నే నాయన ప్రాణమును రక్షింపఁగలను?

నేను—మిస్ మనోమోహినీ! నేను పూర్ణమైన నమ్మకముతోఁ జెప్పఁగలను. నేను వైద్యముచేసిన మనిషి చనిపోయెను గాని బ్రతికి యుండలేదు, మీ యొద్ద మీ తండ్రి ఫోటోగ్రాపు ఉన్నదా?” మనోమోహిని తనయొద్ద లేదని తలత్రిప్పెను ఆ ఆశను విడువ వలసి వచ్చెను.

మనో—నాయనగారెప్పుడును ఫోటోగ్రాపు తీయించుకొనలేదు. ఆయన కది ఇష్టములేదు. కాని యా మృతదేహము మాత్రము నా తండ్రిది కాదని స్పష్టముగాఁ జెప్పఁగలను.

అంతట మనోమోహినియొక్క సంతుష్టి కొఱకు నే చూచిన రోగియొక్క ఆకారప్రకారములు వర్ణించితిని. దానితో నేమియుఁ దేలలేదు. మా యిద్దఱి అభిప్రాయములును యథాప్రకారమే యుండెను. పిమ్మట నేను, ‘మీ నాయనను నేను చిన్నప్పటినుండి యెరుగుదును. మే మిద్దఱమును ఒక్క బడిలో ఒక్క తరగతిలో చదువుకొంటిమి. నేను పొరపాటుపడుటకు వీలులేదు. మీరు పితృశోకముచేత మనస్సు కొంచెము చెడి ఈ ప్రకారముగా భ్రమ పడుచున్నారు.’ అంటిని.

నా మాటలకు మనోమోహిని చాల విసుగుఁజెందెను, చాల దుఃఖించెను. ఆసనమునుండి లేచి నిలువఁబడి యట్లైన మీరు నాకు సహాయము చేయ సమ్మతింపరా యని యడిగెను.

నే నామెకు సహాయము చేయుట కుపాయము కనుఁగొందు ననియే యామె యాసంగతులన్నియు నాకు చెప్పెను. ఆ నమ్మక మామెకు లేని యెడల నాకు చెప్పెడిదియే కాదు. కావున నా నామెకు సహాయము చేయవలె ననియే యున్నది. కాని మిసెసురాయి యొద్దకు వెళ్ళి శవమును తిరిగి చూపింపుమని యడుగుట నాకు చాల అసంగతముగాఁ గనఁబడినది. కొంచెము సేపు యోచించి నేను గూడ కుర్చీ మీదనుండి లేచి మనోమోహినితో నిట్లు చెప్పితిని. “నేను మీకు సహాయము చేయుటకు సమ్మతిఁ దెల్పుచున్నానని యనుకొనవద్దు. నేఁ జెప్పినట్లు చేయుటకు మీకు సమ్మతమగునేని నా సలహాప్రకా

రము సేయుడు. అటుచేసిన తరువాత మీ కెట్టి సహాయము కావలసిన నట్లు సేయఁగలను. అందుకు నేను సంసిద్ధుఁడనై యున్నాను."

మనో—చెప్పుడు-నే నేమి సేయవలెనో చెప్పుడు. ఈ నీ యవస్థలో మీ రేమి చేయుమనిన నది చేసెదను సాధ్యమై నంత వఱకు తప్పక చేసెదను.

నేను—మొట్టమొదట మీ మనస్సులో నిదివఱకు ఉన్న సంగతులన్నియును మఱచి పోవలెను.

మనో—అటులైన నేను పూర్తిగా పిచ్చిదాననని మీ నమ్మకమైనట్లు నాకు చెప్పుచున్నారన్నమాట.

మనోమోహిని ఆ విధముగా కోప భావముతో మాట లాడుటఁ జూచి, "మీరు దయచేసి ఆసనమును గ్రహింపుడు. పిమ్మట నేను నెమ్మదిగాఁ దెలియఁ జెప్పెద. ఈ సందర్భములో నే నేమి స్థిరపరచుకొంటినో వివరముగా జెప్పెదను.

నేను వినయముతోఁ బ్రార్థించిన మీదట నామె చాల అయిష్టముతోఁ దిరిగి ఆసనమును గ్రహించెను.

౬

నేను—"నిన్న సాయంకాలము మీరు మీ తండ్రిగారి నెంతమో ప్రేమతో నెదుర్కొనవలెనను ఆశతో వచ్చి యుండిరి. అందుకు వ్యతిరేకముగా హఠాత్తుగా మీకు ఆయన మృత్యుసంవాదము తెలియవచ్చినది. సహజముగ నిట్టి దారుణవార్త యెట్టి మానవమాత్రునకు చెవినిబడినను భయానక

శోకము మనస్సును బాధించును. పిమ్మట మీరు మీతండ్రి మృతదేహమును జూడఁగోరిరి. అందుకు మీ విమాతవల దని నివారించెను. నేనును అందుకు ఆమోదించి మూడు నాలుగు ఘంటలు మీ మనస్సుకు శాంతి చిక్కిన తరువాత చూడవచ్చునని పల్కితిని. మీయెదుటనే ఈ సంగతులన్నియు జరిగెను. మీ విమాత నేను చెప్పినట్లు మూడునాల్గు ఘంటల తరువాత మీకు మీ తండ్రి మృతదేహమును జూపించునని యనుకొంటిని. కాని మీరు మూడునాల్గు ఘంటల తరువాత కూడ స్వస్థచిత్తత కలుగక పోవుటను జూచి యిప్పటికిని మీకు మృతదేహమును జూపించుటకు సాహసింప లేదేమో యని నాకు తోచుచున్నది. ఈ దినమున మీకు చూపించుట కామె ఏమియు నడ్డుపెట్టదని నా నమ్మకము. నిన్న రాత్రి నేను మీ కేమైన మందు ఇచ్చిన యెడల మీకు ఏవిధమైన ధ్వని గాని కంఠస్వరముగాని వినఁబడక పోయెడిదియే. దుఃఖము చేతను ఆలోచనచేతను విచారముచేతను మీ మెదడు బరువెక్కి మీ కెవ్వరిదో ధ్వని వినఁబడగా నది మీ తండ్రి కంఠస్వరమని తోఁచినది. మీరు మీ తండ్రి చనిపోయిన శయ్య యొద్దకు పోయినప్పుడు మీ మెదడు పూర్తిగా వికారమును బొంది యుండవచ్చును. అట్టి అవస్థయందు మీ యవస్థయం దేమి భావించియున్నారో ఆ విధముగ మీకు వినఁబడియుండ వచ్చును. అటులనే కనఁబడియుండవచ్చును. ఇందులో నే మాత్రమును విచిత్రము లేదు. ఈ విధమైన దారుణ దుఃఖము

మీ కిదివఱ కెన్నడును అనుభవములేదు, అందుచేత మీరీ దెబ్బకు తాళలేకపోయిరి. కావున మీ చిత్తభ్రాంతి తొలగలేకుండెను. స్వప్నాతీత కల్పన మీ మెదడు నందుదయించెను. మీ కన్నులకును చెవులకును అట్లు పొడకట్టెను. ఇందాశ్చర్యమేమున్నది? మొట్ట మొదట చాల కాలము గాఢాంధకారము-తరువాత అల్పప్రకాశములో మీరు మృతదేహమును జూచితిరి. అటుపైన మీ మానసికావస్థ అట్టి సమయమున నతి శోచనీయమై యుండెను. మీరు తండ్రియొద్ద సెలవు పుచ్చుకొని వెడలి నప్పు డున్న రూపు రోగపడి చనిపోయిన తరువాత యుండునా? అందుచేత మీ తండ్రి దేహమును మీరు తిన్నగా గుర్తుపట్టియుండరు. మీరు మీ విమాత విని ఉపాయములకు ఓపిక పట్టిన యెడల మీకిట్టి సందేహము పుట్టెడిది కాదు. ఈ విధముగా జరిగినందున మీ మనస్సు వికలమైన దని నా విశ్వాసము. నే నిప్పుడు సలహా ఇచ్చెదు ప్రకారము మీరు నడచుకొందురా ?"

మనో—మీరు పిమ్మట నాకు సహాయము చేయ నియ్యకొందు రేని నేను మీ యుపదేశప్రకారము నడుచు కొనుటకు సిద్ధముగా నున్నాను. మీ రిప్పుడు నా కేమి యాజ్ఞ ఇత్తురో సెలవిండు.

నేను—మీ రిప్పుడు అలీపురము వెళ్ళుడు. మీరు నా దగ్గఱకు వచ్చినట్లుగాని విమాతయొక్క కార్యకలాపములపై నను మానించినట్లు గాని ఎవ్వరికిని తెలియ నీయకుడు. మీ

విమా [illegible] మ్మును ఆ గదిలోనికి తీసికొని వెడలు పర్యంతమును కని[illegible] యుండుడు.

మనో—ఆమె నన్ను నాయనగారి గదిలోనికి తీసికొని వెళ్ళునని నాకు నమ్మకములేదు.

నేను—ఆమె నిశ్చయముగా దీసుకొని వెళ్ళునని నాకు గట్టిగా నమ్మకము. ఆమె వెంట మీరు మీ తండ్రియొక్క శయన కక్ష్యప్రవేశింపవచ్చును, మృతదేహమును లెస్సగా జూడవచ్చును. ఆ మృతదేహము మీ తండ్రిదో లేక మఱి యెవ్వరిదో స్పష్టము చేసుకొనవచ్చును.

మనో—కాని నే నప్పుడు చూచి నా తండ్రి శవము కాక పోయిన యెడల నేను తిరిగి వచ్చి ఆ కక్ష్యయందు ఆ మంచముపై నున్న దేహము నా తండ్రి శవదేహము కాదని మీకు చెప్పిన యెడల, అప్పుడైన శవమును పాతిపెట్టుటకు ముందు ఒక్కమారు చూచుటకు జోరుచేసి యడిగి చూడగలరా ?"

నే నుత్సాహముతో నిట్లు చెప్పితిని, 'ఆహా, అటులైన యెడల నేను ప్రతిజ్ఞ పట్టి చెప్పుచున్నాను, మీ తండ్రియొక్క మృతదేహమును దిరిగి నాకు చూపింపకున్న నేను మృత్యు నిదర్శనపత్రి మొక్క నాటికియ్యను. ఈమధ్యాహ్నము ఒంటి ఘంటకు మి. కుక్కు ఆ నిదర్శన పత్రము కొఱకు నా దగ్గఱకు రాగలడు. అప్పుడు నే నింటియొద్ద నుండను. నేను మీతో దిరిగి కలుసు కొనకుండ వానికి కనబడను. మి. కుక్ వచ్చిన యెడల నిం కెద్దియో తొందరపని మీద బయటకు వెళ్ళినా

నని సాయంత్రమునకు పూర్వము కలుసుకొన వీలు లేదనియుం దెలియుంబరచెదను. నే నీ వంక చెప్ప వాని పేర నొక్క చీటివ్రాసియుంచెదను. వాడు వచ్చిన యెడల నా నౌకరు వాని కాచీటియిచ్చును. మీరాగు సాయంత్రము కాక ముందు వచ్చి నన్ను కలుసుకొనవచ్చును. మీ సందేహము వదలి పోయిన యెడల నేను—''

మనోమోహిని మాట కడ్డము వచ్చి 'నా సందేహము వదలి పోని యెడల ?' అనెను.

నేను--అప్పుడు మీరు నన్నేమి చేయుమనిననది చేయుదును.

తొందరగ నేదైన పెద్ద ప్రతిజ్ఞ వట్టుట నా స్వభావము గాదు. కాని మనోమోహినియొక్క భ్రమనుగూర్చి నాకు స్థిరమైన విశ్వాసముండెను. కావుననే నేను విశేషముగా తర్కింపకుండక నే ప్రతిజ్ఞ నేయుటకు సందేహించలేదు. ఒకవేళ మనోమోహినియొక్క సందేహముం దీరకుండిన యెడల నింకొకసారి మృతదేహమును జూడకుండ ప్రమాణపత్రమును సంతకము చేయుదనని మనస్సులో స్థిరము చేసుకొన్నాను.

'మీరే విధముగా నన్ను గలుసుకొందురు? ' అని నేను మనోమోహిని ప్రశ్నించితిని.

మనో—నే నెట్టులనైనం గలిసికొందును. మీ కేమియు నిబ్బందిలేని యెడల సాయంకాలమునకు పూర్వమునే నిక్కడనే మిమ్మును తిరిగి కలిసి కొందును. సాయంకాలము ఆరు ఘంటలు వేళ వీలయిన సమయమేనా ?

—అంతకంటె కొంచెము ముందుగానైన మంచిది. ఎ. కన్యగా మి. కుక్కుకు మీరు కనంబడకుండా యుండుట మంచిది.

మనోమోహిని నాకనేక వందనములు చేసి సెలవు పుచ్చుకొనెను.

౨

మధ్యాహ్నము ఒంటిగంటయైనది. మి. కుక్ తిరిగి నాయొద్దకు వచ్చెను. నే నింటిలోనుండియు లేనని చెప్పించితిని. వాడు వచ్చిన తోడనే నా నౌకరు నా చీటిని చేతి కందిచ్చెను. దానిని వాడు చదువుకొని చాల విసుగుజెంది నా నౌకరుతో తాను రాత్రి తిరిగి ఎనిమిది ఘంటలకు వచ్చెదననియు నప్పుడు ఇంటిలోనుందురు గదా యనియును చెప్పిపోయెను.

మి. కుక్ వెడలిపోయెను. నేను మనోమోహిని యొక్క రాకకు ప్రతీక్షింపుచుంటిని. ఆమె తిరిగి నా దగ్గఱకు వచ్చునప్పటికి ఆమె భ్రమ సంపూర్ణముగా దూరమైపోవునని యెంచితిని. అందుకు నాకే మాత్రమును సందేహములేదు. ఆమె నా ప్రాణమున నొక్క ఆశ్చర్య మహానుభూతినిం గల్పించి పోయెను. ఆ భావము నిప్పుడు వర్ణింపం జాలను. ఆమె నన్నేమియు నెరుంగక పోయినను నా సహాయముకొఱకును నా సలహాకొఱకును వచ్చినది. అంతేకాక ఆమె వయస్సు స్వల్పము. అందుపై నామె సౌందర్యముపురూపము. పైగా అన్యము తావలంబకురాలు. అందుచే నామెతో మాటలాడుటకే నాకు

చాల సంకోచముగా నుండుచుండెను. ఆమె నాతో [illegible] లాడినపుడు, ఆమె దుఃఖముగాని విచారముగాని ఆమె ఎదర్యము నే మాత్రమును హాని సేయజాలకుండెనని నేను కనుగొంటిని. ఆమె నాకు రెండుసారులే కనబడినది. కాని యా రెండుసారులకే యా విషాదమయమూర్తి నా హృదయాంతరాళమున పొరపొరయందును ముద్రితంబైనది.

సాయంకాలము ఆరు ఘంటలకు సరిగా మనోమోహిని తిరిగి మా యింటికి వచ్చెను. ఉదయమున నామె యెంత అధీరమై యుండెనో సాయంత్రమును అంతే యుండెను.

ఆమె మా యింటియందు ప్రవేశించిన తోడనే నేను లేచి నిలువబడి యామెను గూర్చుండుమని చెప్పి. 'మీకొఱకే నే నాతురతతోం గనిపెట్టుకొని యుంటిని. మీ మనస్సులోని సందేహము తీరినదని అనుకొనెదను.' అంటిని.

మనోమోహిని నా ప్రశ్నకు జవాబు చెప్పుటకు పూర్వమే గడగడ వడకజొచ్చెను. కొంచెము సేపయిన పిమ్మట నామె భగ్నకంఠముతో, 'నా కేమియును బోధపడుటలేదు. నా మాటలు వినిన మీకు సంతుష్టి కలిగినం గలుగవచ్చును. కాని నాకు మాత్రము ఇప్పటికిని సంతుష్టి కలుగలేదు' అని వాక్రుచ్చెను.

నేను—"మీ విమాత మిమ్మును మీ తండ్రి శవమును జూడకుండ ఇంకను ఆటంకపెట్టెనా? మీరు మీ తండ్రి యొక్క మృతదేహమును జూచితిరా?"

ఆటంకము పెట్టక పోవుటయే కాదు. ఆమెయే ఆను [illegible] వెంటబెట్టుకొని యా శయనగృహమునకు తీసి [illegible] యొద్ద సెలవు దీసుకొని ఇంటికి వెళ్ళి లోపల ప్రవేశించినతోడనే ఆమె నాకు కనబడెను.

తండ్రి మృతదేహమును జూడవలెనని నాకే యుదయమున [illegible]ంత విశేషకాంక్ష లేదు. ఏలయన నట్టి కాంక్షవలన నాకామె యెడ్డమునుండి మఱింత తిరస్కారమేగాని వేఱొక లాభములేదని మనస్సున నాటియుండెను. అందుచే-నేను నిజము చెప్పుచున్నాను—ఆమె అప్పటి వర్తనము నాకత్యంత ఆశ్చర్యమును గల్గించెను. ఇంకే వంకబెట్టి తిరిగి నాకు ఆటంకము కల్పించునో యని నా మనస్సులో భయముగానే యున్నది. ఏలాగు మేడపై కెక్కితినో ఏలాగు తండ్రిగారి మంచముయొద్దకు వెళ్లితినో నే నేమియుం జెప్పజాలను. రాత్రి నేను చూచినదియు వినినదియు నిజమా యబద్ధమా యని మనస్సులో నూగులాట యాడుచుండెను. అదియే శయ్య, దానిమీద అదియే ఆవిధముగా శవదేహమున్నది. అదే విధముగా నా పాదమస్తకమును బట్ట కప్పియున్నది. ఏ మాత్రమును ప్రొద్దున నేను చూచిన దానికిని దీనికిని భేదములేదు. సందేహించుటకు కారణము వెదకినను కనబడుటలేదు. నా సవతితల్లి నా యెడల నత్యంత సదయహృదయయై యుండెను. నేను వణకుచుండుటను జూచి నన్నాదరముతో పట్టుకొనెను. నన్ననేక ప్రబోధవాక్యములతో ధైర్యమవలంబింపుమని చెప్పుచుండెను. మధ్యమధ్య

తాను నొక్కొకసారి యధీరయై రోదనము చేయుచుండెను. విమాత నన్ను పట్టుకొని యుండక పోయిన యెడల నేను వణకి వణకి యచ్చట మూర్ఛపడి పోయెడి దానను. ఆమె యొక్క ధైర్యశక్తి నాకున్న దాని కంటె యెక్కువ లేక పోయిన యెడల ఆమె నన్నా గృహములోనికి తీసుకొని వెళ్ళం జాలదని తలంచితిని. ఆ భీషణదృశ్యముం జూచిన ఎవరి గుండె లదరి పోకుండనుండును? తండ్రిగారి ముఖముపై ముసుగు తీయు నంత వఱకు క్షణమొక యుగముగా నాకు కాన్పించినది. నా కన్నులకు చీకటి కమ్ముకొనుచున్నట్లుండెను. నాలుగు దిక్కులను గోడలు గిరగిర తిరుగుచున్నట్లుండెను. దానికాగలేక నేను కేవలము విమాతయొక్క ముఖమువైపునకుం జూచుచుంటిని. ఆమె సదయ వ్యవహారము చమత్కారముగా నిప్పుడీ రూపు దాల్చెను. అప్పుడామె యెంత దయావతియో యని నాకు తోచెను. చిట్ట చివర కామె తండ్రి ముఖముపై కప్పును తీసెను ”

ఇంత పర్యంతము చెప్పి మనోమోహిని అత్యంతకంపితయై క్షణక్షణమును మేను గగుర్పొడువ ఖేదపడ నారంభించెను. ఆమె రీతిం జూచి నాకు కూడ హృత్కంపనము కలుగం జొచ్చెను.

మనోమోహిని క్షణకాల మూరకుండి ఇట్లు పలికెను ‘డాక్టరు గారూ! మీ కేమి చెప్పుదును. నా కన్నులను నేను నమ్ముటకు సాహసము చేయలేకుండనుంటిని. ఆ మంచముమీద ఆ పఱుపుమీదనే శవముండెను. చేతులు రెండును వెనుకటి

వలె కీ వక్షస్థలమున పెట్టియుండెను. తలకాయ వెనుకటి వలెనే నొకటివైపునే పెట్టియుండెను. సరిగా సుఖనిద్రం జెందిన వానివలె పడుకొని యుండెను. అంతయును నేను పూర్వము చూచిన మాదిరిగానే యుండెను గాని ముఖము మాత్రము వేఱు. ఈసారి మా తండ్రిగారి శవదేహము. అందు కేమియును సందేహములేదు. నేను చూచిన మాత్రముననే ఆనవాలు పట్టితిని. సందేహించుటకే యవకాశమును లేదు. బ్రతికి యున్నప్పుడెట్లు చిరునవ్వు నవ్వుచుండెడివారో అట్టి చిరునవ్వే ఆయన పెదవులపైనుండెను. చూచిన తోడనే నేను కెవ్వున నఱచి ఆ శయ్యపైం బడితిని. కొంత తడవు మూర్ఛ యందుంటినని తలంచెదను. అటు పిమ్మట నేమైనదో నాకేమియుం దెలియదు. నాకు తిరిగి తెలివి వచ్చునప్పటికి నేను నాగదిలో మంచముమీద పడుకొని యుంటిని.”

మనోమోహినియొక్క కన్నులు రెండును అశ్రుజలంబులతో నిండి పైకిపొరలి ప్రవహించుటను జూచి నాకును విశేష దుఃఖముదయించెను. ఆమెను ప్రబోధవాక్యములతో శాంత పఱచు నుద్దేశముతో మెల్ల మెల్లగా నిట్లు పలికితిని, ‘ఏమయినదో అయినది ఇంత వఱకు మంచిది! మీరు ఉదయమున చెప్పిన సందేహభావములు మీ హృదయము నుండి వెలియైనవి అంత వఱకు నయము”

మనోమోహిని పెద్దపెట్టున నేడ్చుచు, ‘ఏమి నయము! ఏమి మంచిది?’ అనెను.

నేను—భీషణసందేహముతోఁ గుందుకొనుట క్రన్త మంచిది కాదా? మీ తండ్రి చనిపోయినందుకు మీ కృగిచ దుఃఖమునుగూర్చి గాని అందువలన మీకు కలు... వృత్తర కష్టములను గూర్చి గాని నేను చెప్పుటలేదు. కాని ఎవ్వరో దౌష్ట్యమున మీ తండ్రి ప్రాణము దీసిరను సందేహము మాత్రము వదలిపోయినది. ఆయనకు రోగములో చేయవలసిన యుపచారము గాని ఔషధసేవ గాని లోటు లేకుండ జరిగినదని సంతుష్టి మీకు కలిగినది. కాబట్టి మీ మనస్సులోనే విచారమును శాశ్వతముగ నుండ నక్కరలేదు. మీరు వచ్చి తండ్రికి సేవాశుశ్రూషలు కనుఁగొనలేదను దుఃఖము పెట్టుకొనవద్దు. మీ విమాత నిద్రాహారములు మాని మీ తండ్రి మంచము ప్రక్క నే రెప్పుడును విడువకుండఁ గూర్చుని సమస్తోపచారములను జేసి ఆయన నెట్లైన బ్రతికించుకోవలెనని అన్ని కష్టములను బడినది. భర్తయెడల నెంతో ప్రేమతో సేవచేయవలెనో యంతయు మీ విమాత నే మాత్రమును లోపములేకుండచేసినది. ఈ సంగతి నాకు పూర్తిగఁ దెలియును. మీరును నిశ్చయముగ నమ్మవలెనని నేనుగోరుచున్నాను.

నే నటులఁ జెప్పుచుండ నా మాటల కడ్డమువచ్చి మనోమోహిని, 'కాని నా సందేహము మఱింత యెక్కువయ్యెను. ఈ మధ్యాహ్నము నేను మంచముమీఁద చూచిన శవదేహము మా తండ్రిదే మఱియెవ్వరిదిని కాదు. సత్యమే. కాని గతరాత్రి నేను వినిన కంఠస్వరము మా తండ్రిది. అందు సందేహము

...నిప్పటికిని ప్రమాణముచేసి చెప్పఁగలను ఆ మంచము ...లవాగుస్థూమున నున్న మృతదేహము మాత్రము మా తండ్రిది కాదు, మఱి యెవ్వరిదో. ఈ గూఢ రహస్యము యొక్క మర్మము నెవ్వరు భేదింపఁగలరు? ఈ దారుణ దుర్భర సందేహము నెవ్వరు తీర్చి వేయఁగలరు?" అనెను.

నేను—నే నింతవఱకనేక తెరంగుల యోచించితిని, గతరాత్రి మీకు కనఁబడిన దృశ్యమంతయు భ్రమాత్మకమైనది. నామ స్థితి యంతయు దుఃఖాలోడితమై వికారస్వరూపముఁ జెందినది. కావున నప్పుడు మీ హృదయమున నుదయించిన భావములన్నియు మీ విచలితచిత్తమున సందేహముఁ గల్పించి ...ప చిత్రముల రూపమునఁ గాన్పించి మిమ్మును వంచించినవి. ...తి యే కాని మఱేమియుఁ గాదు.

క్షణకాలము మనోమోహిని నా యెక్కువను స్థిరదృష్టిఁ జూచి ఇట్లు పలికెను. "ఆ సంగతినిఁ గూర్చి నే ననేకసార్లు తలపోసితిని. కాని ఇప్పటికిని నాకు తిన్నగా బోధపడుటలేదు, గతరాత్రి నేను జూచిన ముఖమును నేను మధ్యాహ్నము నేను జూచిన ముఖములు నాకు బాగుగా జ్ఞాపకమున్నవి. నా కండ్లతో నేను జూచి నప్పుడు నా మనోభావమెట్లు యుండునో మీరూహింపుడు. ఆ ముఖ మిప్పటికిని నా హృదయ దర్పణమందు ప్రతిబింబితమై యున్నది. దానిని నే నెట్లు మఱువఁగలను. అంతకంటె విశేషము, తండ్రియొక్క హృదయమును భేదించు దీనామయమైన కంఠస్వరము స్పష్ట

ముగా నాకు వినఁబడినది. ఇప్పటికిని నా కర్ణపుటంబున నది ప్రతి ధ్వనించుచున్నది. అందుచేత నా కింక [illegible] చుచున్నది. ఈ విధముగ జరిగిన నెవ్వరైన పిచ్చియెత్తి పోదురని తలంచెదను. చచ్చినవాడెవ్వడైన మాటలాడుట ఎందైనఁ గలదా? పరలోకగతులైన వారెవ్వరైనఁ దమ యాప్తులతో సంభాషించు టెచ్చటనైనఁ గలదా? చచ్చినవారు స్వర్గలోకము నుండి ఎవరినైనఁ బిలచిన యెడల నది ఇహలోకములో వినఁబడునా? ఈ విషయము లన్నియు నాకు తెలియవు. ఈ సకల ఘటనలును సంభవమో అసంభవమో మీరు చెప్పఁగలరు. నా కొక్కొకసారి మనస్సున కిట్లు తోచును. నా తండ్రి చనిపోవునప్పుడు నన్ను కడసారి చూడలేదని నా మీద బెంగఁబెట్టుకొని యాయన ఆత్మ రాత్రి చూచి పోవలెనని వచ్చినదేమో యని తోచును. డాక్టరుగారూ! నే ననుకున్నది సంభవము గావచ్చునా?

నేను—"అట్లు సంభవము కాదు. మీరు యదార్థము తెలిసికొనవలెనని చెప్పెదను. మీ రనుకొను ఘటన [illegible] మాత్రమును సంభవము కాదు. గతరాత్రి మీరు చూచినదియు విన్నదియు మీ మనోభావములయొక్క రూపాంతరములు గాని మఱి యొక్కటియును గాదు. ఏదియైనను ఆ సంగతు లన్నియు నిప్పుడు మఱచి పొండు. మీకు నా మాట యందు నమ్మక మున్నయెడల ఒక సంగతి చెప్పెదను వినుడు. ఏది యెట్లున్నను ఇట్టి భావములు మీ హృదయమునం దుం[illegible]

[illegible] యొక్క మీ శరీరమునకును మీ మానసికవృత్తికిని విపజ్జనకము లివి. మీరు నిదానముగ యోచించిచూడుడు. నేను చెప్పిన దంతయు సత్యమని మీరు గ్రహింతురు. మీ శోకము కొంత యుపశమిల్లిన తరువాత మీ యొక్క యవస్థను మీరు గ్రహింపఁగలరు, ఏ విధముగ మీరు భ్రమను బొందితిరో యెరుంగఁగలరు."

మనో—కావచ్చును. ఇప్పుడును ఒక్కొకప్పుడు మీరు చెప్పినదే సత్యమని తోచును. మీరు నా యెడల నెంతో దయఁ జూపించియున్నారు. మీకు నా కృతజ్ఞతాపూర్వక ధన్యవాద మెట్లు సేయవలెనో తెలియకున్నది.

నేను—నేను మీ కొఱ కేమియును జేయలేదు. నాకు ధన్యవాదము లొసంగ నావశ్యకములేదు. నేను మీరు మిసెసు రాయిసుగూర్చి చేసిన దోషారోపణను నివారణ సేయుటకు ప్రయత్నముచేసితిని, అట్లు నివారణయగుట నాకు పరమ సంతోషమని చేసితినిగాని అందుకొఱకు నే నేమియును మీ ధన్యవాదములకు పాత్రుడనుగాను.

మనోమోహిని దీర్ఘ నిశ్వాసమును విడిచి, "అది కాదు." అనెను. ఆ విషయము మిఁక నెందుకు? విచారించిన లాభము లేదు. మీరు అలీపూరులో మా యింటికివచ్చునెడల మృత దేహము కాక ఇం కేమియును జూడవలసినది లేదను కొనియెదను.

నేను—ఏ మున్నది? నిన్న చూచినదే ఈ రోజును ఉండును. చూడవలసిన దే మున్నది.

(ఒక్క క్షణమాలోచించి) మనోమోహిని-"ప్రియమైన నేస్తా [illegible]. మీరు నా కొఱకు చాల కష్టపడితిరి. మీరు నా మాటల నాదరించి విన్నారు. తండ్రివలె ప్రబోధవచనంబుల నా దుఃఖమును చల్లార్చినారు. ఇంకెవ్వరైనను నన్ను పిచ్చిదానినిగాఁ దలంచి వెడలఁగొట్టెడివారు. నా మనోదుఃఖమును వెడలఁబోసుకొనుటకు మీవంటివారు దొరకక పోయిన యెడల నే నేమి చేసెడిదాననో చెప్పఁజాలను. బహుశః నావిమాతకు నామనోభావ మంతయుఁ దెలిపెడిదాన ననుకొనెదను. అందువలన నా కప్రతిష్ఠ కలిగెడి దనుకొనెదను. అకారణముగ నామెమనస్సునకుఁ గష్టము కల్పింప నా కిష్టము లేదు. ఎన్నఁటికిని యుండదు. నాయనగారియెడల నామెకుఁ జాలప్రేమ."

ఈమాటలు పలికి యామె నాయొద్ద సెలవు వేడుకొనెను. ఆమె మొదటిభావము చాలవఱకు మాఱిపోయిన దని నేను సంతోషించితిని. విషమువిపత్తునుండి బయటఁబడితి నని తలంచితిని. ఇంక ముందెన్నఁడైన నా మందభాగ్యురాలు సుఖపడుచు నా కన్నుల కగపడునా యని యోచించుచు నామెకు సెల వొసంగితిని.

◆ ◆ ◆ ◆ ◆ ◆ ◆ ◆

రాత్రి ఎనిమిదిఘంటలకు మి. కుక్ నన్ను జూడ వచ్చెను. నే నాతనికి యథారీతి మర్యాదఁ జేసి కుర్చీ ఇచ్చి కూర్చుండుమంటిని.

మి. కుక్—మధ్యాహ్నము వచ్చినపుడు మీ రింటలేరు. నేను [illegible] నింటికిఁ దిరిగిపోతిని.

నేను చేసిన యపరాధమును గప్పిపుచ్చుటకు, 'నాతప్పు మన్నింపుఁడు. వైద్యులసమయము వారియధీనములో లేదు. ఎప్పుడెక్కడుండవలెనో, ఎప్పు డెక్కడ కేఁగవలెనో ఇతరులు నిర్ణయించవలసినదే కాని స్వయముగాఁ జేసికొనలేరుగదా.

నామాట లింకను పూర్తి గాకమునుపే మి. కుక్ తన జేబులోనుండి మృత్యునిదర్శనపత్రమును వెలికిఁ దీసి నాచేతి కిచ్చెను. నేను మఱుమాటఁ జెప్పకుండ దానిపై సంతకము చేసితిని. ఆతఁడు నన్ను ప్రజేశ్వరరాయియొక్క అంత్యక్రియలు అనఁగా గోరీస్థాపనను జూచుటకు రమ్మని పిలచెను. నేను మొట్టమొదట రానంటిని గాని చిట్టచివరకుఁ జాలఁ బ్రార్థించినమీఁద నియ్యకొంటిని.

మఱునాఁడు రెండు ఘంటలవేళఁ ప్రజేశ్వరరాయిగారిని గోరీస్థాపన యొనరించిరి. నేనును ఆలీపూరు వెళ్ళి యా యంత్యక్రియను జూచితిని. మిసెసు రాయిగారినియు మిస్ మనోమోహినిగారినియుఁ గలిసికొంటిని. మిస్ మనోమోహినియొక్క మానసికకుశలమును గూర్చి ప్రశ్నించితిని. అందుకు మి. కుక్ ఇట్లు బదులు చెప్పెను, "అహా! అభాగ్యురాలి యవస్థను గూర్చి యేమి చెప్పవచ్చును. పితృశోకముచే నామె ప్రాణము తల్లడిల్లిపోయినది. [illegible] యున్నది! ఆమెకుఁ దండ్రి యెడలఁ బ్రాణాధికమైన ప్రేమ.

జూలై ౧ వ తారీఖున వ్రజేశ్వరరాయిగారిభూస్థాపన యయ్యెను. పిమ్మట నేను మి. కుక్, *మిసెస్ రాయి, మిస్ మనోమోహినీల గూర్చి యేవిశేషసంవాదములను వినలేదు. మిసెసురాయి మిస్ మనోమోహినియెడల జాలదయగా బ్రవర్తించుచున్నదనియు నొక్కటియైన నామెను ఏమరక సంరక్షించుచున్నదనియు విన్నాను.

వ్రజేశ్వరరాయిగారియిల్లుచాల పెద్దది. ఇంత పెద్దయింటిలో ముగ్గురుమాత్రమే యుండుట చాల గష్టమని వేఱుగ జెప్పనక్కఱలేదు. నౌకర్లు చాకర్లైనను రాలేదు. కాబట్టి మిసెసురాయి ఆయింటిని వదలిపెట్టి మఱియొకచోటికి వెళ్ళవలెనని యుద్దేశించినది. ఒకనాఁడు (Eden) ఈడెనుద్యానవనమున విహరించుచు మనోమోహిని నాకు గనఁబడి ఈసంగతి అంతయును నాకు జెప్పినది. తనకు గలకత్తాను విడిచిపెట్టి వెళ్ళుటకు ఏమాత్రమును ఇష్టము లేదనికూడ జెప్పెను.

వ్రజేశ్వరరాయి మృత్యుపత్రముకూడ వ్రాయలేదు. అందుచే మనోమోహినికి పితార్జితమేమియును దక్కలేదు. అవివాహితయు ననన్యశరణ్యయు నగునీయువతి విమాతతో గలసి యుండక వేఱొకయుపాయము లేదు. కాని యందుకు మనో-

* మిసెసురాయి—ఈమె [illegible] పెట్టిపిలుచుటంతయు [illegible] అయినను బాలకులకు సులభబోధకముగ నుండునని ఇటులనే వ్రాయు చున్నాను.

మోహినికి ఏమాత్రమును ఇష్టము లేదు. మి. కుక్ ను జూచిన నామె కెంతకును అసహ్యము. అందుచే వారితో నచ్చటికి వెళ్ళుటకును ఆమె కిష్టము లేదు.

అటుపిమ్మట జాలదినములు గడచినవి నాకు మిస్ మనోమోహినియొక్క వార్త యేమియు దెలియరాలేదు. స్నేహితుఁడగు నామెతండ్రి చనిపోయిననాటినుండియు నా కామెయెడల నొకవిధమైన వాత్సల్య ముదయించెను. ఆమెయోగక్షేమమునుగూర్చి వినుటకు నా కెంతయు కుతూహలముగ నుండెడిది.

ద్వితీయపరిచ్ఛేదము

అపరాధ పరిశోధకుఁడు

రాజీవలోచనుని వృత్తాంతము

ఒకనాఁడు నాస్నేహితుఁడగుడాక్టరుఒగిల్వీని జూడఁ బోతిని. అతఁడు ప్రస్తావవశమున వ్రజేశ్వరరాయిగారి మరణమును గూర్చిన యుదంతము నంతయు వర్ణించెను. ఆతని వివరణమునంతయును విని నామనమున సందేహ ముదయింప నిట్లంటిని, "డాక్టరుగారూ! మీరు పెద్దపొరపాటు జేసినారు. మీయొద్దకు మనోమోహిని వచ్చి మొట్టమొదటి రాత్రి జరిగిన కథను ఎప్పుడు చెప్పినదో అప్పుడే వెంటనే యీ సమాచారమును నాకు దెలియఁ బర్చవలసి యుండెను"

ఒగిల్వి విస్మితుఁడై, "ఎందుకో చెప్పుఁడు, మీ కేమైన సందేహ మున్నదా?"

నేను—సందేహము తీర్చుటకై యింతదూరము—నాకు అవకాశము తెలిపిన మీరు యదార్థము కనుఁగొని తీసుకొని వచ్చెదివారఁడను. మీరు డాక్టరుపని చేయుచున్నారు. రోగుల అవస్థను గనిపెట్టఁగల్గుదురు గాని మానవచరిత్రప్రకృతి నెఱుంగలేరు. లోకవ్యవహారములను గ్రహింప సమర్థులు గారు.

ఓగిల్వి—నేనా రోగికి గొన్ని రోజులు ఔషధ మిచ్చినాను. వానిరోగ మెట్లు పెరిగినదో నా కన్నులారఁ జూచినాను వాని చావుబ్రతుకులు నాకుఁ దెలియవా? వానిచావునుగూర్చి నా కేమియు సందేహము లేదు.

నేను—వ్రజేశ్వరరాయిగారు చనిపోయినదినమున మీరు ఆయన యింటికి వెళ్ళితిరా?

ఓగిల్వి—వెళ్ళితిని.

నేను—శవమును జూచితిరా?

ఓగి—చూచితిని.

నేను—దూరమునుండి చూచి తిరిగి వచ్చితిరా? లేక దగ్గఱకు వెళ్ళి పరీక్షచేసి చూచితిరా?

ఓగి—పరీక్ష చేసి చూచితిని.

నేను—నాడి కొట్టుకొనుచున్నదా?

ఓగి—లేదు

నేను—శ్వాస ఆడుచున్నదా?

ఓగిల్విసాహేబు నవ్వి, 'మీరు న స్నేమిచ్చివానిక్రిందఁ గట్టివేయుచున్నారా?' యనెను.

నేను—మీరుచేసినపనిని నేను గూనీక్రింద ఋజువుచేయఁగలను. కాని యీసంగతి యటుండనిండు. నేను వేసినప్రశ్నలకు సరియగుఁ బ్రత్యుత్తరము లిండు. ఈసంగతులమధ్య నొక్క గూఢరహస్య మున్నది.”

ఓగి—అడుగుఁడు. జవాబు చెప్పెదను.

నేను—మిస్ మనోమోహిని తప్ప వ్రజేశ్వరరాయికింక నెవ్వరైన బిడ్డ లున్నారా?

ఓగి—లేరు

నేను—అలహాబాదురైల్వేస్టేషనులోనే మి. కుక్కున్నా ఆతని సోదరియు వ్రజేశ్వరరాయిని మొట్టమొదటఁ గలిసికొన్నారా?

ఓగి—ఔను. అటులనే మనోమోహిని చెప్పినది

నేను—పిమ్మటఁ గొలఁది కాలములోనే వ్రజేశ్వరరాయి ఆమెను వివాహము చేసుకొనినాఁడా?

ఓగి—ఔను.

నేను—ఈకొలఁదిదినములలోనే వ్రజేశ్వరరాయిగారీ సోదరీసోదరులయొక్క పూర్వచరిత్రము దెలిసికొన్నాఁ డని మీ రభిప్రాయమా?

ఓగి—వీరలయొక్క పూర్వవిషయములనుగూర్చి తండ్రి విశేషము కనుఁగొనలేదని మనోమోహిని చెప్పినది.

నేను—వీరిద్దఱకును గలకత్తాలో నెవరైనబంధువులు గాని స్నేహితులు గాని యున్నారా?

ఓగి—ఉన్నట్లు నాకుఁ దెలియరాలేదు.

నేను—కలకత్తాలో వారు పూర్ణముగా నపరిచితులే

ఓగి—వైఖరి అటులనే యున్నది.

నేను—ఈభారతవర్షములో వారి కెవరైన బంధువు లున్నారా?

ఓగి—ఆమాట నేను జెప్పఁజాలను.

నేను—మి. కుక్కయెడల మనోమోహినికిఁ జాల నసహ్య మట నిజమేనా?

ఓగి—అటులనే యామె చెప్పినది.

నేను—అది యెందుచేత నని మీ యభిప్రాయము.

ఓగి—అతని చరిత్రయెడల నామెకు సందేహము

నేను—మనోమోహిని నాఁటిరాత్రి తోఁటలో మట్టి త్రవ్వినట్లును బైకి పోసినట్లును విన్నది కాదా?

ఓగి—అది యామె చిత్తవిభ్రమము.

నేను—ఈవిషయమై మీ యభిప్రాయము నే నడుగలేదు. నేను శరీరరోగముచే మీచికిత్సను గోరి మీయొద్దకు వచ్చిన యెడల నప్పుడు మీ యభిప్రాయమునకుఁ దలయొగ్గి గ్రహి[illegible]తును, గాని నేను నీయపరాధవిషయమున విచారించు[illegible]పుడు నాప్రశ్నలకు సదుత్తరములు చెప్పి నాయభిప్రాయ[illegible]నకు మీరులోఁబడి యుండవలెను. ఈయపరాధరోగమునకుఁ జికిత్సకుండను నేను గాని మీరు కాదు. ఈరోగమును నివారణ సేయుట మీ కసాధ్యము!

ఓగిల్విసాహేబు ఈమాటలకు సంసిద్ధుఁడు కాలేదు. అందుచేత గొంచెము లజ్జితుఁడై ఇట్లు చెప్పెను, 'మంచిది. ఇఁక మీ

రీసందేహరోగమునకుఁ జికిత్సకులుగా నాదరింతును. తమ రయొక్క యాజ్ఞను శిరసావహించి గౌరవింతును. మీ రిఁక ముందు వేయు ప్రశ్నలకు సరళముగఁ బ్రత్యుత్తరము లొసంగెదను."

నేను—మనోమోహిని నాఁటిరాత్రి మన్నుత్రవ్వినట్లు ధ్వని విన్నదా?

ఓగి—విన్నది.

నేను—ఎవరో గోరీ త్రవ్వుచున్నట్లు ఆమె యనుకొని తనతండ్రిని తమదొడ్డియందే భూస్థాపితము చేతురని తలంచలేదా?

ఓగి—ఆప్రకార మామె యనుమానపడినట్లు చెప్పినది.

ప్రశ్న—వ్రజేశ్వరరాయిగారి యింటియందు ఆయన మరణమునకుఁ బూర్వము చాలమంది నౌకర్లును చాకర్లును ఉండెడివారు కాదా?

ఉత్తర—ఔను ఉండెడివారు

ప్రశ్న—ఆయనమరణముపిమ్మట వారందఱు నొక్కసారిగా మానుకొన్నారు కాదా?

ఉత్తర—ఔను. మిసెసురాయియే వారి నందఱను దీసి వేసినది.

ప్రశ్న—ఇంటిలోఁ గేవల మొక్కదాసియే యారాత్రిమిగిలి యుండెను.

ఉత్తర—ఔను.

ప్రశ్న—ఆమెయును నా రాత్రియే, వెడలి పోయినది కాదా?

ఉత్తర—మనోమోహిని యటులనే చెప్పినది.

ప్రశ్న—మనోమోహిని మూఁడు నాలుగు ఘంటల తరువాత గొంతస్వస్థత నొందు ననియు నప్పుడు తండ్రిశవదేహమును జూడవచ్చు ననియు మీరు చెప్పివచ్చిరి కాదా?

ఉత్తర—ఔను. అందుకుఁ గారణము:—

నేను—ఆయనమాటల నడ్డగించి, "కారణము మిమ్మును నే నడుగలేదు. కారణ మడిగినప్పుడు మీ రేమైనఁ జెప్పవలసి యున్నయెడల చెప్పుడు." అని చెప్పి తిరిగి ప్రశ్నించితిని, "ఆమూఁడు నాలుగు ఘంటలైనతరువాత మృతదేహమును జూపించెదనని దీనెసురాయి ఒప్పుకున్నదా?

ఓగి—ఒప్పుకున్న ట్లేమియుఁ జెప్పలేదు. నేఁజెప్పిన మాటలమీఁద నామెయుఁ జెప్పక యూరకున్నది.

నేను—మీ యుపదేశప్రకార మామె చేయునో చేయదో అప్పుడు మీరు యోచింపలేదు.

ఓగి—మినెసురాయి నేఁ జెప్పినప్రకారము చేయు నని నే కున్నాను.

నేను—కాని యామె చేయలేదు?

ఓగి—తరువాత మనోమోహినియే యాభీషణకృత్యముచే

నేను—(మాటనడ్డగించి) తిరిగి మీయభిప్రాయమును జెప్పనారంభించుచున్నారు. నే నేమి ప్రశ్నించెదనో దానికే ప్రత్యుత్తరము చెప్పవలెను గాని మఱి యింక నొకమాట సెప్పుటకు మీ కధికారము లేదు. ఆసంగతి మీరు జ్ఞాపకముంచుకొనుఁడు. మనోమోహినికి మూఁడు నాలుగు ఘంటలైనతరువాతఁ గూడఁ దండ్రియొక్క మృతదేహము నామె చూడనియ్యలేదు.

ఓగి—లేదు మీరు నన్ను విచారణ చేసినట్లు కోర్టులో నెవరైన వైద్యునిఁ గూడ విచారణచేయుదురో లేదో సందేహము.

నేను—మిమ్మును ఇంతదూరము క్రాసు పరీక్ష చేయవలసి వచ్చినది.

ఓగి—మీరు పెద్దపెద్దవైద్యులను జూచి యుండవచ్చును.

నేను—ఓహో నిజము. మీకంటెఁ బెద్దవైద్యులను జూచి యున్నాను.

ఓగి—ఇంకను ఏమి క్రాసు చేసెదరో చేయుఁడు.

నేను—చాలఁ గ్రాసు చేయవలసియున్నది. ఆయన చెప్పిన జవాబులనుగూర్చి కొంచెము ఆలోచించుకొను చుంటిని. ఇంతలో నాయనను టెలిఫోనులో నెవ్వరో పిలిచినారు. ఆయన తనఆఫీసులోనికి వెళ్ళినాఁడు. నేను విచారించుకొనుచుఁ గూర్చుంటిని.

౨

డాక్టరు ఓగిల్విసాహేబుగారు తిరిగి వచ్చి కూర్చుండెను. నేను మరల క్రాసుపరీక్ష చేయ నారంభించితిని.

నేను—రాజేశ్వరరాయి పడుకొనిన గదిలోనే ఆ మంచము మీఁదనే మృతినొందినాఁడా?

ఓగి—ఔను.

నేను—వ్రిశేశ్వరరాయి చనిపోయినగది తాళమువేసి యున్న ఆగదిలో నా రాత్రి మిసెసురాయి పడుకొని యుండలేదా?

ఓగి—ఆసంగతి నేను చెప్పలేను.

నేను—మనోమోహిని తాళముతీసి కాదా గదిలో నున్న తండ్రి శవమును జూచినది?

ఓగి—ఔను.

నేను—ఆరాత్రి మిసెసురాయి మనోమోహినికిఁ గనఁబడలేదు

ఓగి—లేదు.

నేను—అటులైన నామె యెచ్చ టున్నది?

ఓగి—మనోమోహిని నా కాసంగతి యేమియుఁ జెప్పలేదు.

నేను—మిసెసురాయి కనఁబడక పోయినప్పుడు మనోమోహిని యామెకొఱకు వెదకినదా?

ఓగి—లేదు. ఆమె సరాసరి తనగదిలోనికి వెళ్ళి పడుకొన్నది.

నేను—వ్రిశేశ్వరరాయి చనిపోయినతరువాత నాయనభార్య వేఱొకగదియందు శయనించినది. కాదా?

ఓగి—అయిన నై యుండవచ్చును.

నేను—ఆసంగతినిగూర్చి మనోమోహిని మీ కేమియుఁ జెప్పలేదు. మీ రేమియును వినలేదు?

ఓగి—లేదు. వినలేదు.

నేను—మనోమోహిని తండ్రిమృతదేహముమీఁది పై కప్పుఁ దొలఁగించి చూచినప్పు డాశవము తండ్రిది కాదని తెలిసికొనినది. అంతేనా?

ఓగి—ఆసంగతి యామెయే నాకుఁ జెప్పుటకు వచ్చినది.

నేను—మిసెసురాయియును మి. కుక్కును ఇప్పు డీదేశమును విడిచి వెళ్ళవలె నని యోచన చేయుచున్నారు?

ఓగి—ఔను.

నేను—మిస్ మనోమోహిని అందు కిష్టపడినదా?

ఓగి—లేదు. ఆమెకుఁ గలకత్తా విడిచి వెళ్ళుట కిష్టములేదు.

నేను—ఎందుచేత?

ఓగి—ఆకారణ మామె స్పష్టముగ జెప్పలేదు కాని ఆమెతో మాటలాడిచూడఁగా మి. కుక్పై నామె కసహ్య మని తోఁచినది.

నేను—వ్రిశేశ్వరరాయిగారిచుట్టము లనేకులు కలకత్తాలో నున్నారు కాదా?

ఓగి—ఉన్నారుగాని వా రందఱును హిందువులు. ఈయన క్రిస్టియనులలోఁ గలిసినాఁడు. అందుచేత నీయన వారల నందఱను బూర్తిగ విసర్జించినాఁడు. క్రైస్తవులందును నాయన, కెవరును బంధువులు లేరు.

నేను—మనోమోహిని తనతండ్రిగారి హిందూబంధువుల నెవ్వరి నైన నెఱుంగునా?

ఓగి—ఎఱుఁగును.

నేను—మనోమోహిని వారలతో వెళ్ళకపోవుట కిది కారణము కావచ్చునా?

ఓగి—కావచ్చును?

నేను—వ్రజేశ్వరరాయి మి. కుక్ యొక్క సోదరిని వివాహము చేసుకొనినాఁడని చెప్పి వారింటనెన్న దాసుఁడై యున్నాఁడా?

ఓగి—ఈప్రశ్నల కన్నిటికిని నే నెట్లు జవాబు చెప్పఁ గలను?

నేను—మి. కుక్కు చూచుటకు నెటులనుండును?

ఓగి—ముఖముచూచినఁ గొంచెము మనుమానవు మనుష్యుని వలెనే యుండును.

నేను—చూచుటకుఁ బెద్దమనిషివలె నుండునా?

ఓగి—ఆ, వేషమును గీషమును జూచినయెడలఁ బెద్దమనిషి వలెనే గనఁబడును.

నేను—అతనినిగూర్చి సమాచారము మెటులున్నది?

ఓగి—అంతమర్యాదగా నున్నట్లు లేదు.

నేను—అతని యాకృతి చూచిన దుర్జనునివలెఁ గనఁబడునా?

ఓగి—నే నంత బాగుగఁ బరిక్షించి చూడలేదు.

నేను—వ్రజేశ్వరరాయి చనిపోయినతరువాత మిసెసురాయి మనోమోహినియెడల నెక్కువ విశేష ప్రేమఁ జూపించుటకు బ్రయత్నము చేయుచున్నదా?

ఓగి—ఔను.

నేను—మిస్ మనోమోహిని అందుకు సంతోషించు చున్నదా?

ఓగి—ఒకమాదిరిగా సంతోషించిన సంతోషించవచ్చును.

నేను—వ్రజేశ్వరరాయికి బండిగుఱ్ఱము లునవి కాదా?

ఓగి—ఉన్నవి.

నేను—ఇప్పటికిని ఉన్నవా?

ఓగి—ఉన్నవి.

నేను—వానికోచిమాను, సైసు, మొదలైన వారెచ్చట నున్నారు?

ఓగి—వ్రజేశ్వరరాయిగారియొక్క ఇంటిప్రదేశము చాలఁ బెద్దది. చుట్టును నాలుగువైపులను తోట యున్నది. ఇంక విశాల మైనస్థల మున్నది. ఆతోటలో నొక ప్రాంతమున గుఱ్ఱపు సాల యున్నది. అక్కడ కోచిమానున్నూ సయిసున్నూ కుటుంబముతో నుందురు. ఇంటిలో వారికే సంబంధమును లేదు.

నేను—ఇంటిలో నేగందరగోళ మైనను వారికిఁ దెలియుటకు వీలులేదు?

ఓగి—లేదు.

నే నింక నే ప్రశ్నను వేయకుండ డాక్టరు ఓగిల్వీసాహేబు యొద్ద సెలవుప్రార్థించితిని అంత నాయన ప్రశ్నించెను, 'నే నిప్పు డొక్కసంగతి మిమ్ము నడుగవచ్చునా? నేను, 'ఏ మడిగెదరు.'

ఓగి—మిస్ మనోమోహిని ఏమిచేసినది? మిసెసురాయి ఆమె [illegible] వ్యవహరించినది. ఈజరిగినసంగతులమధ్య [illegible] రహస్యము దాగి యున్నది?

[illegible] స్యమును గనుఁగొనుటకే నే నింతగా మిమ్ము [illegible] ంచితిని.

[illegible] వేసినప్రశ్నలను బట్టియు మీరు నాయెడలఁ [illegible] ను బట్టియు నామనస్సునందునానావిధకారముల

సందేహములుదయించుచున్నవి. ఈఘటనలయందే దైన భయానకగూఢదౌర్జన్య మున్నదని మీయనుమానమా?

నేను కొంచెము దొంతరమీఁద జవాబు చెప్పితిని, "అనుమాన మటుండనిండు. నేను చేసిన సిద్ధాంతప్రకారము జరగగలఘటన యేమో జరిగినది. నాసిద్ధాంతమును నేను తర్కయుక్తులతోఁ బ్రమాణము సేయఁగలను. కాని సమయ మింకను రాలేదు. మీదోషమువలన నీయాపద సంభవించినది. దానివలన నింకను ననిష్టములు జరుగఁ గలవు. నేనిప్పుడు మీయొద్ద కూర్చుని అనవసరముగఁ గాలహరణము సేయఁజాలను."

నేనటులఁ జెప్పి యతఁ డేప్రత్యుత్తరమును జెప్పకపూర్వమే యాస్థానమునుండి వెడలిపోతిని.

తృతీయపరిచ్ఛేదము

ఓగిల్విసాహెబుయొక్క వృత్తాంతము

రెండురోజులపిమ్మట నాస్నేహితుఁడగుడిటెక్టివు [illegible] పలోచనుఁడు మరల నన్ను జూడవచ్చెను. అత్యం[illegible] మున నే నాతని నొక్కసారిగా ననేకప్రశ్నలను [illegible]

ఆయన వినుఁగుఁ జెంది యిట్లుప్రత్యుత్తర మి[illegible] యాతుర పడవద్దు. ఒకసారిగా నన్నిప్రశ్నల [illegible] చెప్పఁగలను? నే నీరెండుదినములు నేమిచేసితి[illegible] నుంటినో యాసంగతు లన్నియు నొక్కటొక [illegible] సావధానముగా వినుఁడు.

నేను—మంచిది మీరు సత్వర[illegible]స్తవృత్తాంతమును జెప్పుడు. నాకు వినుట కాతురతగా నున్నది.

రాజీవ—మీయొద్దనుండి సెలవు పుచ్చుకొని నేను మాయింటికి వెళ్ళితిని. అక్కడనుండి ఈవేషము నంతయుఁ దీసివేసి యొకదరిద్రురాలివలెఁ జినిఁగిపోయినగుడ్డలఁ గట్టుకొని మారు వేషముతో మిసెసురాయి యింటికి వెళ్ళి కనఁబడితి.

నేను—మీ రెవ రని యామెకుఁ జెప్పుకొంటిరి? ఆమెయేమని మాటలాడెను?

రాజీ—ఆమె ఏమి చెప్పఁగలదు? నేను ఏదైన చాకిరీ చేసి బ్రతుకుటకు వచ్చితి నని చెప్పితిని. నాప్రార్థన నామె యంగీకరించినది. నన్ను నెలకుఁ గొంతజీతముక్రింద నామె నియమించినది. నేనును రెండుదినములు ప్రభుభక్తిని జూపించుచుఁ జాలఁ గష్టపడి పనిచేసి మెప్పు సంపాదించితిని. నేను చేసినపను లన్నియును మీకుఁ జెప్ప నావశ్యకము లేదు. మనవ్యవహారములో నావశ్యకమైనసంగతులను మాత్రమే చెప్పెదను.

నేను—మీ రెట్టులిష్టమో యట్టిమాటలనే జెప్పుడు మీ రెట్లు చెప్పినను నాకు సంతోషమే. కానిండు.

రాజీవ—మిసెసురాయి యొద్దకు నౌకరీస్వీకరించిన కొలఁది సేపటిలోనే నా కామెసంగతి బోధ పడినది. ఆమె దగ్గఱ నాకన్ని [illegible]ముగాఁ దిరుగుట యామె కయిష్టము ఇల్లు యెంత[illegible]గా నుండిన నామె కంత సంతుష్టి. పనిలేనిదే

పిలువనిదే యింటిలోపలకు నౌకర్లు చాకర్లను ప్రవేశించి తిరుగుట యామెకుఁ జాల నసహ్యము రాత్రి యామె యింట నన్యు లెవ్వరు నుండకుండుట యామెకోరిక వలెఁ గనఁబడుచున్నది. నిన్నసాయంకాలము ఆమెతోఁగూడ మఱియొక రమణి యుద్యానవనములో విహరించుచు నాకుఁ గనఁబడినది. ఆ స్త్రీ యేదియో రోగముతో బాధపడు చున్నట్లు నాకుఁ గనఁబడినది. ఆమె క్షయరోగముచే బాధ నొందు చున్నట్లు నాకుఁ దోచినది. మి. కుక్కుకును మిసెసురాయికిని నెట్టిసంబంధమో చెప్పఁజాలను. కాని వారిద్దఱును నిర్జనస్థలములోఁ గూర్చుని చాలవఱ కేమియో యాలోచనను చేసెదరు. అప్పు డప్పుడు మి. కుక్ ఇంటి నుండి బయటకు వెళ్ళును గాని చాల నాలస్యము సేయఁడు వెంటనే తిరిగి వచ్చును.

నేను—మిసెసురాయితో నుద్యానవనమునందు తిరిగినరమణి యెవ్వరో?

రాజీవ—ఆ సంగతి నేను స్పష్టముగాఁ జెప్పలేను. నేను మనోమోహిని నింతవఱకుఁ జూడలేదు.

నేను—ఇంటిలో నప్పుడు వైద్యము చేయుడాక్టరెవ్వరు?

రాజీవ—భవానీపురము నుండి చరణదాసుబాబు వచ్చుచు పోవు చున్నవాఁడు. ఆయనయే చికిత్స చేయు చున్నాఁడని తలంచెదను.

"చరణదాసుశ్రీమణిని నే నెఱుఁగుదును. నాతోఁ గలసి

కాలేజిలోఁ జదువుకొన్నాఁడు. రెండు మూఁడు సారులు పరీక్ష తప్పి డాక్టరు అయినాఁడు. ఆయనయిల్లు భవానీపురములో నున్నది. ఆయనతండ్రి డబ్బు గణించి యిచ్చినాఁడు, లక్ష్మీ పుత్రుఁడు. అందుచేత నాయనపేరు చాలఁ బ్రకాశత నొంది యున్నది. అప్పు డప్పుడు నాకుఁ గనఁబడుచు నుండును. ఒక్కసారి ఆయనను గలుసుకొని సమాచారముకనుఁగొందును.

ఈ యపరాధపరిశోధక స్నేహితునితోఁ జాలసేపు మాట లాడితిని. కాని యామాట లన్నియు నిఁక బొల్లిమాటలే. రహస్యపూర్ణమైన సంగతు లాయన కింకను తెలిసి యుండెను. కాని యప్పటిలో నాయన నాకుఁ జెప్పుట కిచ్ఛగింపలేదు.

ఆయన సెలవు దీసుకొని వెళ్లెను. నేను నాకార్యక్రమాదులను జక్కఁబెట్టుకొని చరణదాసుబాబుగా రింటికి వెళ్లితిని. ఆయన ఇంటియొద్ద లేఁడు. అందుచేత నాయనకొఱకునే నక్కడ కని పెట్టుకొని యుండవలసి వచ్చినది. ఒక అరఘుంటలో నాయన కంఠస్వర మాయనయింటిలో వినఁబడెను. తిరిగి వచ్చినాఁడని యనుకొంటిని. ఎవరికో ఔషధసేవనవిషయములు చెప్పు చున్నాఁడని తోచెను. నాకుఁ జాలఁ గుతూహలముగా నున్నది. నేను నాతనికొఱకు ఇటు నటు నాలుగుదిక్కులు చూచుచుఁ గొంచెము దగ్గి తుమ్మి కాలితోఁ జప్పుడు చేసి కిటికీయొద్దకు వెళ్లి చూచినాను ఎవరితోడనో చరణదాసు మాటలాడు చున్నట్లుండెను. నే ననుకున్నట్లే ఆయెను. మి. కుక్కుతో మాట లాడు చున్నాఁడు.

అప్పుడు నాకుఁ బూర్ణముగా నర్థమైనది. 'ఆలీపూరులో వజ్రేశ్వరరాయిగారింట్లో యెవరికో జబ్బుగా నున్నది. అందు కొఱకు మి. కుక్కు చరణదాసును వైద్యమునకుఁ దీసుకొని వెళ్ళి యుండవచ్చును. రోగ మనేకముగానే యుండవచ్చును. లేనియెడల మి. కుక్ ఇంటివఱకు వెంటరాఁడు. అంతేకాదు. చరణదాసుబాబు ఇంతతొందరపడి స్వంతముగానే ఔషధములు కలిపి యిచ్చ్యాఁడు. కంపౌండరు వచ్చువఱకు నిరీక్షింపు మని చెప్పెడివాఁడే. స్నేహితుఁడైన నపరాధపరిశోధకుఁడు చెప్పిన మాట నిజమే కావచ్చును. మిస్ మనోమోహినిగూడ వ్యాధి గ్రస్తురాలై యుండవచ్చును.' ఈవిధముగఁ దలపోయుచు నే ననుమానమును బొందితిని. పితృశోకముచే నెప్పుడును దల పోయుచు బెంగపెట్టుకొని యామందభాగ్యురా లీవిధముగాఁ దనశరీరమునకు రోగమును దెచ్చిపెట్టుకొని యుండవచ్చును. ఇందులో విచిత్ర మేమియును లేదు. కాని ఇంతత్వరలో నింత తీవ్రరోగము సంప్రాప్త మగు నని నా కెన్నఁడును దోఁచలేదు.

ఇదంతయును బాగుగనే యున్నది. సరేకాని వజ్రేశ్వర రాయిగారియింటిలో నెవరైన రోగగ్రస్తులైన నాకుఁ గబురు రావలెను గాని ఈచరణదాసు కెట్లు వచ్చినది? మిసెసురాయికి నావైద్యముమీఁద నమ్మకము లేదా? నేను వెనుక చేసినవైద్య ముతో నామె సంతుష్టి పడలేదా? వజ్రేశ్వరరాయిని బ్రతికించు టకు నే నెంతకష్టపడితిని. ఆయనకు భూమిమీఁద నీళ్ళు లేక ఆయన చనిపోయెను కాని నాచికిత్సలో నణుమాత్రము

లోపము లేదు. అట్టియెడ మిసెసురాయి నన్ను విడిచి చరణ దాసు నేలఁ జికిత్సకుఁ బిలువవలెను?

ఈవిధముగా నానాప్రకారములఁ జింతించుచుండగా మిత్రుఁడు చరణదాసు నే నున్నగదిలోనికి వచ్చెను. నన్నుఁ జూచినతోడనే ఇంకను ద్వారముయొద్దనే యుండి ఉచ్చైస్స్వరమున, 'అరే ఓగిల్బి ఎట్లాగున్నావురా? భాయి?'

నేను—బాగానే ఉన్నాను. నీ వెట్లాగున్నావో చెప్పు.

చరణ—నేనును బాగానే ఉన్నాను. ఎక్కడను దీరుబడి లేదు రాబాబు. అన్నము తినుటకును విశ్రాంతి తీసుకొనుటకును గూడ వీలులేకుండాగ నున్నది.

నేను—భేష్. ఇప్పుడేమి ఆలీపూరులో వజ్రేశ్వరరాయి యింటి యొద్దనుండి వచ్చియున్నా వనుకుంటాను.

చరణ—ఔను రా, నీ కెట్లు తెలిసినది?

నేను—నేను గిటికిటియొద్దకు వచ్చిచూచినాను నీవును మి. కుక్కును నిలువఁబడి మాట్లాడుచున్నారు.

చరణ—నీవు మి. కుక్కు నెఱుగుదువా?

నేను—ఎఱుగుదును. కొన్నిరోజులక్రింద వజ్రేశ్వరరాయికి జబ్బుచేసినప్పుడు మి. కుక్ నన్ను బిలుచుకొని వెళ్ళినాఁడు. ఆరోగముచేతనే వజ్రేశ్వరరాయి చనిపోయినాఁడు. నీ విప్పు డెవరికిఁ జికిత్స చేయుచున్నావో చెప్పుము.

చరణ—ఎందుకు? నీ వింతయాతురముతో నడుగుచున్న దెం దుకో ముందు చెప్పు.

నేను—నే నడుగుటకుఁ గారణ మున్నది. లేనియెడల యడ్గుదునా?

చరణ—నే నిప్పుడు మిస్ మనోమోహినికిఁ జికిత్సచేయుచున్నాను.

నేను—ఆమె కిప్పు డెటుల నున్నది?

చరణ—చాల నెక్కువగా నున్నది.

నేను—ఏమీ! అసంభవము! నేను వారమురోజులక్రిందట ఈడెనుగార్డెనులో విహరించుచుండగాఁ జూచినాను. అప్పుడు బాగుగాఁ గులాసాగా నున్నది.

చరణ—ఎన్నటికిని కాదు. నీ పొరపాటు. మిస్ మనోమోహిని కొన్ని మాసములనుండి రోగముతోఁ దీసుకొనుచున్నది. ఏమిటోయి! అటులఁ జెల్లనోయి చూచెద వేమిటి? నీయూహ యేమి?

నేను—అయిన జబ్బేమి? ఆమెకు మతిభ్రమ కలిగి పిచ్చి యెత్తినదా?

చరణ—పిచ్చిలేదు గిచ్చిలేదు. అదేమియుఁ గాదు. ఆమెకు మానసికరోగ మేమియుఁ గనఁబడలేదు. క్షయరోగము. ఆమె మహాబ్రతికిన వారమురోజులకంటె నెక్కువకాలము బ్రతుకదు.

నేను చరణదాసునిమాటలు విని నిర్ఘాంతపోయితిని. ఆయన నిజముచెప్పునుఁ గాని అబద్ధము చెప్పఁడు. అయిన నేను మనోమోహినిని స్వప్నమునందు చూచితినా? స్వప్నమునందు

ఈడెను గార్డెనులో మనోమోహినిని గలిసికొని మాటలాడితినా? కాదు కాదు. నేను చరణదాసుని మాటను నమ్మఁజాలను. మిస్ మనోమోహినియొక్క మెదడు చెడినది, యామె పిచ్చిదైన దని చెప్పినయెడల నేను ఆతనిమాట నొక్కింత నమ్మఁడివాఁడనే. కాని యామె యందు నేను పాండురోగముయొక్క చిహ్నము లేమాత్రమును జూడలేదు. ఇట్లు యోచించి ఈక్రిందివిధముగా నంటిని.

నేను—అరే భాయీ! నీ వేదో పొరపాటుపడినావు. నిశ్చయము. నీవు చికిత్సచేయునది మిస్ మనోమోహినికి నెన్నటికిని కాదు. నీవింక నెవరో మనిషికిఁ జికిత్స చేయుచున్నావు నీ వామెను మనోమోహిని యనుకున్నావు.

చరణదాసు ఆమాటలకు నవ్వి, 'నీ కేమైన, పిచ్చి యెత్తినదా యేమి? ఇప్పుడే అరఘంటక్రింద నేను బొరఁబడినా నని చెప్పుచున్నావు.

నేను—అటులైన నీవు రోగ మేదోతిన్నగాఁ గనుఁగొనలేదు. చికిత్స తప్పుచేయుచున్నావు. మిస్ మనోమోహిని ఏలాగుండునో చెప్పు చూచెదను.

చరణదాసు ఏమాత్రమును బొరపాటు లేకుండ వర్ణన చేసి చెప్పెను. ఆవర్ణన మనోమోహినియొక్క వర్ణన గాక మఱియెవ్వరిదని అనుటకు వీలు లేదు. నామనస్సులో నింక నేమియుఁ దోఁచలేదు. ఇఁక నేను స్థిమితముగాఁ గూర్చుండలేకపోతిని. కుర్చీమీఁదనుండి లేచి గదిలోఁ బిచ్చివానివలె

నిటు నటుఁ దిరుగుట కారంభించితిని. కొంతసేపటి తరు
వాత "మిత్రుఁడా, నేను పిచ్చివానివలె బ్రలాపించుచున్నా
నని నీ వనుకొనవచ్చును గాని యట్లు కాదు. నేను చెప్పి
నది సత్యము. నీవు మందు ఇచ్చునామె యెన్నఁటికిని మనో
మోహిని కాదు. నీ వింక నెక్కడో చికిత్స చేయుచున్న
మనిషియొక్క వర్ణన చేసితివి. ఆమెయొక్కయు మనోమో
హినియొక్కయు నాకారప్రకారము లొక్కటిగా నున్నది.
అందుచేత నొకవేళ పట్టణములో నెక్కడైన మనోమో
హినియొక్క అప్పచెల్లెండ్రవంటి బంధుత్వము గాని మేనత్త
మేనమామబిడ్డల బంధుత్వముగాని యున్నవా రెవరైన
నున్నా రేమో. అట్టివారికిఁ బోలిక లుండి యుండవచ్చును.
నీ వట్టివారికిఁ జికిత్స చేయుచుండి యుండవచ్చును.
లేనియెడల నింతవిశేషమైన రోగము మనోమోహిని కింత
త్వరలో నెట్లు రాఁగలదు. నాకేమియును నమ్మకములేదు.

చరణ—నీమాటలు నా కాశ్చర్యమును గలిగించుచున్నవి. ఆమె
మనోమోహిని యని తల్లి మిసెసురాయియే చెప్పినది. ఆమె
కొన్ని మాసములనుండి జబ్బుగా నున్నదని కూడ నామె
చెప్పినది.

నేను—ఆమె తల్లియా? సవతితల్లి అని చెప్పెను.

చరణ—ఓ—ఆసంగతి నాకుఁ దెలియదు. సవతితల్లియే
కాఁబోలును. అందులో నేమున్నది. నీవు ఇంతకుముందు
ఆయింటిలో జికిత్స చేసితివని నాకుఁ దెలియదు. ఇప్పుడు

జబ్బు కొంచెము హెచ్చుగా నున్నది. సలహాపుచ్చుకొనుట
కింకొక డాక్టరుకూడ గావలయు నని నేను నిన్నటే ప్రస్తావన
చేసితిని. రేపు ఉదయము మిస్ మనోమోహినినిఁ జూడ
వెళ్ళునప్పుడు మిసెసురాయిగారు నిన్ను బిలిచిన బాగుండు
నని చెప్పినది. నీ కిష్టమేనా? నిన్ను బిలువ నంపినయెడల
వచ్చెదవా? నీవు వచ్చినయెడల నేఁ జెప్పినమాటలు నిజమో
కాదో స్వయముగాఁ జూడఁ గలవు. నేను రోగము తిన్న
గానే కనుఁగొన్నాను చికిత్సను సరిగానే చేయుచున్నాను.
ఏది యెట్లున్నను నీవు వచ్చినయెడల నన్ని సందేహములును
దీరఁగలవు.

నేను—నేను స్వయముగాఁ జూచినఁగాని నాకు నమ్మకము
కుదురదు. నేను జూచునంతవఱకు నాకు నమ్మకము లేదు.

ఈమాటలు పలికి చరణదాసు నొద్ద సెలవు పుచ్చుకొని
ఇంటికి వెడలిపోతిని. కాని యారాత్రి యంతయును నాకు నిద్ర
పట్టలేదు. మిస్ మనోమోహినియొక్క యవస్థను గూర్చి చిం
తించుచుఁ జింతిలుచు రాత్రియంతయుఁ గడపితిని తెల్లవారెను.

౨

తెల్లవారగనే పక్కమీఁదనుండి లేచి ముఖము కడుగుకొని
బయటకువచ్చితిని అప్పటికప్పుడే నాయపరాధశోధక బంధువుఁగు-
రాజీవలోచనుఁడు-వచ్చి నాకొఱకుఁ గనిపెట్టుకొని యుండెను.
కుశలప్రశ్నలైనతరువాత నేనాతనిని 'ఆలీపూరు కబుర్లే
మని యడిగితిని

రాజీవ—'మిసెసురాయికి ఒక దాసీమనిషి నౌకరున్నది. సి. దానితో మాటలాడితిని. అది బయటకు ఏమాటయు జెప్పుట కిష్టమున్నట్లు గనఁబడలేదు. 'నాకెందుకు ఆసంగతియంతాఁ అయ్యా అది యంతయు, పెద్దవారి యింటి సంగతి. మాకెందుకు బాబు. చిట్టచివరకు మాకే యాపద వచ్చును. గొప్పయింటివారిసంగతి గొప్పది. మాకెందుకు బాబు?' అని మాట దాటవేసినది. అంతట నేను దాని చేతిలో నొక్కసారిగాఁ బదిరూపాయలనోటు తీసి పెట్టితిని. అంతట నది సంతోషించి యిటుపిమ్మట గొప్పయింటివారి వృత్తాంతము చెప్పుట కేమియు నాటంకము చెప్పలేదు. అది ఇట్లు చెప్పెను, 'మిసెసురాయి నన్ను రాత్రి ఇంటినుండి వెడలిపొమ్మని చెప్పెను. రాత్రియింటియం దెవ్వరు నుండకుండ నుండుటయే యామె యభీష్టము. కాని వ్రజేశ్వరరాయి ఇంకను జీవించి యుండఁగనే యనఁగా నింకను రెండు మూఁడు రోజులకుఁ జనిపోవు ననఁగా రాత్రిప్రొద్దుపోయి నందున నే నింటికిఁ బోలేక క్రిందగదులలో నొకదాని యందు దాగుకొని యున్నాను అట్లు దాగుకొనిన నొకటి రెండు రోజులు ఏవో పిశాచములు మూల్గినట్లు చప్పుడు వినఁబడినది. నేను చాల భయపడినాను.'

నేను—వ్రజేశ్వరరాయి చనిపోవక పూర్వము వినఁబడినదా మూలుగు? లేక చనిపోయినతర్వాత వినఁబడినదా?

రాజీవ—వ్రజేశ్వరరాయి చనిపోక పూర్వము ఒకటి రెండు

జులను తరువాత నొకరోజును ఈమూలుగు వినఁబడిన దట. ఈమూలుగు విని యాదాసి దయ్యములని భయపడి యప్పటినుండియు నెప్పుడు రాత్రులాయింటియందు పడుకొనుట మానివేసిన దట.

నేను—అయిన నేమందువు! మిస్ మనోమోహిని చెప్పినమాటలతో నీదాసిమాటలు కలిసిన వనియా మీయభిప్రాయము?

రాజీవ—డాక్టరూ డాక్టరు! ఊరికే చేయి చూచి మం దిచ్చుట యనుకొంటివా? అన్ని విషయములను గొంచెము విచారించి చూడవలెను.

నేను—మిస్ మనోమోహిని ఒడలియందు జబ్బుగా నున్నమాట వాస్తవమేనా?

రాజీవ—ఆహా వాస్తవము.

నేను—ఈకొద్దిరోజులలోనే ఇంత పెద్దజబ్బు ఆమెశరీరములో నెట్లు ప్రవేశించినది? నాకేమియు నర్థము కాలేదు.

రాజీవ—నన్నేమిచేయు మనియెదవు. రోగము ఎప్పుడు వచ్చునో ఎట్లు వచ్చునో ఎట్లు పెరుఁగునో ఆసంగతి నీవు చెప్పఁగలవు. నాకది యంతయుఁ దెలియదు. మిస్ మనోమోహిని చాలబీకరమైయున్నది. అందుకు సందేహము లేదు.

నేను—దాని కింక నేమైనసమాచారము చెప్పినదా?

రాజీవ—అది యొకనాఁడు మి. కుక్ తో దయ్యములమూల్గు మాట యెత్తినదట. వాఁడు చాల మండిపడి తిట్టి కొట్ట వచ్చినాఁడట. అంతటినుండి మరి యెన్నఁడును ఆప్రస్తావన

సేయుట కది సాహసము సేయలేదు. ఆ రోసికి మిస్ మనో మోహిని యెడలఁ జాలప్రేమ అందుచేత నామె జబ్బుగా నున్న దని యది కడు విచారముగా నున్నది.

తరువాత రెండు మూఁడు మాటలాడి యాయపరాధపరిశోధకమిత్రుఁడు సెలవు పుచ్చుకొని వెడలిపోయెను. నేనపార చింతాసాగరమున నిమగ్నుఁడనై యుంటిని.

3

నా కంతయు స్వప్నమువలె నుండెను స్వప్నములో మాటలాడుచున్నట్లుండెను. స్వప్నములోఁ దిరుగుచున్నట్లుండెను. స్వప్నములోనే యన్ని పనులు సేయుచున్నట్లుండెను. ఏ రెండు సంగతులును గలియుచుండుట లేదు. ఒకదానికొకటి సంబంధము లేదు. నే నానాఁడు ఈడెనుగార్డెనులో మిస్ మనోమోహినిఁ గలిసికొని మాటలాడినప్పుడామె జబ్బుగా నున్నదియో లేదో నేను చెప్పలేకుండ నున్నాను.

చరణదాసు బాబు ఆమెకు చికిత్స సేయుచున్నాఁడు. తీవ్ర రోగ మని చెప్పుచున్నాఁడు. ఒకవేళ నా కాగిచేసిన మిస్ మనోమోహిని తానేమో. అయిన నా కారవ్రాతయులు వరుగా దాసు వర్ణించినాఁడు అవి అన్నియుఁ గూడ మిస్ మనోమోహిని యొక్క ఆకారప్రకారములతో సరిపోయియున్నవే. ఇదియెట్లు సంభవము? కొద్దిదినముల క్రిందటనామె సూర్యుఁడుగాని శరీరమునందుగాని కంఠస్వరమందుగాని ఇంతకఠోరరోగసూచ నకేమియుఁ గనఁబడలేదే!

స్నేహితుఁడు నాస్నేహితుఁడు, అపరాధపరిశోధకుఁడు, దాసి యొద్దనుండి వ్రజేశ్వరరాయి చనిపోయినప్పుడు రాత్రి మూల్గు విన్నట్లు చెప్పినదని చెప్పుచున్నాఁడు. ఈసంగతి నాడు మిస్ మనోమోహిని చెప్పిన మాటలతో గలియుచున్నది. అందుచే నా సందేహాముకను బెరుగుచున్నది. కాని యొక్క విషయము మాత్రమింకు స్పష్టపడి నాకు చాల సంకటము కలిగించుచున్నది. మిస్ మనోమోహిని తండ్రి చనిపోయిన మఱునాఁడు నాయొద్దకు వచ్చి చెప్పిన సంగతియంతయు ఆమెయొక్క వికృతమగు స్వప్నము గావించిన కల్పనయని నేను త్రోసివుచ్చితిని. ఈఆక్షేపణ నా నెత్తిమీఁద పడినది.

నేను నిశ్చయము చేసుకున్నది సత్యము కావచ్చును. కాని ఈజరిగిన సంగతులన్నియు లేవని చెప్పుటకు వీలులేకున్నది. ఎట్లు చెప్పుటకును తోచకున్నది. ఒకవేళ ఇటువంటి ఘటనలు జరుగుటవలననే నామె మనస్సునందు భీతియుత్పన్నమై యామె మస్తిష్కమునందు వికారభావమును బుట్టించి యుండవచ్చును. ఆవికారభావమును జూచి నే భ్రాంతిఁబడినాను. నాదిమూలమున నీరహస్యము మరియు నిగూఢమై పోయినది. ఏమైన నేమి? ఆమె మాటలయందు నా కాసంగతులన్నియుఁ జెప్పినపుడు నామె మాటలను విశ్వసించక ఒక్కసారిగాఁ ద్రోసివుచ్చుట నాకుఁ బాడిగాదు.

ఆవిధముగా మనోమోహినిగూర్చి నేను తర్కించుచు తర్కించుచు మతిపోయినవాఁడనగుచుంటిని. నే నెంతవఱకు

బ్రిద్దలు గొట్టుకున్నను నొకసిద్ధాంతము చేసుకొనలేకపోతి సమస్తఘటనలును ఒకదాని కొకటి కుదరకున్నవి. దేనిపాంత నదిగానే పోవుచున్నవి. ఒకదాని కొకటి సంబంధము లేదు అంతయు నంధకారములోఁ గొట్టుకొను చున్నట్లున్నది. అంతయు నొక్కభయానకమైన యింద్రజాలమువలెఁ గన్పడు చున్నది. నేను పిచ్చియెత్తినవానివలె గృహమధ్యమున నటు నిటుఁ దిరుగ నారంభించితిని.

మఱునాఁడు చరణదాసుని మరలఁ గలుసుకొన్నాను 'ఏమోయి! రాయిగారింటి కబు ర్లేమిటి?'

చరణ — అన్యాయము-చాల నన్యాయము! నేఁ జెప్పినట్లు జరిగినది. ఆమాట అటుండనిమ్ము-నీతో నాలోచనసేయుటకు నిన్ను బిలిపించుటకు నేను బ్రస్తావన చేసితిని.

నేను—చేసిన నేమన్నది?

చరణ—ముట్టమొదట నెవరైన నింక నొకవైద్యుని సలహా కానవలె నని చెప్పినపుడామె సమ్మతించినది. కాని నీపేరు చెప్పినపుడామె యిష్టపడలేదు. మాట లన్నియును నాకు జ్ఞాపకము లేవు. వాని నన్నిటిని నీకుఁ జెప్పిన లాభము లేదు. మిసెసురాయికి నీచికిత్సమీఁద నంత యభిమానము లేదు. ఏమైనప్పటికిని, ఒకవేళ మఱియొక వైద్యుని సలహా తప్పక కావలసిన దని నేను జెప్పనెడల మెడికల్ కాలేజినుండి యెవరైన నింగ్లీషుడాక్టరుతో సంప్రతించు టుచితమని యామె చెప్పెను. నే నామె యుద్దేశమును గనిపెట్టి మరల నీసంగతి

ప్రస్తావించలేదు.

ేను—అటులైన మిస్ మనోమోహినియొక్క యవస్థ చాల నన్యాయముగా నున్నదా?

రణ—ఆహా! ఉన్నది. ఆమె యెంతకాలమో బ్రతుకదు.

ేను—నీవీరోజు తిరిగి యామెను జూడఁబోయెదవా?

రణ—చూడఁబోయెదను.

ేను—మెడికల్ కాలేజినుండి యాడాక్టరెప్పుడు వచ్చును?

రణ—రేపు ఉదయమున నాయన రాఁగలఁడు.

ేను—ఆయన యేమని చెప్పునో నాకెట్లు తెలియును?

రణ—నేను వచ్చి నీకుఁ జెప్పి పోయెదను.

ేను—నీవు రాఁగలవో లేదో, ఒకవేళ వచ్చిన నెప్పుడు వచ్చెదవో, నివు వచ్చినప్పుడు నే నింటియందుందునో ఉండనో, నా కాకబు రెట్లు తెలియఁగలదు?

రణ—అటులైన నేను నీకుఁ జీటి వ్రాసి పంపించెదను.

ేను— భేష్, అది మంచిది.

ఈవిధముగా మేము మాటలాడుకొంటిమి. పిమ్మట నే ంటికి వచ్చితిని. ఆరాత్రియును నాకు నిద్రపట్టలేదు. నానా ప్రకారముల నామనోభావములు కుమ్ములాడెను.

తెల్లవారినది. నేను చాయ త్రాగుచున్నాను. అసమయమున నొక్క యపరిచితమనుజుఁడు వచ్చి నాయెదుటఁ గూర్చుండెను. ఎవరో రోగమునకుఁ జికిత్స నొందుటకు వచ్చినాఁ డని

మొదట తలంచితిని. కాని వాని యాకారప్రకారము రోగపీడితునివలెఁ గనఁబడలేదు.

వాఁడు—మీరు నన్నెఱుఁగరు. నేను మిమ్ము నెఱుఁగను. నేను మీయొద్దకు వైద్యమునకు రాలేదు!

నేను—ఆసంగతి నేను కొద్దిగా గ్రహించినాను. తమ రెవరో యెందుకు వచ్చితిరో సెలవిండు.

వాఁడు—నా పేరు మూలారుఁడు. తమరు వ్రజేశ్వరరాయిగారి యింటిలో నెవరికో వైద్యము చేసినట్లు నేను విన్నాను. ఆ యింటిలో మీరు మి. కుక్ అను పేరువాని నెవరినైనఁ జూచితిరేమో నాకుఁ దెలియఁ జెప్పఁ గోరుచున్నాను. మి. కుక్కుకు ఆ పేరుగాక మఱియొక పేరేదైన నున్న దేమో మీకుఁ దెలిసినయెడలఁ జెప్పఁ గోరుచున్నాను. వానిని మి. డిక్సిల్లా యను పేరుతో నెవరైనఁ బిలిచెదరా?

నేను—నేను మి. కుక్కుయొక్క సోదరిపెనిమిటికి చికిత్స సేయ నరిగి యుంటిని. కాని ఆసంగతులన్నియును మీ కెందుకు?

మూలారుఁడు—దాని కంతయుఁ జాలఁ గథ యున్నది.

నేను—నా కిప్పుడే పనియు లేదు. ఊరకే యున్నాను. ఆసంగతి యంతయును వినుటకుఁ దగిన యవకాశ మున్నది. మీరు చెప్పు యుదంత మంతయు వినుటకు నాకుఁ జాలఁ గుతూహల మగుచున్నది.

ఆయనయుఁ దనవృత్తాంతము నంతయుఁ జెప్పుటకు సిద్ధముగానున్నాఁడు. నాకుఁ దగిన సావకాశ మున్నదో లేదో తెలిసికొనుట కెదురుచూచుచున్నాఁడు.

౪

మి. మూలారుఁడు—నా కథయంతయుఁ జాల నున్నది. గానియుఁ దటితో మి. కుక్కుతో సంబంధము లేదు. అయినను మొదటి నుండియు నా కథను జెప్పుచున్నందుకు నన్ను క్షమింతు రని నమ్ముచున్నాను.

ఆలీపూరు నా జన్మస్థానము. నేను పదునెనిమి దేండ్ల ప్రాయమప్పుడు ఇల్లు విడిచి వెడలిపోయినాను. గొప్పవాణిజ్యము చేసి డబ్బు సంపాదించవలెనని నా యాశ. కాని పెట్టుబడికిఁ జేతిలో డబ్బు లేదు. దొరకిన డబ్బు చేతిలో నిలిచెడిది కాదు. అందుచేత నే కార్యమును బట్టుపట్టి చేయలేకపోతిని. నా కిప్పు డే యవస్థయో యప్పుడును అదియే అవస్థ. అప్పుడును ప్రతి దినమును డబ్బు సంపాదించెడివాఁడను. ఏదినము సంపాదించిన దానిని ఆదినమే ఖర్చుపెట్టెడివాఁడను. ఇప్పుడును ఏదినము సంపాదించిన దాదినముననే ఖర్చు. నేను మొట్టమొదట పునహా పట్టణము వెళ్ళినాను. ఆకాలములోఁ గష్టపడి పనిచేసి డబ్బు సంపాదించుటకు నవకాశములు బాగుగ నుండెడివి. కష్టపడిన యెడల డబ్బు పెట్టుబడి యంత యావశ్యకము లేదు. నాకుఁ బ్రియమైనవృత్తి వాణిజ్యము. అందువలన నేను గొలఁది దినములలోనే డబ్బు సంపాదింపఁ గల్గితిని. అంతట నా తల్లిదండ్రులను జూడవలెనన్న బుద్ధి పుట్టినది. కాని నా కింటికి వచ్చుటకు వీలు కలుగలేదు. ఇంటికి పత్రములుమాత్రము వ్రాయుచుండెడి వాఁడను. డబ్బుకూడఁ బంపించుచుండెడివాఁడను కొన్నాళ్ళకు

నాతల్లి చనిపోయినది. ఆమె చనిపోయి యిప్పటికి అయిదుసంవత్సరము లైనది. తండ్రియు ముసలివాఁ డైనాఁడు. డబ్బు సంపాదించుకొనుటకుఁ బూర్తిగ నసమర్థుఁ డైనాఁడు. అంతేగాక చదువను వ్రాయను గూడ నాయన కేమియుఁ దెలియవు. అందుచేత నాకుఁ నా కేమియును క్షేమసమాచారములు దెలియపఱచెడివాఁడు కాఁడు. నేను మాత్రము క్రమముగా డబ్బు పంపించెడివాఁడను. కాని యాడబ్బు ఆయన కందెడిదో లేదో కూడ నాకుఁ దెలియదు.

ఈమధ్యకాలములో నేను వివాహ మాడినాను. నా కొక కుమారుఁడు కూడఁ బుట్టెను. కాని రెండువత్సరములు పెరిఁగి వాఁడు చనిపోయెను. పుత్రశోకముచేత శరీర మనారోగ్యమును బొంది నాభార్యయుఁ జనిపోయెను. ఎంతయో సంసారసుఖమును ఉత్సాహమును అనుభవించవలె నని వివాహము చేసుకొంటిని. కాని నాభార్యయుఁ బుత్రుఁడును గతించినందున నాయుత్సాహ మంతయు జీర్ణ మయ్యెను. జీవనముయొక్క సుఖమును శాంతమును అంతర్హిత మయ్యెను. ఇందుచేత డబ్బుసంపాదించవలె ననునాసక్తియు క్షీణించి పోయెను. అంటికిఁ దిరిగి రావలె నని నాకు బుద్ధి పుట్టెను.

"నే నీదేశమునకుఁ దిరిగి వచ్చి అయిదువారము లైనది. నేను చిన్నతనమున నిల్లువెడలి పోయినప్పటికిని నిప్పటికిని బట్టణ మెంతయో మాఱిపోయినది. ఏమాత్రమును ఆనవాలు పట్టుటకు వీలులేకున్నది. పూర్వము చిన్నచిన్నయిండ్లు పెద్దపెద్దభవ

నము లైపోయినవి. నాకును నొక చిన్నయిల్లుండెను. పదునెనిమిది యేండ్లవయస్సున నే నిల్లు వదలిపెట్టి వెళ్ళితిని. అప్పుడు నే నెఱిఁగి యున్న బాలబాలిక లందఱును పెద్దవాండ్రయినారు. అప్పుడు పెద్దవాళ్ళుగా నున్న వారిలోఁ జాలమంది ఈలోకము విడిచి వెళ్ళినారు. ముప్పది సంవత్సరము లైనది. దేశముయొక్క స్వరూపమంతయును మాఱిపోయినది. నాకంటికి కంతయుఁ గేవలము నూతనముగా నున్నది. ఇదివఱ కెన్నఁడును జూడనటుల నున్నది. నాయిల్లు కనుఁగొనుటయే చాలఁగష్టమైనది. ఆయింట్లో నెవ్వరును లేరు. నాతండ్రి యేమైనాఁడో తెలియదు. చాల వెదకితిని. వాకబు చేసితిని. చచ్చిపోయినాఁడని చెప్పిన నమ్మకపోవుటకు సామాన్యముగఁ గారణ ముండనవసరము లేదు. కాని యొకవారము రోజులక్రిందట నెక్కడికో వెళ్లినాఁడని తెలియ వచ్చినది. ఆమాటవినిన నాకుఁజాలఁ గష్టముగా నుండెను. నేను వచ్చుటకు ముందొక్క వారమురోజులలోఁ గనఁబడకుండఁ బోయెనే, నేను కండ్లతో నైనఁ జూడలేక పోతినే యని దుఃఖించితిని.

"చుట్టుపక్కల హంసాయీలను విచారించితిని. వారు చెప్పిన మాటలవల్ల జూను ౨౧ వ తారీఖున మి. డిసిల్వాయను నొకఁడు మాతండ్రిని వెంటఁబెట్టుకొని వెళ్ళినట్లుగా స్థిరపఱచుకొంటిని.

"ఈడిసిల్వా యనువాఁడు అలీపూరు వచ్చి మాయింటిదగ్గఱ నొకచిన్నయిల్లు అద్దెకుఁ దీసుకొని కొన్నిదినము లుండె నట

అప్పుడు మాతండ్రిగారు, బ్రతిదినమును మాట లాడుచుండెడివాఁడట. మాతండ్రి చాలఁ బేదవాఁడని హాంసాయిూ లందఱును దమతోఁ గలిసి మెలిసి తిరుగ నిచ్చెడివారు కారు. అట్లు తిరుగ నిచ్చినయెడల నెప్పుడైనఁ దమ నేమైన ధనసహాయము గోరు నేమో యని వారిభయము. ఆయన పూర్వ బంధువు లందఱును నాయనతో సంబంధము చాలరోజులక్రిందనే వదలుకున్నారు. మాతండ్రికి రోజులు గడచుట చాలఁ గష్టమైనది. నే నప్పు డప్పుడు పంపించినడబ్బుతోడను వాని యొద్ద పూర్వసంచిత మేమైన నున్న నద్దానితోడను నాయన జీవనకాలక్షేపము చేయుచుండెను.

"మి. డిసిల్వా ఈసంగతులన్నియుఁ జుట్టుపక్కలవారివలన దెలిసికొన్నాఁడు. అతఁడు తనస్వకార్యనిర్వహణార్థము మాతండ్రితో సహవాసము చేసినాఁడని తోఁచుచున్నది. మాతండ్రియుఁ దనమరణవృత్తాంతముగూర్చి యాయనతోఁ జెప్పి యుండవచ్చును. నేను పదునెనిమిదియేండ్లవయస్సున గృహత్యాగము చేసితి ననియుఁ దిరిగివచ్చుట సంభవ మనియుఁ గూడఁ జెప్పి యుండవచ్చును. మి. డిసిల్వా అప్పు డప్పుడు మాతండ్రికి ధనసహాయముకూడఁ జేసి యుండవచ్చును. అందువలన నాయన మాతండ్రియెడలఁ గృపాపరతంత్రుఁడై యాతని జీవనభార మంతయు వహించి నాఁడని యనుకొంటి మని హాంసాయిూ లందఱును జెప్పిరి.

తండ్రి చాలవృద్ధుఁడై నప్పటికిని, యాయనకు జీవనభార

కుఁదగినధనసహాయము లేకపోయినను, ప్రాణత్యాగముచేయవలె నని కోరుస్థితియందు మాతండ్రియుండలేదు) ఈజగత్తులో నెంత రిద్రుఁడైనను శరీరముపైఁ గాంక్ష విడిచి చచ్చిపోవలె నని సామాన్యముగా నెవ్వరును గోరరుకదా. ఆయనకూడ నట్టి వాఁడే గాని యంతకంటె జీవనవిముఖత్వమును బొందినవాఁడు గాఁడు.

తండ్రియొక్క సమ్మతిమీఁదనే యాయనను మి. డిసిల్వా తీసికొనిపోయెను. కాని యెక్కడకు వెళ్ళెనో యిప్పు డెక్కడ నుండెనో యెవ్వరును జెప్పలేకపోయిరి. హాంసాయిూలలో నెవ్వరును దెలిసికొని యుండుట కౌత్సుక్యమును జూపించలేదు. నేను అలీపూరులో నాయనసమాచారమునుగనుఁగొనుటకు మార్గము తెలియఁగలేక యేవిధముగనైనను ఆయన నన్వేషించి పట్టుకొనవలె నని ప్రతిజ్ఞ గైకొంటిని.

"నేను దిరిగి కలకత్తాకు వచ్చితిని. ఇక్కడ నొక అపరాధపరిశోధకుని పట్టుకొని నియమించితిని. నాతండ్రి యెక్కడ నున్నాఁడో వెదకి నాకుఁ దెల్పుభార మాతనిపై నిడితిని. ఆయన నాతండ్రినిగూర్చి నన్ననేకప్రశ్నలు వేసెను. వాని కన్నిటికిని జవాబు చెప్పనాకుఁ దెలియక పోయెను. జూను ౨౧ వ తారీఖున సాయంసమయమున మానాయన యింటినుండి వెడలిపోయెను నని మాత్రము నేను చెప్పఁ గలిగితిని.

ఆయన చాలదూరము వెదకి నాకొక్కదినమునఁ గనఁబడి మి. డిసిల్వాను గనుఁగొంటి నని చెప్పెను. వాఁడు అలీపూరులో

రాయిగారి యింటిలో నున్నాఁడని జాడ చెప్పెను.

నేను—ఏరాయిగారి యింట్లో? వ్రిజేశ్వరరాయిగారి యింట్లోనా?

మూలారుఁడు—ఔను. అక్కడనే ఎక్కడనైన నేమి. నేను నియమించిన గూఢచారి ఇంతవఱకే యన్వేషణసేసి నాకుఁ జెప్పి ఇంక నొకగొప్ప యపరాధవిచారణ పనిమీఁద లక్నో పట్టణము వెళ్ళినాఁడు కాని నాచిత్త మాతురపడుచున్నది. ఆయన చెప్పిన దానితోఁ దృప్తిపడ యుండలేదు. నేను రాయిగారి యింటికి వెళ్ళి మి. డిసిల్వాను జూచి ఈసంగతి కనుఁగొందు మనుకున్నాను. గతసోమవారము నేను వ్రిజేశ్వరరాయిగారి యింటికి వెళ్ళితిని. అక్కడ విచారింపగా మి. డిసిల్వా యనువాఁడు అక్కడ నున్నట్లు తెలియరాలేదు, అంతట గూఢచారి అబద్ధము చెప్పి నన్ను మోసపుచ్చెనో లేక తానే భ్రమపడునో యని విశర్కించితిని. నే నాయింటియందు మి. కుక్కును జూచితిని. ఆయనతో నీసంగతి ముచ్చటించగా నాయనకు గోపము వచ్చెను. మే మిద్దఱమును గొంచెము జగడ మాడుకుంటిమి. పిమ్మట నేను పొరపడితి నని చెప్పి క్షమాపణ వేడుకొంటిని. అక్కడనుండి సెలవుపుచ్చుకొని వచ్చితిని. అంతటితో నాప్రయత్నము సాంతమైన దని యనుకొంటిని. అపరాధపరిశోధకుఁడు రానియెడల సేపనియుఁ గా దని నిరాశ నొందియుంటిని."

నేను—అటులైన నిక్కడ కెందుకు వచ్చి మొట్టమొదటే నన్ను మి. కుక్కునుగూర్చి యడిగితి రేమి?

మూలారుఁడు కారణ మేమియుఁ జెప్పలేకపోయెను. నా

వైపు విస్మితవదనములతోఁ జూచెను. ఏమి ప్రత్యుత్తర మిత్తునా యని యోచించుకొనుచుండెను. క్షణకాల మావిధముగఁ జింతించి ఇట్లు పలికెను, 'నేను రాయిమహాశయుని యింటినుండి తిరిగి వెళ్ళి ఈసంగతి యంతయు నా అపరాధశోధకునకుఁ బెద్ద ఉత్తరము వ్రాసి పోస్టులో వేసితిని. దానికంతకును ఆయన ప్రత్యుత్తరము వ్రాసెను.

గూఢచారి యుత్తరము.

"మీరు రాయమహాశయుని యింటికి వెళ్ళి మనకార్యము చెడఁగొట్టినారు. మీతండ్రినిఁ గూర్చియు మి. డిసిల్వానుగూర్చియు నన్వేషించుభారము నాపైనవేసి యూరకుండక దబ్బు ఖర్చుపెట్టుచుండిరి. అట్టియెడ నాపైన సంపూర్ణవిశ్వాస ముంచుట యుచితము. మీ రీవిధముగఁ దొందరపడిన యెడల సమస్త కార్యమును విఫలమై పోవును. నేను కలకత్తాకుఁ దిరిగి వచ్చునంతవఱకును మీ రిటువంటి అనుచితమైన కార్యములఁ జేయవద్దు. ఏలయన మీ కీరహస్యపరిశోధనవిషయము తెలియదు. మీ రిట్లు స్వతంత్రముగఁ బనిచేసినయెడల మాటిమాటికి యనేకభ్రమప్రమాదములు సంఘటిల్లును. అందువలన మీకు నష్టము కలుగును, ఇష్టసిద్ధి గానేరదు. ఇప్పటికే మీరు రాయమహాశయుని యింటికి వెళ్ళినందువలన నెంతదూరము కార్యనష్టము చేసియుంటిరో మీరు గ్రహించి యుండరు. నేను పొరపాటు పడినా నని మీరు వ్రాయుచున్నారు. నేను జెప్పినది నిశ్చయ మని నేను కలకత్తా [illegible]నతరువాత మీకు రుజువు

చేసెదను. అందొక్క యుత్తరముకూడ సంబద్ధము గానేరదు. మి. కుక్ యే మి. డిసిల్వా. ఆమాటనుగూర్చి నాకేమాత్రమును సందేహము లేదు. అందుకు నిదర్శనము లంకను జాలన దున నే నప్పు డేమియుం జేయలేకపోయితిని. మీ రాతుర పడవద్దు. నేను స్వంతముగనే వచ్చి మీతండ్రిని వెదకి పట్టి యిచ్చెదను.

మీచే నియోగింపబడిన గూఢచారి.

ఉత్తరము నంతను జదివి మి. మూలారుం డిట్లు చెప్పెను, "అపరాధపరిశోధకుఁడు రేపు రాఁగలఁడు. కాని నాకు [illegible] జిక్క లేదు. నేను ఆయనసహాయము లేకుండ నెందుకుం గొంత యన్వేషణ చేయుం జాలను? ఈయాలోచనతో నాయన దిరిచినప్పటికిని నేను నాతండ్రినిగూర్చి వెదుకులాడుచున్నాను. మీరుకొన్ని దినములకుఁబూర్వము రాయబహాదురుని యింటిలో వైద్యముచేసియున్నారని విన్నాను. అందుచేత మిమ్ములను అడిగి తెలిసికొనుటకు వచ్చినాను. మీరే యే సంగతులు నాకుఁజెప్పఁగలరో వానిని జెప్పెదరని యాశతో నున్నాను.

నేను—నాకు సాధ్యమైనంతవఱకు మీ కీవిషయములో సహాయము చేసెదను. అందుకు నేను సంసిద్ధుఁడనే. కాని మీ యపరాధపరిశోధకుఁడు వచ్చి యాయన కనుగొనినవృత్తాంతమును సప్రమాణముగఁ జెప్పునంతవఱకు నేకార్యమును జేయుటుచితముగాదు. నేను జెప్పుటంతకంటె నుచితముగాదు.

మూలారు—అపరాధపరిశోధకుఁడు ఏవిధము నీసమాచారమును సంపాదించినాఁడో, ఏవిధముగ నన్వేషణ నేను

చున్నాఁడో విషయము గ్రహించుట కుపాయము లేదు. ఆయన కనుఁగొన్నవిధము దెలిసికొనుటకు నామనస్సులో నెంతయో కోరిక యున్నది. అది తెలిసినయెడల నేమైనలాభ మున్నదో లేదో నేను దెలిసికొనఁగలను. కాని యాయన నేమాటయు బయటకుఁ జెప్పఁడు.

నేను—లాభ మున్నను లేకున్నను మీరు చెప్పినసంగతు లన్నియు వినినతరువాత వీనిఁగూర్చి నాకుతూహలము నను హెచ్చినది. మీరు పరిశోధకునియొద్దనుండి యింకను సమాచారము తెలిసికొనవలె నని ఎట్లుత్సుకులై యున్నారో నేనును నాసమాచారమును దెలిసికొనవలె నని యుత్సుకుఁడనై యున్నాను. నేను ఇప్పుడు వినినంతవఱకు పరిశోధకుని మాటలయందు పూర్ణవిశ్వాసము కలుగలేదు. ఇది యసంభవ మేమో యని సందేహ మున్నది. మీయొక్క గూఢచారితో నేనుగూడ మాటలాడుటకు మీ కేమైన నాక్షేపణ యున్నదా?

మూలరుఁడు—(మాట కడ్డము వచ్చి) లేదు. లేదు. నాకందు కేమాక్షేపణ యుండును? కాని ఆయన రేపు కలకత్తాకు వచ్చునప్పటికి రాత్రి చాలఁ బ్రొద్దు పోవును. ఆసమయమున మీతో మాటలాడుటకు వీలగునా?

నేను—ఎంతరాత్రియైనను సరే. మీ రాయన నిచ్చటకుఁ దీసుకొని రండు. నా యనుకూలానుకూలములనుగూర్చి మీ రాలోచించుట కావశ్యకము లేదు.

అటుతరువాత రెండు మూడు మాటలాడి మూలారుడు సెలవు దీసికొని వెడలిపోయెను.

ఆతడు నియోగించిన అపరాధపరిశోధకుని పేరు నేను నా స్నేహితుడు పరిశోధకునియొద్ద చాలసారులు విని యున్నాను. అందుచేత నతనితో మాటలాడుట యావశ్యకమని నేను వివేచన చేసినాను. నా స్నేహితుని పేరు రాజీవలోచనబందోపాధ్యాయ. మూలరునిచే నియోగింపబడిన పరిశోధకుని పేరు ధనదాస్ ఫాక్డసీ. ఈధనదాసు రాజీవలోచనుని క్రింది యుద్యోగస్థుడని విని యున్నాను. అందుచేత ధనదాసు కనుగొనినసంగతులన్నియు రాజీవలోచనునికి దెలిసి యుండును. ఈతని నడిగినను దెలియగలవు. ఈయిద్దఱు అపరాధపరిశోధకులవలనను నీనిగూఢరహస్యము యొక్క మర్మోద్భేదనము గావింపవచ్చునని నా కెంతయో యాశ జనించినది.

౫

ఎప్పుడు ఆపగలును రాత్రియును గడచి మఱునాడు వచ్చునా యని దేవుని ప్రార్థించుచుంటిని. మూలారునికథ విన్నప్పటి నుండియు వ్రజేశ్వరరాయిగారి యింటిసంగతులనుగూర్చి నా కౌతూహలము క్షణక్షణమును వర్ధమానముగ బెఱుగుచుండెను. ధనదాసుఫాకడసీయొక్క దర్శన మెప్పుడగునా యని నాకు దోచకుండెను. ఆరోజంతసేపటికిని జరుగకుండెను. చాల దీర్ఘమైనట్లు గానిపించుచుండెను.

నేను భయానకసందేహవహ్నిలో దహించుకొని పోవుచున్న

ప్పటికిని యందుండి బయటబడుట కేయుపాయమును గనుగొనలేకుంటిని. ఆదిన మంతయును నేను మఱియొకపని సేయలేకపోతిని. ఆలోచన యెటులను సాగిపోలేదు. ఏదో యింతయు నొక్కటే విచారము. ఘోరతరవిచారము. ఎందు కింతచింత. ఏమో చెప్పజాలను. దానినిగూర్చి తర్కింప నారంభించితిని.

మిస్ మనోమోహిని కెవ్వరును ఏహాని యుజేయుదురని నేను నమ్మజాలను. ఆమె కనిష్టసాధనసేయువారు ఎవ్వరును నాకు వెదకినను గన్పడుట లేదు. ఆమె యెవ్వరియెదుటను ఏ విధముగను అపరాధిని యగునని నాకు దోచుట లేదు. ఆమె కపకారము సేసి యెవ్వరును లాభమును బొందలేరు.

మిస్ మనోమోహినియో, యావేషము దాల్చిన ఇంక నొక రమణియో వ్రజేశ్వరరాయిగారి యింట్లో మృత్యువశమ్మునై బరుండి యున్నవిషయములో నిక సందేహములేదు.

నెమ్మదినెమ్మదిగా నాదినము జరిగి పోయెను. మఱునాడు ప్రాతఃకాలముననే నేను లేచి చరణదాసును జూడబోతిని. ఆయన నన్ను జూచి యతాత్తుగ ప్రేతమును జూచినంత చకితుడై నిలువబడెను.

"ఒరే! రారా! ఓగిల్బీ! ఈరెండు రోజులలోను నీముఖము ఆశ్చర్యముగా మాఱిపోయిన దేమిరా! నీవు మిస్ మనోమోహినినిగూర్చి చింతించి చింతించి పిచ్చివాడవై పోయినావా యేమిరా? నీ కెందుకురా ఇంతపిచ్చి? ఎవడైన తనకడుపున బుట్టినబిడ్డ పోయినను ఇంతదుఃఖపడడు." అని చరణదాసుడనెను

నేను—నామాట వదలి పెట్టవోయి! ఈరెండురోజులలో నుఁ నేను మాఱిపోయినసంగతినిగూర్చి తరువాతఁ జెప్పెదను. మిస్ మనోమోహిని కిప్పు డెట్లున్నది?"

చరణ—నిన్నరాత్రి తొమ్మిదిగంటలకు రోగము చాలఁగంద్రగోళము చేసినది. మేము నిరాశ చేసుకొన్నాము. ఈరోజు గడచు నని తోచదు. అదియెట్లాగైన నీ కెందు కింత దిగులు! ఇతరులరోగమునకు నీ వింతబెంగవడి నీయారోగ్యము చెడఁగొట్టుకొందు వెందుకు? నా కేమియు నీసంగతి యర్థ మగుట లేదు.'

నేను చరణదాసునిమాటలు చెవినిఁ బెట్టక, 'నేను నిన్నొక్కసంగతి యడిగెదను. నీవు అనేకసార్లు వర్దేశ్వరరాయిగారి యింటికి వెళ్ళుచున్నావుకదా. ఆయింట్లో నందఱెంతమంది యున్నారో చెప్పఁగలవా?

చరణ—ఆయింట్లో ముగ్గురే యున్నారు. అంతకంటె నింక నెవరును లేరు. మి. కుక్, మిసెస్ రాయి, మిస్ మనోమోహిని. వీరుతప్ప మఱి యెవరును లేరు.

నేను—చాకర్లెవరును లేరా?

చరణ—మి. కుక్ నన్ను వెంటఁ దీసుకొని వెళ్ళును. నా కెవరును నౌకర్లు గాని చాకర్లు గానీ కనఁబడలేదు. నేను వెళ్లినప్పు డెప్పుడును వారు రోగియొద్ద కూర్చుండి యుపచారము [illegible]చు విచారమును బొందుచు నుందురు. నేను అచ్చటకు బోవునమయమున మి. కుక్ గాని లేక మిసెసు రాయి గాని నాకు నిరీక్షించుచు దర్వాజాయొద్ద నుందురు.

నేను—నీవు ఇంటిలోపలకు వెళ్ళినప్పుడు ఏరోజునైనను మూల్గు గాని యేడ్పు గాని యేవిధముగనైన ధ్వని వినియున్నావా? మి. కుక్కు యొక్క గాని మిసెసురాయియొక్క గాని వర్తనయందు ఏదైన ననుమానమునకవకాశ మున్నట్లు కనఁగొంటివా?

చరణ—నీ యీరెండు మూఁడు రోజుల యాందోళనమును, నీముఖములో నింతమార్పును, నీవు వేసిన ప్రశ్నావళినిఁ జూచిన నాకుఁ భయము వేయుచున్నది. అట్టియెడ నేదైన మోసము గాని నామనస్సునకు స్ఫురించిన నీకుఁ జెప్పక దాచెదనా? నీవు నామాట విను. నీమనస్సున నిద్దియో భీషణసందేహ మువహించియున్నది నాకుఁ దెలియకుడ నున్నది. నీవు అనవసరముగ నీశరీరమునకును మస్తిష్కమునకును లేనిపోని బాధగ కల్పించుకొనుచున్నావు. కొన్నిరోజులు నీవు గాలి మార్చిన ఆరోగ్యము కలుగును.'

నేను బిగ్గరగా నొక్క నవ్వు నవ్వి చరణదాసునియొద్ద సెలవు పుచ్చుకొని బయలు దేరితిని. నా స్నేహితుఁడు నావైపు నిర్ఘాంతపోయి చూచుచుండెను. బహుశః అతఁడు నాకుఁ బిచ్చి యెత్తినదనుకొని యుండవచ్చును. అతఁడు ఆరోజుసమాచారమును దాను స్వయముగఁ గాని యుత్తరముద్వారా గాని తెలియఁబఱచవలె నని యనుకొన్నాఁడు. కాని వ్యవధానము లేకపోయినది. నే నంతివ్యగ్రభావముతో నచటికిఁ బ్రాతఃకాలమున వెళ్ళఁబోయినయెడల ఉత్తరము ద్వారా

తెలియఁబఱచెడివాఁడే. సంభాషణలో నామాట వచ్చినందున నాతనిప్రతిజ్ఞను జ్ఞాపకము తెచ్చుకొని నా స్నేహితుఁడు కొంచెము లజ్జితుఁడై క్షమాపణ ప్రార్థించెను.

ఇంటికిఁ దిరిగి వచ్చి ఆరోజు నెట్లు వెడలఁ బుచ్చితినో చెప్పనలవి కాదు. కొంతమంది యొక్క ప్రశ్న వేసిన మఱియొక ప్రత్యుత్తర మిచ్చితిని. కొంతమంది రోగులను జూడ వెళ్ళుట మరచితిని. ఇప్పు డాసంగతులు జ్ఞాపకము చేసుకొనిన సిగ్గు డుచున్నాను.

సాయంకాలమే నేను నా నౌకరుకు హుకుం జారీచేసినాను. రాత్రి మి. మూలారుఁడును రాజీవలోచనుఁడు తప్ప ఇంక నెవరు వచ్చినను నేను ఇంటలే నని చెప్పవలె నని యొకటే యుత్తరువు. ప్రతినిమిషమును మూలారుఁడును ధనదాసుఁడును ఎప్పుడు వత్తురా యని ప్రతీక్షించు చుంటిని. నే నప్పు డింక నొకపని యెత్తియుఁ బెట్టుకొనలేదు.

౬

రాత్రి తొమ్మిదిగంటలకు నాయింటికొక క్రొత్తమనుష్యుఁడు వచ్చెను. నే నాయనను ఎవ రని యడుగకపూర్వమే తా నెవ్వరో నా కెఱింగించెను "నా పేరు ధనదాసు పాకడశీ. నాతోఁ గలిసికొని మాటలాడవలె నని మీ కభిలాష యున్నట్లు నేను మూలారుని ద్వారా విన్నాను."

నేను నా యాసనమునుండి లేచి నిలువఁబడి, "చిత్తము. దయచేయుఁడు. మిమ్మును గలిసికొని మాటలాడుట నా కత్యంతావశ్యకము. మీ రిక్కడకు గాకపోయినచో నేనును [illegible]

రుఁడును గలిసి ఈరాత్రి యెంతప్రొద్దుపోయినను మీయింటికి వచ్చెడివారము" అని పలికితిని.

ధనదాసు—మూలారుని నేను హౌరా స్టేషను యొద్ద కలుసుకున్నాను. ఆయన అక్కడ నాకొఱకుఁ గనిపెట్టుకొని యున్నాఁడు. ఏలయన నే నెక్కడ బస యేర్పఱచుకొందునో అతనికిఁ దెలియుటకు వీలు లేదు. ఎవరును జెప్పఁజాలరు. నాకే ఒకప్పుడు తెలియదు. అపరాధపరిశోధకునిజీవన మట్టిది. ఒక్క నిర్దిష్టస్థానమున నుండు నిశ్చయము లేదు. నే నిప్పుడు మీయొద్ద నిలిచి మాటలాడు చున్నాను. ఇఁక రెండుగంటల కెక్క డుందునో ఎంత దూర మేగుదునో ఏమాత్రమున్ను జెప్పఁజాలను. మూలారుఁడు నాతోఁగూడ నిక్కడకు వచ్చెద నని కోరినాఁడు గాని అత నుండుట అనావశ్యక మనియు విపజ్జనక మనియు నేను దలంచి రావ ద్దని చెప్పి నేను మాత్రమే వచ్చితిని. అతని మనస్సుకు స్థిరము లేదు. నాకుఁ గార్యభార మొసంగి యాకార్యమునకుఁ దనచర్యలవలనఁ దానే అడ్డము వచ్చును. తనపనికిఁ దానే విఘాతము చేసుకొనుచున్న అతనికి బోధించుట కష్టము ఎంత చెప్పినను వినఁడు.

నేను—అట్టులనా, అతని తండ్రిని గూర్చి యేమైన సంధానము తెలిసినదా?

ధన-సంధానము కొంత దొరకినది గాని తిన్నగాఁ బ్రమాణము దొరకలేదు. అతఁడు నాకొఱకు వేచి యుండకుండఁ దొందరపడి కార్యము చెడఁగొట్టినాఁడు. అతఁడు తన తెలివితేటలవలనఁ బనిచేసిన మఱికొంచెము నష్టమే గాని లాభము

లేదు. పైగా నావని యెంతచెప్పఁగొట్టినాఁడో యెంత గొట్టఁగలఁడో చెప్పఁజాలను. ఆమాట అటుండనిండు. మూలారుఁడు మీకుఁ జెప్పినవృత్తాంతము వల్ల మి. కుక్కును మి. డిసిల్వాయు ఒక్కఁడే యని మీకింకను విశ్వాసము గుదర నట్లు నాకుఁ దోఁచుచున్నది.

నేను—లేదు. నా కిప్పటికిని నమ్మకము లేదు. నాకుఁ బ్రత్యక్షప్రమాణము దొరికినఁ గాని నే నెన్నఁటికిని నమ్మను. ప్రమాణ ముండిన నే నమ్మెదను.

ధన—మి. కుక్ను, మి. డిసిల్వాయు ఒక్కఁడే యని నేను మీకు విన్నవించుకొను చున్నాను. మంచిది. ఆసంగతి మీకుఁ దరువాత విశదీకరించుకొనెదను. ఇప్పుడు మీరు నా కేమి యెఱింగింపఁ దలచుకొన్నారు, నాయొద్దనుండి యేమివినఁ గోరుచున్నారు?

ఈసంగతిఁ జెప్పి యాయన యేవిధముగ మి. కుక్కును మి. డిసిల్వాయని కనుఁగొనెనో యాసంగతి నంతను నాకుఁ జెప్పెను. అతనినిదానమునకును తీక్ష్ణబుద్ధికిని చాలసంతోషమునొందితిని.

ధన—మీ కేతారీఖున మి. కుక్ మొట్టమొదట గనఁబడెను.

నేను—జూలై ౧వ తారీఖున వ్రజేశ్వరరాయికి [illegible] చేయుటకు నన్ను పిల్చుకొని తీసుకొని వెళ్ళుటకు [illegible] కుక్ నాయొద్దకు వచ్చినాఁడు.

ధన—వ్రజేశ్వరరాయిగారిని అంతకుఁ బూర్వము మీ [illegible] గుదురా?

ధన—మీరు మొట్టమొదట నాయన జబ్బుగా నున్నపుడు జూచి నప్పుడు మీతో మాట లాడినాఁడా?

నేను—మాటలాడలేదు. అప్పటికే స్మారకము దప్పి యున్నాఁడు.

ధన—మీ రప్పు డతనిరోగముమాత్రము చూచినారు.

నేను—చిత్తము.

ధన—ఆసమయమున వ్రజేశ్వరరాయి యింట్లో నౌకర్లందఱును వారిలో వారు దెబ్బలాడుకొన్నా రట, మీకుఁ దెలియునా? దానినిఁ గూర్చి యనేకు లనేక ప్రకారము లను కున్నారు మీరు విన్నారా?

నేను—నేను వెళ్ళినప్పు డెవరును నౌకర్లు లేరు. ఒక్కదాసి మాత్రము పనిచేయుచున్నది. దానికూతురు అప్పు డప్పుడు వచ్చి దానికిఁ దోడుపడు చుండెడిది. దాసదాసీజనులు వారిలో వారు పోట్లాడుకొన్నందువలనఁ దిన్నగాఁ బని చేయులే దని మిసెస్రాయి వారిని తొలగించిన దని నేను విన్నాను.

ధన—దాసదాసీజనములోఁ బోట్లాట జరిగిన దని మీ కెట్లు తెలిసినది?

నేను—నాకుఁ గొన్ని దినములైనఁ దరువాతఁ దెలిసినది. జూలై ౧వ తారీఖున సోమవారమునాఁడు ఉదయముననే నేను జూడ వెళ్ళగా నప్పటికి వ్రజేశ్వరరాయి చనిపోయినాఁడు. మృతదేహమును నేను మేడమీఁద చూచి క్రిందకు దిగి

వచ్చి మిసెసురాయితో మాటలాడుచు ప్రబోధవాక్యముల నామె నోదార్చుచుంటిని. ఆసమయములో నొకబండి వచ్చి వాకిట నిలువఁబడెను. అందుండి మిస్ మనోమోహిని దిగి యింటిలోనికి వచ్చెను.

ధన—ఆమెకు టెలిగ్రాఫ ఇచ్చినారా యేమి?

నేను—లేదు. వ్రజేశ్వరరాయియొక్క రోగము ప్రతిక్షణమును ప్రాణాపాయకరముగా మాఱుచున్నందువలన నెప్పుడును గనిపెట్టుకొనవలసి వచ్చినందున వీలులేక టెలిగ్రాఫ్ ఇయ్యలేదు.

ధన—అంతట హఠాత్తుగా మిస్ మనోమోహిని వచ్చి చేరినది.

నేను-ఔను, హఠాత్తుగా నీదారుణసమాచారము విని యామె విశేషదుఃఖావేశ మయ్యెను. ఆమె బొంబాయికి వెళ్లునప్పుడే తండ్రిని గడపటిసారి చూచినది. అప్పు డాయన పూర్ణబలముతో స్వస్థుఁడై యున్నాఁడు.

ధన—వ్రజేశ్వరరాయికి సేవ శుశ్రూషాదులఁ జేయుటకు మిసెసురాయి యెవ్వరిని నౌకరు నుంచలేదా?

నేను—లేదు. మిసెసురాయి అటుల నౌకర్లచే భర్తకుఁ బరిచేయించునది కాదు. ఆమెయే నిద్రాహారములు మాని తనస్వామినిఁ గనిపెట్టుకొని యుండి సేవ చేసినది.

ధన—నే నీసారిమిమ్ము నొక యత్యావశ్యకప్రశ్న నడిగెదను. మిస్ మనోమోహిని తండ్రియొక్క మృతదేహమును మొట్టమొదట యెప్పుడు చూచెను?

నేను—ఆమె వచ్చినరాత్రి తెల్లవారుచుండగాఁ జూచెను.

ధన—ఆరాత్రియేనా?

నేను-ఔను. తండ్రియొక్క చావుకబురు హఠాత్తుగా నామెకుఁ దెలియుటచేఁ జాల వ్యథ నొందెను. అంతదుఃఖముమీఁదఁ దండ్రియొక్క మృతదేహమునుఁ జూచినయెడల నామెశరీరస్వస్థతకు భంగము కలుగు నేమో యను భయమున మిసెసురాయి యామెను దండ్రిశవమును జూడనిచ్చినది కాదు. మఱునాఁడు మృతదేహమును జూడవచ్చు నని మిస్ మనోమోహిని నూరడించెను. తెల్లవారు ఝామున మిస్ మనోమోహిని ఏదో చప్పుడు విని మేల్కాంచెను. తోటలో నెవ్వరో గోయి త్రవ్వి మట్టి పారతోఁ ద్రవ్వి పైన వేయుచున్న చప్పుడు విన్నట్లు మనోమోహిని నాకుఁ జెప్పినది. పిమ్మటఁ దండ్రి పడియున్న గదిలోనికి వెళ్లినది. ఆమె పితృశోకముచే నోడ లెఱుంగకుండ నున్నది. పైఁగాఁ దండ్రి నిజముగాఁ జనిపోయినాఁడా లేదా యని పిచ్చియాలోచన మనస్సులోఁ బెట్టుకొని యున్నది. తండ్రిశవమున్న గది తలుపు తాళమువేసి యున్నది. లోపలకు వెళ్ళి చూడవలె నని యామె దృఢప్రతిజ్ఞ పట్టెను. మాఱుతాళము చెవి పెట్టి యాతలుపుతాళము తీసెను. శవము దగ్గఱకు వెళ్ళి మేముసుగుఁ దీసి చూచెను. అంతట నామె యాశ్చర్యపోయెను. శవ మామెతండ్రిది కాదు. మఱునాఁడు మనోమోహిని యారాత్రి జరిగినవృత్తాంత మంతయు నాకుఁ

జెప్పెను. నే నామెమాటలు నమ్మలేదు. పైఁగా నామె విన్నదియుఁ జూచినదియు నామె చిత్తవికారముచేత నుద్భవించినవి గాని మఱి వేఱు కాదని బోధించి శాంతపఱచితిని.

ధన-తరువాత నామె మరల రెండవసారి మృతదేహమును జూచినదా?

నేను—నాదగ్గఱకు వచ్చి వెళ్ళిన తరువాత వెంటనే మిస్సు రాయి మనోమోహినిని రాయిమహాశయుని పడకమందిరమునకుఁ దీసికొని వెళ్ళెను. ఈరెండవసారి చూచినప్పుడు మనోమోహినియొక్క భ్రమ వీడిపోయెను. మంచముమీఁద నున్నశవము తండ్రిదే. ఆమె తనపొరపాటును గ్రహించి యూరకుండెను.

ధన—డాక్టరు ఓగిల్విసాహెబుగారు! ఇంతదూరము విన్నను శవమును బదిలీచేసి యుందు రని సందేహము మీమనస్సునకుఁ దట్టలేదయ్యా!

౭

నేను ఆశ్చర్యముతోఁ గళ్ళు పెద్దవిచేసి ధనదాసువైపు చూచి, 'అయ్యో! కర్మమా! ఈవిధమైన అద్భుతకల్పన నామనస్సున నొక్కసారియుఁ బొడకట్టలేదు. ఏవిధముగా శవమును పిరాయింపు చేయఁగలరు? నేను వ్రజేశ్వరరాయి నెఱుఁగుదును. చావకముందును వచ్చినతరువాతను జూచినాను. ఒక్కఁడే మనిషి. మనిషి మాఱినట్లు కనఁబడలేదు."

ధన-వ్రజేశ్వరరాయితో మీరు చిన్నతనమునఁ జదువుకొన్నారు.

తరువాతఁ జాలరోజులు మీ రాయనను జూడలేదు. ఆమధ్యకాలములో నాయనరూపు ఎంత మాఱిపోయినదో మీ రాలోచించి చూచినారా? మిమ్ములను చికిత్సకొఱకుఁ దీసికొని వెళ్లినకుఱ్ఱ ఎవరినో యొక్క[illegible] పడుకొనఁ బెట్టి యీయనే మీసహపాఠి వ్రజేశ్వరరాయి యనిన మీరు నిజమే యనుకొందురు. ఒకటే పోలిక యున్నమనుష్యు లద్దఱుండఁ గూడదా? చాలరోజు లైనతరువాత వ్రజేశ్వరరాయికి బదులుగ మఱియొక మనిషి కొంచెమదియే పోలికవానినిఁ జూచి వ్రజేశ్వరరాయి అనుకొని భ్రమపడి యుండుట తటస్థించదా? ఆయన స్మృతితప్పి యున్నపుడు మీరు పోయి చికిత్స చేసినారు. ఆయన వ్రజేశ్వరరాయి అగునో కాదో యెవరు చెప్పఁగలరు? ఆరాత్రి మస్ మనోమోహిని చూచిన శవము వ్రజేశ్వరరాయి కాకపోవచ్చును. ఏమైనదో అయినది. నేను మిమ్ము నింకఁ గొన్ని ప్రశ్నలడుగవలె నని యున్నది. మిస్ మనోమోహినియొక్క యదార్థమైన యభిప్రాయమేమి? ఆరాత్రి యామె చూచినది చిత్తవికారము వలన గల్గిన దనియా? ఆమె తరువాత సిద్ధాంతము చేసికొన్నది భ్రమాత్మక మనియా?

నేను—మొట్టమొదట తాను జూచినదియు విన్నదియు నిజమనియే యామె వాదించెను. కాని తరువాతఁ దనసందేహము తీరిన దనియు తనదే భ్రమ యనియు నొప్పుకొనెను?

ధన—మొట్టమొదట నామె ఏమియుఁ దెలిసికొనలేకుండెనా.

నేను — లేదు.

ధన — మీ రెంతబోధ చేసినప్పటికిని ఆమె తన దృఢనిశ్చయ
మును విడువలేదా?

నేను — లేదు.

ధన—మీమాటలవల్ల మీరు మి. కుక్‌ను జూచినపిమ్మట
మరల మనోమోహినినిం జూచినారని తెలియుచున్నది.

నేను—మనోమోహినిని నేను జూచితిని. కాని నాయాశ్చర్య
మేమనంగా నామె ఇంత తొందరలో నింత యనారోగ్య
మెట్లు పొందినది. నేను స్వప్నమునందైనం దలంపలేను.
నాకు నమ్మకములేదు.

ధన—మనోమోహిని ఇప్పుడు చాలజబ్బులో నున్నది. మం
దెవరిచ్చుచున్నారు? మిమ్మును బిలువలేదని తోచుచున్నది.

నేను-భవానీపూరు నివాసియగు చరణదాసుం డిప్పు డామెకుం
జికిత్స నేయుచున్నాండు.

ధన—ఆసంగతి మీ కెట్లు తెలిసినది?

నేను—చరణదాసుండే నాకుం జెప్పినాండు. మనోమోహిని
జబ్బునుగూర్చి యామె యొద్దనుండియే విని నే నాశ్చర్య
పోతిని. గతశుక్రవారమున నేను మొట్టమొదట నామె
యనారోగ్యమునుగూర్చి విన్నాను. ఆమె క్షయరోగములో
బాధపడుచున్నదని నేను విన్నాను. అంతకుం బూర్వము
కొద్దిదినములకిందనే నే నామెను జూచితిని. నాకే మనా
రోగ్యచిహ్నములును గన్పడలేదు.

ధన—మీరు చరణదాసుబాబుతో నేమిచెప్పినారు?

నేను—ఏమిచెప్పెదను! నే నసలు ఆయనమాటయే నమ్మలేదు.

ధన—అదికాక ఇంక నితరమైనమాట లేమైన వింటిరా?

నేను మిసెసురాయియు మి. కు... ఈదేశమును విడిచి
మఱియొక దేశమునకు వెళ్ళవలె నని సంకల్పము చేసుకొన్నా
రని విన్నాను. మిస్ మనోమోహిని వారలతో వెళ్ళుట కిష్ట
పడలేదు.

ధన—కారణ మేమి?

నేను—ఆమె కలకత్తాను విడిచిపెట్టి వెళ్ళుట కిష్టము లేదని
నే నిప్పు విన్నంతవఱకు నాకు బోధపడినది.

ధన—ఎందుకుచేత? ఇక్కడ ఆమె బంధువులను స్నేహితులను
వదలిపెట్టి వెళ్ళుట కామె కిష్టము లేదని మీకుం దోచినదా?

నేను—కేవల మంతేకాదు. ఇతరకారణముకూడ నున్నది.

ధన—ఆకారణ మేమిటి? మీరు వినలేదా?

నేను-మి. కుక్కుయొక్కపవిత్రతను గూర్చి మనోమోహిని
కనుమానమున్నది.

ధన—అట్లు అనుమానపడుటకుం గారణ మేమో తెలియునా?

నేను- తెలిసికొనవలెనని యనుకొనినయెడలం దెలిసికొనెడివాండనే
గాని నేను మిస్ మనోమోహినిని ఆసంగతి యడుగలేదు.

ధన—ప్రజేశ్వరరాయిగారు చనిపోయినతరువాత మిస్ మనో
మోహిని మీయింటిలో ఎవరిదో ఏడుపును మూలుగును
విన్నట్లు మీరు చెప్పితిరి కదా, ఆకంఠధ్వనిని విని ఆమె తన

తండ్రి తనను గరుణాస్వరముతోఁ బిల్చుచున్నాఁ డని యెంచుకొన్నది. అందుచేత నామె తనతండ్రి యింకను జావలేదు బ్రతికి యున్నాఁడని యనుకొన్నది. కాని యాధ్వని యెక్కడనుండి వచ్చుచున్నది కూడా నామె స్థిరసిద్ధాంతము చేయలేకపోయినది. కాదా?

నేను—చేయలేకపోయినది.

ధన—తండ్రి చనిపోకముందు తనను జూడకపోయినందువలన నాయనపరలోకమునుండి కరుణాస్వరముతో బిల్చుచున్నాఁడని యామె యనుకొనెను. అందుచేత నేబహుక్షీణస్వరము తో వినఁబడుచున్న దని కూడ నామె యనుకొనెను.

నేను—ఔను. కట్టచివర కామె యటులనే సిద్ధాంతము చేసుకొనినది.

ధన—ఒకవేళ నామె యేకంతస్వరము విని యామెతండ్రి తిరిగి ప్రేతమునందు చేరి కుమార్తెయందు మమతవలన నొక్కసారి చూడ వచ్చె నని కూడ ననుకొన్నదా?

నేను—అయినఁ గావచ్చును.

ధన—ఇదిగో చూడండి-నేను ప్రేతమును జాల నమ్మెదను. ఒక్కొకప్పుడు దానివలన మనకుఁ జాలసహాయము జరుగుచుండును.

నేను-మీమాటలయొక్క గూఢార్థము నాకుఁ దెలియుట లేదు.

ధన—(బిగ్గరగా నవ్వి) మీకుఁ గ్రమముగాఁ దెలియఁగలదు. అంతయు నొక్కసారిగాఁ దెలియదు.

ఈమాటలాడి యాయన లేచి నిలువఁ బడెను. సెలవు పుచ్చుకొనెద నని ప్రార్థించెను.

నేనుగూడ నాయనతో లేచి నిలువఁబడి, 'మీరు నాస్నేహితుఁడు రాజీవలోచనబ్రహ్మోపాధ్యాయ నెఱుంగుదురా?' అని అడిగితిని.

ధన—ఎఱుఁగుదును. ఈఅపరాధపరిశోధకత్వమున నాయన నాగురువు. ఆయన పర్యాలోచన లేకుండ సామాన్యముగ నేనేపనిని గాని చేయను.

నేను-ఈవిషయములో మీ రాయనసహాయము దీసుకొన్నారా?

ధన—ఆసంగతిని దెలిసికొనిన మీ కేమిలాభము?

నేను—లాభము లేకపోయిన నడుగఁ గూడదా?

ధన—ఆహా; ఆయనసహాయము దీసుకొన్నాను.

నేను—అటులైన మీయిద్దఱు నీకార్యమునందు నియుక్తులై యున్నారా?

ధన—ఔను, నే నీకార్యమును నిర్వహించుచున్నా నని మొట్టమొదట నాయనకుఁ దెలియదు: ఆయన ఈకార్యమునందుఁ దిరుగుచున్నాఁ డని నాకును దెలియదు. నే నాయనసహాయము పుచ్చుకొనవలె నని యొకనాఁడు ఈకార్యము ప్రారంభించిన నప్పటికి ఇద్దఱము నొక్కపనియందు నియుక్తుల మైతి మని తెలిసికొంటిమి. అటువిమ్మట నే నొక్కగొప్ప యపరాధమును పరిశోధింప లక్నోకుఁ బోయితిని. అయిన నొక్కఁడే ఈసంగతి నిక్కడ కనిపెట్టుచుండెను. మధ్యమధ్య నాయన

యుత్తరములమూలమున జరుగుచున్న విషయములఁ దెల్పుచుండెను. కలకత్తా వచ్చి యింకను ఆయనను గలుసుకొనలేదు. ఆయనను గలిసికొనినయెడల దక్కిన సంగతులన్నియుఁ దెలియఁ గలవు. మీయొద్ద నేను దెలిసికొనిన సంగతులను ఆయనకు నివేదించెదను.

నేను—నాయొద్ద మీ రింకను ఏమి తెలిసికొనఁ గోరెదరు?

ధన—నే నేమి తెలిసికొనఁ గోరెదనో మీకే తెలిసినయెడల మీరును అపరాధపరిశోధకు లయ్యెడివారు. అప్పుడు చాల మంది పరిశోధకులు అయ్యెడివారు. మీ రింకేమైనఁ జెప్పవలసి యున్నదా?

నేను—చెప్పవలసినది నా కింక నేమియుఁ గనఁబడుటలేదు. మీ రెంతశీఘ్రముగ నీగుప్తరహస్యమును వెల్లడిపరచిన నంత నాకు సుఖము. నా కిన్నివైపులనుండియు నిప్పుడు చాల దుఃఖముగ నున్నది. నేను ఆలీపూరులో రాయిగారింటికి వెళ్ళినవేళ మంచిది కాదు.

ధన—మీ కెందు కింత విచారము.

నేను—ఈవిచారము చాలదా? ఏవైపునఁ జూచినను నా కంధకారముగ నున్నది కాని ఏదియు స్థిరము గాలేదు. పట్టపగలే గాఢాంధకారముగా నున్నది. సంగతులు తెలిసినకొలఁదిని భ్రమ యెక్కువగుచున్నది. మిస్ మనోమోహిని మృత్యుముఖమునఁ బడుచున్నది. దీనినిగూర్చి నేను నమ్మవలసి వచ్చుచున్నది. నమ్మలేకున్నాను. చరణదాసుని మాట త్రోసివేయలే కున్నాను.

ధన—మీకు నమ్మిక మున్నను లేకున్నను, మనోమోహినికేదో ఆపద వచ్చినది అందుకు సందేహము లేదు. ఆసంగతి యేమైనఁ గానిమ్ము! ఇప్పుడు రాత్రి పదిఘంటలైనది. ఇప్పుడు నాతో నిల్లు విడిచి బయటకు రాఁగలరా? మీపని యేమైనఁ జెడిపోవు నని తలంచెదరా?

నేను—నేను మీతో నెక్కడికి రావలయును, చెప్పుఁడు.

ధన—ఎక్కడికో చెప్పఁ జాలను. నాతోఁగూడ మీరు బయటకు వచ్చుటకు సమ్మతమేనా?

ఈవిధముగ నే నడుగనిదే ర మ్మని యాగూఢచారి పిలిచినందుకు నాకొంత సందేహ ముదయించెను. నేను గొంచెము యోచనలోఁ బడితిని. ధనదాసుఁడు బిగ్గరగా నవ్వి 'మీరు నన్నుగూర్చి యనుమానించుచున్నారా? నేను మి. బ్లేక్ వంటివాఁడను గాను. మీ కేమియు భయము లేదు.' అనెను.

ఆయనమాటలు విని నేను గొంచెము సిగ్గువడితిని. మరల నేజవాబును జెప్పక పెద్దమనిషివలె నెత్తికి టోపీ తగిలించుకొని ధనదాసు వెంబడి నడచితిని.

రస్తామీఁదకు వచ్చినసమయమునకు నెవ్వరో నన్ను "ఇదేనా ఓగిల్వీసాహెబుగారిల్లు" అని అడిగిరి.

నేను వానిచేతి నున్నయుత్తరము నొక్కదానినిఁ జూచి, "ఇదే వారి ల్లు. నాపేరే ఓగిల్వీ" అంటిని. నన్ను దెలుపఁగానే యామనుష్యుఁడు తనచేత నున్న యుత్తరము నా కిచ్చి, 'నేను డాక్టరు చరణదాసుబాబుగారింటియొద్దనుండి వచ్చినా

నని చెప్పెను

చరణదాసునిపేరు వినఁగానే నా కత్యంత యాతురము బుట్టెను. దగ్గఱ నున్న మ్యునిసిపల్ ల్లాంతరు స్తంభముఁయొద్ద నిలిచి యుత్తరము చదువ నారంభించితిని.

(చరణదాసుయొక్క యుత్తరము)

ప్రియఒగిల్వీ!

నే నిప్పుడే ఆలిపూరులో వ్రజేశ్వరరాయిగారి యింటియొద్ద నుండి వచ్చినాను. మిస్ మనోమోహిని రాత్రి తొమ్మిదిఘంటలకు దేహత్యాగము చేసినది.

నీప్రియమిత్రుఁడు
శ్రీచరణదాసుశ్రీమణి

ఏమి దౌర్భాగ్యము! మనోమోహిని చనిపోయినది! చావుకు ముం దొక్కసారియైన నామెను జూడలేదే!

ధన—ఉత్తరములో నేమున్నది? ఏమైన నశుభ మున్నదా?

నేను—పూర్తిగా నశుభము! అత్యంతదుఃఖకరము- అత్యంత దుఃఖకరము—ఇంతకంటె నశుభ ముండఁబోదు.

ఈమాటలు చెప్పి యుత్తరమును నేను ధనదాసుచేతి కిచ్చితిని. ఆయన దానిని నిదానముగాఁ జదివి, 'పదండి. వెంటనే పదండి-ఆలస్య మేమాత్రమును జేయఁ గూడ' దని నాతోఁ జెప్పెను.

నేను—ఎక్కడికి వెళ్ళుదము

ధన—ఆలీపూరు.

నేను—ఇంక నక్కడెవ రున్నారు? వెడలు టెందుకు? మనోమోహినియొక్క మృత్యువార్త విని నే నత్యంతదుఃఖితుఁడ నగుచున్నాను. నాస్నేహితుఁ డగు వ్రజేశ్వరరాయి బిడ్డ పోయినందుకు నా కపరిమితదుఃఖముగా నుండెను. నాబిడ్డ పోయినను నే నంతదుఃఖపడువాఁడనుగాను. అట్టియెడ నే నిక్కడికిని బోవుట కిష్టపడుట లేదు. అంతట ధనదాసు నాచేయి పట్టుకొని, 'అక్కడికి వెడలనందువలనఁ జాల లాభ మున్నది. తప్పక వెళ్ళవలెను. తరువాతసమస్తవృత్తాంతమును దెలియఁగలదు. ఇఁక మాటలాడుట కవకాశములేదు. నావెంటరమ్ము.' ధనదాసుని బలవంతముమీఁద నేను వెళ్లితిని. కాని నాకుఁ జాలఁ గష్టముగా నున్నది.

౨

ధనదాసుబాబుమాటల కడ్డము చెప్పుటకు వీలులేదు. అందుచేత నాయన వెంట వెడలిపోతిని. కాని మనోమోహినియొక్క ప్రాణరక్షణకొఱకుఁ గదా నేనును ఇతరులును ఇంత కష్టపడుచున్నాము! ఆమనోమోహిని నేఁడు లేకపోయిన తరువాత నిఁక నక్కడకుఁ బోవు టెందుకు?

మే మిద్దఱమును ఆలీపురమునం తెనయొద్దకు బోవునప్పటికి ధనదాసుఁడు, 'త్వరగా రండు. ఒకక్షణమైనను విళంబనము సేయఁ దగదు' అని నాతోఁ జెప్పెను.

వ్రజేశ్వరరాయిగారి యింటివైపునకు వెళ్ళుటకు నా కిష్టము లేదు. ధనదాసునిబలవంతము నా కెంతయో కష్టముగానుండెను.

నేను—మీరు వృథాగా నన్ను నిలువఁ [illegible] హారము తీసికొని వచ్చినారు. మనోమోహిని బ్రతికియున్న యెడలఁ బట్టుకొని వచ్చిన లాభ మున్నది, ఇంతోవ మున్నది. ఆమె చచ్చిపోయినతరువాత నెందు కాశకాళ్ళు మోయఁ గొట్టుకొని వచ్చుట?”

నామాటల కేమియు జవాబు చెప్పక ఆయన, ‘ఊరకొనుఁడు. మాటలాడకండి. కాలిచప్పుడు వద్దు. దొంగవలె నిశ్శబ్దముగా నావెంట రండు.’ అనెను.

నే నటులనే చేసితిని. కాని ధనదాసుని ఉద్దేశ మింకను నాకుఁ దెలియలేదు. కొంచెముసేపటిలో మేము ప్రజేశ్వర రాయిగారి యింటియొద్దకు వెళ్ళితిమి. తోటలోఁ గోచిమాను నయను మొదలైన నొక గ్లుంకువైపు దాటి పైకి పోతిమి.

రాయిమహాశయుని ఇంటిచుట్టును దోట యున్నది. తోట చుట్టును గోడ యున్నది. ఈసంగతి ఈవఱకే చెప్పియున్నాము. ఈనాలుగువైపుల నున్నగోడకును రెండువైపుల రాజబాట పోవుచున్నది. తక్కిన రెండువైపులను జిన్నచిన్నగల్లీ లున్నవి. కావున నాలుగువైపులకును పోవచ్చును.

ధనదాసుబాబు నన్ను వెంటఁ దీసికొని మూఁడువైపులను దిరిగి చూచుచుండెను, లోపలఁ బ్రవేశించుటకే యత్నమును జేయలేదు. తూర్పు, దక్షిణ, పడమర, వైపులఁ దిరిగి ఉత్తర దిశకు వచ్చి చూచునప్పటికి రాయిమహాశయుని ఇంటిమేడ మీఁదనొక గదిలోనుండివన్నదీపపు వెలుతురు గనఁబడుచుండెను

ధన—ఆవెలుతురు వచ్చుచున్నగది యేమిటో చెప్పఁ గలరా?

నేను—ఏమని చెప్పుమన్నారు?

ధన—మీ రీయింటికి రెండు మూఁడు సారులు వచ్చి యున్నారు గదా, ఈగదిలో నెప్పుడైనఁ బ్రవేశించినారేమో యాలోచించి చెప్పుఁడు.

నే నింకను బ్రత్యుత్తర మీయలేదు. ఇంతలో ధనదాసు నాచేయిఁ బట్టుకొని, ‘వద్దు, వద్దు, మాటలాడవద్దు.’ అనెను.

నేనునిశ్శబ్దముగానుంటిని. ఆయనజోరుగ నాచేయి పట్టుకొని లాగుకొనిపోయెను. దానినిబట్టియిదొరహస్యయుక్తమును భయంకరమును అయినపని యున్నదని తలంచితిని. మేము ఇంటికిఁ బడమటవైపున నిలిచి యుంటిమి. అక్కడెవ్వరును మనుష్యులు కాపురము లేరు. రాత్రి గాఢాంధకారముగ నుండెను. మే మిద్దఱమును దప్ప యక్కడ మనుష్యు లెవ్వరును లేరు.

కొంతసేపటికి హఠాత్తుగ నొక్కశబ్దము వినఁబడెను, ధఫ్-ధఫాస్, ధఫ్-ధఫాస్-ఇదియేమి? ఏమిఘోరము!! జనశూన్యస్థానమున నీచప్పుడెవరిదా యని యోచించితిమి.

మరల, ధఫ్-ధఫాస్, ధఫ్-ధఫాస్ ధఫ్-ధఫ్-ధఫాస్, ఇది యేమి? ఏమివ్యవహారము? ఎవరిదీశబ్దము?

మనోమోహినిమాటలు నామనస్సునకు జ్ఞాపకము వచ్చినవి. ధనదాసు నాచేతులు రెండును ఇంకను గట్టిగాఁ బట్టుకొనెను. నన్నేమియు మాటలాడవద్దని అనేకవిధముల సైగలు చేసెను.

ధప్-దప్-ధపాస్, ధప్-దప్-దపాస, ధప్-ధప్-ధపాస్ ఇది నిశ్చయముగ గొయ్యి త్రవ్వుచు మట్టి బయట వేయు చున్న చప్పుడు.

నేమెల్లమెల్లగా ధనదాసుని చెవిలో 'వినుచున్నారా?' అంటిని.

ధన—మాట లాడవద్దు.

నే నింక నేమియు మాటలాడక మనోమోహిని మాటలఁ దలంచుచు నూరకుంటిని. ఆమె తండ్రి చనిపోయినరాత్రియు నామె యిటులనే చప్పుడు విన్న దని చెప్పినది.

ధన—తోటలోపలనుండియే తప్పక వినఁబడుచున్నది. మీ రేమనెదరు?

నేను—నిశ్చయము! నిశ్చయము! ఇఁక నందులోఁ బొరపాటు లేదు. మీయుద్దేశ మేమి? ఈగోరీ త్రవ్వున దెవరికొఱకు? ఈసంగతి యేమి? వ్రజేశ్వరరాయి గోరీ యిక్కడే తీసినారా? ఆగోరీని మరల నెందుకు త్రవ్వుచున్నారు? కారణ మేమి?

ధన—మీరు తొందర పడవద్దు. వ్రజేశ్వరరాయి గోరీని మరల త్రవ్వుచున్నా రని మీ కెట్లు తోఁచినది? అది అసంభవము మీ రెట్లు నమ్మెదరు?

నేను—మీయనుమాన మేమి?

ధన—ఇంక నెవరికో ఈగోరీ తయా రగుచున్నది. మెఱపు నాహృదయములో నొక్క యాలోచన పుట్టెను. నా యొడలు కంపించెను. రక్తము మహాప్రవాహమువలెఁ దీవ్రవేగముతోఁ బ్రవహించి మస్తిష్కముపైఁ బడి విశా

రోద్రేకమును బుట్టించెను. 'మిస్ మనోమోహిని కొఱకుఁ గాఁబోలు ఈగోరీ తయా రగుచున్నది' అని నే నొక్కసారిగా ధనదాసుని పైఁ బడి కౌఁగలించుకొంటిని.

ఆయన నన్ను బట్టుకొని, 'అంతగందరగోళపడవద్దు సంగతి యేమో నిదానముగాఁ జూడవలెను.''

నేను-కానిండు-కానిండు-నే నింక నొక్క క్షణ మైన నాగఁజాలను.

ధన-ఇప్పుడు మీరు చెప్పినప్రకార మైనయెడల నీగోరీ యింత తొందరగాఁ దీయవలసిన యవసర మేమి? రేపు తీయ వచ్చును. ఆసంగతి ముందు విచారించవలెను.

నేను—ఏమనెదరు! ఏమనెదరు!

ధన—ఇప్పు డే సంగతినిఁ గాని తెలియఁ జెప్పుట కష్టము. ఈదగ్గఱ నున్నగోడమీఁదనుండి వచ్చిన చెట్టుకొమ్మను బట్టుకొని గోడ యెక్కెదను. నాతరువాత మీరు కూడ నట్లు రండు.

నాజబాబుకొఱకు కాయన వేచి యుండలేదు. వెంటనే చెట్టుకొమ్మపట్టుకొని గోడ యెక్కెను. ఆయన తరువాత నేనుగూడ నెక్కితిని. ఆయన పైనుండి నాలుగుపైపులఁ గలయఁజూచెను. పిమ్మట నాతో, 'ఇక్కడనుండి నేను తోటలోనికి అనాయాసముగా దుమికెదను. గోడ విశేష మెత్తు లేదు. కాని దుముకుట యంత మంచిది కాదు. దుమికినఁ జప్పు డగును' అనెను.

నేను—అటు లైన నేమి చేసెదరు?

ధన—గోడమీఁదనే నాతోఁ జప్పుడు కాకుండ నడచి రండు.

౬

ధనదాసు చెప్పినట్లుగాఁ జేసితిని. అతని వెనువెంట నెమ్మది నెమ్మదిగా వెళ్ళితిని. కొంచెముదూరము వెళ్ళినతరువాత మా కొకమామిడిచెట్టుకొమ్మ చేతికిఁ దగిలినది. దానిని, బట్టుకొని చప్పుడు కాకుండఁ దోటలోనికి దిగవచ్చునని ధనదాసు నాకుఁ నెమ్మదిగా సైగఁ జేసెను.

అతని యాలోచనప్రకారము నేను ముందుగాఁ దోటలోనికి దిగితిని. నావెంట నతఁడును దిగి నిలచి యుండెను.

ధనదాసు నాచేయిఁ బట్టుకొని "రమ్ము. ఈసారి నిశ్శబ్దముగా నావెంట రమ్ము" అనెను.

నే నటులనేఁ జేసితిని. ఆచప్పుడు అగుస్థలమున కిద్దఱమును బోయితిమి.

ధప్-ధప్-ధపాస్, ధప్-ధప్-ధపాస్, ధప్-ధప్-ధపాస్, ఈచప్పుడు అదేవిధముగా వినఁబడుచుండెను. ఆపులేదు. మే మాచప్పుడును లక్ష్యపెట్టి బాగుగా దగ్గఱగా వెళ్ళుసరికి ధనదాసు నన్ను సమీపించి నాచెవిలో, 'మి. కుక్ గొయ్యి త్రవ్వుచున్నాఁడు. బహుశః మనోమోహినికొఱకే. ఒకవేళ నింతవఱకు ఆమె చావక పోయినను ఈపని పూర్తియగులోపలఁ జావఁ గలదు' అని మెల్లగా నుడివెను.

నేను—మీ కేమిపిచ్చియెత్తినదా? రాత్రి తొమ్మిదిఘంటలకే చచ్చిపోయినది. చరణదాసు వ్రాసినచీటి మీరు తిన్నఁగాఁ జదువలేదా యేమి?

ధన—నేను స్పష్టముగాఁ జెప్పలేను. చచ్చిపోయిన దని చెప్పలేను. చచ్చిపోలే దని చెప్పలేను. కాని ఇంతవఱకుఁ జావకుండినయెడల మన మామెను రక్షింపఁ గలము.

నేను—కాని రాత్రి తొమ్మిదిఘంటలకే చచ్చిపోయిన దని చరణదాసు స్పష్టముగాఁ వ్రాసినాఁడు.

ధన-చరణదాసు వ్రాసినచీటిని గొంచెము సేపు మఱచిపొండు. నేఁ జెప్పినమాట వినుఁడు.

నేను—మంచిది చెప్పుఁడు.

ధన—మనోమోహిని చచ్చినను జావకున్నను మనము వీథిలోనుండి చూచినప్పుడు వెలుతురు గనఁబడిన మేడమీఁదగదిలో నున్నది. నేను ముఖ్యముగా మీకు మరల జాగ్రత యని చెప్పునది యేమనఁగా బహునెమ్మదిఁగా నాతో మాటలాడవలెను, బహునెమ్మదిఁగా నడుగులు వేయవలెను, బహుజాగ్రతఁగా నాలుగుదిక్కులఁ బరిశీలింపవలెను. ఇక్కడ జరుగుచున్నపని ఘోరము! భయంకరము!! ఇది నెరవేరినయెడల మనము బ్రతికి లాభము లేదు."

నేను—నన్నేమి చేయుమనెదరు?

ధన—మన యిద్దఱిలో నొకరు ఇంటిలోపలఁ బ్రవేశింపవలెను. వంక యాటంకములు వచ్చినను వానిని బ్రద్దలు కొట్టుకొని లోనికిఁ బోవలెను. ఏమి సంభవించినను ఆగదిలోనికిఁ బోవలెను. మీస్నేహితుఁడు రాజీవలోచనుఁడు ఇక్కడ తప్పక సమయమున నుండు నని నాకు గట్టినమ్మకము. నిశ్చయ

ముగా నుండెను. ఇంక నేదియో దిక్కు కావలి గాయు
చుండు నని నేను నిస్సందేహముగాఁ జెప్పఁ గలను.

నేను—ఆయ నెక్క డున్నాఁడు?

ధన—ఆయన ఇంటిలో నున్నాఁ డని నా యనుమానము.

నేను—మీరు రెండు క ట్లనుమానపడుచున్నారు.

ధన—దానికిఁ గారణ మున్నది. దాని నంతయు మీకుఁ జెప్పు
టకుఁజాల సేపు పట్టును. ఈకాలము చాలవిలువ గలకాలము.

నేను—మీరు ఇంటిలోనికి వెళ్ళుదురా?

ధన—ఔను.

నేను—నే నేమిచేయవలెను?

ధన—మీ రిక్కడనే కనిపెట్టుకొనియుండుఁడు. మి. కుక్ ఏమి
చేయునో, ఎక్కడకు వెళ్ళునో కనిపెట్టు చుండుఁడు. ఇం
టిలోపల నేమాత్రము గందరగోళ మైనను, ఇంటిలోపల
నెవ్వ రైనఁబ్రవేశించినట్లు అనుమానము తగిలినను వాఁడు
యమునివలె నచ్చటకు రాఁగలఁడు. అప్పుడు మీసాహస
మంతయుఁ జూపవలెను.

నేను విస్మితుఁడనై, 'నే నేమి సేయవలె' నని యడిగితిని.

అప్పుడు ధనదాసు నాలు గడుగులు ముందుకు వెడలి తిరిగి
వచ్చి, 'ఇఁక మాటలాడవద్దు. నిశ్శబ్దముగా నన్నిపనులు సేయ
వలెను. కాలము లేదు. వేఱుపాయము లేదు. సహాయము
లేదు. మీ రేమిచేయవలెనో ఇంకను జెప్పవలెనా? కుక్ ఇంటి
లోఁజొరకుండ మీప్రాణమైన నడ్డువేసి యాపు చేయవలెను.

వాఁడు లోనికి వచ్చినయెడల నాకును రాజీవలోచనునికిని
ప్రాణహాని గలుగు నని జ్ఞాపక ముంచుకొనుము వాఁడు రాని
యెడల మేము మనోమోహినిప్రాణమును రక్షింపఁ గలము.'

ధనదాసు డింక నాతో మాటలేదు. నాప్రతివచనమునకు
నిరీక్షింపలేదు. వెంటనే యతఁడు వెడలి పోయెను. నేను ఏమి
సేయుటకును దోచక నిలువఁబడి యుంటిని.

చతుర్థపరిచ్ఛేదము

ధనదాసునివృత్తాంతము

కొంచెము దూరము పోవక ముందే ఎవరో వెనుకనుండి
వచ్చి హఠాత్తుగ నాచేయిఁ బట్టుకొనిరి. నేను తిరిగి చూచితిని.
'ధనదాస్! వచ్చితివా? మంచిపనియైనది. సమయమునకువచ్చితివి.
ఎక్కడకుఁ బోవుచుంటివి? అని అవ్యక్తి నాతో ననెను.

నేను జీకటిలోఁ గొంచెముసేపు జాగ్రతగఁ జూచితిని. ఎవ
రది? రాజీవలోచనబాబు- ఈవ్యాపారములో నాగురువు- నా
యెదుట నిలిచి యున్నాఁడు. నే నాతురతతో 'సంగతు లేమి?'
అని అడిగితిని.

రాజీవ—ఆసంగతి నీకుఁ దెలియ ననుకున్నాను; లేనియెడల
నింటివైపున కేల వెళ్లుచున్నావు?

నేను—ఇంకను మనోమోహిని జీవించియున్నదా?

రాజీవ—జీవించియే యున్నది. కాని, ఇంక నెంతకాలమో
బ్రతుకదు. మంచిసమయమునకు వచ్చి చేరుకున్నావు.

నేను—మీ రెక్కడకు వెళ్ళుచున్నారు?

రాజీవ—నీ వెక్కడకు వెళ్ళుచున్నావో నేనును అక్కడకే వెళ్ళుచున్నాను. కుక్ తోటలో మనోమోహినికొఱకు గొయ్యి త్రవ్వుచున్నాఁడు. నీవు చూచినావు కాదా?

నేను—ఔను చూచినాను.

రాజీవ—నీతోఁ గూడ నింక నెవరో యున్నారు వా రెవరు?

నేను—డాక్టరు ఓగిల్వీసాహేబు

రాజీవ—ఆతని నెక్కడ నుంచి వచ్చితివి?

నేను—కుక్కను గావలి గాయుటకు బయట నుంచి వచ్చినాను. కుక్కు ఒకవేళ ఇట్లు రాఁ బ్రయత్నించిన యెడల డాక్టరు గారు వాని నడ్డగింపఁ గలరు.

రాజీవ—ఇంటిలో నేమి జరుగుచున్న దని నీయనుమానము?

నేను—ఇదివఱకు తెలియకుండిన నిప్పుడే యీసంగతియంతయుఁ బైటఁ బడఁగలదు.

రాజీవ—కుక్కు ఈవైపున నేదర్వాజా తీసుకొని తోటలోనికి వచ్చెనో యాదర్వాజా తెరచి యుండును.

నేను—అటులనే గావచ్చును. నేనును ఆయాశతోడనే వచ్చుచున్నాను.

రాజీవ—ఈ ఇంటిలోఁ గుక్క యేదైన నున్న దేమో చూడు

నేను—లేనటులనే తోచు చున్నది. ఉన్నట్లయిన నీపాటికి మొరిగెడదే.

రాజీవ—లేదు. ఉన్నట్లయిన మనకు కార్యవిఘ్న మయ్యెడిది.

నేను—మీరు లోపలికి వెళ్ళిన తరువాత నన్నేమిచేయు మని

యెదరు? కుక్కు చేయుపనులపైఁ గన్ను వేసి యుండుటకు నేను డాక్టరు ఓగిల్వీగారిని ఉంచి యున్నాను. నేనే అక్కడ నున్నయెడల బాగుండు నని తోచు చున్నది.

రాజీవ—అదియే మేలు. నీవు తిరిగి వెళ్ళి ఆయన నిక్కడకుఁ బంపుము.

నేను ఇంక నేమియు మాటలాడక ఓగల్వీసాహేబుయొద్దకు తిరిగి వెడలితిని. ఆయన మొదట నన్ను జూచి యీసవాలు పట్టఁజాలక యొకచెట్టుచాటుకు వెళ్ళి దాగుకొనఁ బ్రయత్నించుచుండెను. నేను దగ్గఱకు వెళ్లఁగానే నన్ను దెలిసికొని, 'తిరిగి వచ్చితి రేల?' యని యడిగెను.

నేను సూక్ష్మముగా నాయనకు స్థితిగతులను గూర్చి తెలియఁ జేసితిని. ఆయన వెంటనే రాజీవలోచనబాబు ఉన్నదిక్కునకు బయలుదేరి వెళ్లెను.

పంచమపరిచ్ఛేదము

ఓగిల్వీసాహేబు వృత్తాంతము.

౧

నేను రాజీవలోచనబాబు యొద్దకుఁ బోయితిని. అతఁడు నా కొఱకు నిరీక్షించు చుండెను. నేను దగ్గఱకు వచ్చుట నెఱింగి నాయొద్దకు వచ్చి మెల్లగ నిట్లనియె, 'వచ్చితిరా? రండు. ఈ సారి మనము ఇంటిలోనికిఁ బోవుదము. బహుజాగ్రత. ధైర్య మవలంబింప వలెను. మనయెదుట నేఁడు గురుతర కార్యమున్నది.

నేను—నే నేమిచేయవలెనో చెప్పుఁడు. నా ప్రాణమునైన నొడ్డి

యీకార్యమును సాధించెదను. కాని నేనొక్కటిమాత్రము మిమ్ము నడిగెదను. మిస్ మనోమోహిని జీవించియున్నదో లేదో చెప్పఁగలరా?

రాజీవ—ఇంకను జీవించియే యున్నది. కాని తొందరపడకపోయిన నింక నెంతకాలమో బ్రతుకదు

నేనత్యంతవ్యగ్రభావముతో, 'అటులైనఁ ద్వరపడుఁడు. ఇఁక నాలస్యము చేయఁగూడదు.'

రాజీవలోచనుఁడు ఒకపిస్తోలును బయటకుఁ దీసి నాచేయి పట్టుకొని ఇట్లనియెను, 'రమ్ము. నాతోడఁ దుపాకియుండువఱకుఁ దిన్నగాఁ రమ్ము. చీఁకటిలోఁ జెట్లు చాటుగా నేనింటివఱకు వెళ్ళెదను. మన మొక్కసారి లోపలఁ బ్రవేశించఁగానే వెనుకవైపునుండి తలుపు బిగించి వేయవలెను. లేనియెడల మి. కుక్ లోపలకు రాఁగలఁడు. మనకార్యము చెడఁగొట్టఁ గలఁడు. కావున మనము వెంటనే జాగ్రత్త పడవలెను. కుక్క చేయు పనులను గనిపెట్టి యుండుటకు ధనదాసు సిద్ధముగా నున్నాఁడు. వాఁడిక్కడకు రాకుండ సాధ్యమైనంతవఱకు కట్టగింపఁ గలఁడు. అన్నివైపులను జేయవలసిన యేర్పాటులు చేసి యున్నాము. ఎట్లు జరుగఁ గలదో పైన దైవమున్నాఁడు."

నేనేమియును మాటలాడక రాజీవలోచనుని వెంట గంభీరముగఁ బోయితిని. కుక్క పాప మింకను మన్ను త్రవ్వుపని మీఁదనే ధ్యానము పెట్టుకొని యుండెను. ఇంకను, ధప్-ధప్-ధపాప్ చప్పుడు విరామము లేకుండ వినఁబడుచున్నది. ఆగో

రీ యెవరికొఱకుఁ దీయుచున్నాఁడా యని నాకింకను బుద్ధికిఁ దోచలేదు. నా కంతయు విస్మయజనకమై యుండెను. మనోమోహిని చచ్చినదో బ్రతికి యున్నదో తెలిసికొనుటకు నాకే యుపాయమును గనఁబడకుండెను. చరణదాసుని చీటినిఁ బట్టిచూడ నామె చచ్చిపోయిన దనియే గట్టినమ్మకము. కాని ఈ అపరాధపరిశోధకులలో నెవ్వరును ఆమాట నమ్మరు. వీరిద్దఱమాట యొక్కతీఱు; నానమ్మకము వేరుతీఱు.

నేనును రాజీవలోచనుఁడును ఇంటిని సమీపించితిమి. ఇంటిలో నేమియుఁ జప్పుడు లేదు. తలుపు త్రోసితిమి. తెరచుకొనెను. ఇద్దఱమును నిశ్శబ్దముగా లోపలఁ బ్రవేశించి లోపలనుండి తలుపు బిగించితిమి.

దొంగలవలె నిద్దఱమును మేడమీఁద కెక్కితిమి. అంతట సన్నని దీపపు వెలుతురు వచ్చుచున్న గదితలుపు తెరచుకొనెను. లోపలనుండి మిసెసురాయి బయటకు వచ్చెను. నేనాగది నిదివఱకెఱుఁగను. కావున నేను జాగరూకతతో నుండలేకపోయితిని, అందుచే తిన్నగా నేనామెయెదుట హఠాత్తుగ నిలువఁబడితిని.

మిసెసురాయి నాయెదుట హఠాత్తుగఁ గనఁబడినంత నేనేమియు జంకలేదు, పాఱిపోవుటకుఁ బ్రయత్నము చేయలేదు. ఆ యాశ్చర్యకర మగువనిఁ జూచి నిర్ఘాంతపోతిని. ఆమె యొక చేతిలో ప్లానెలుతోఁ గూడియున్న క్లోరోఫారమ్ యంత్రమున్నూ, రెండవచేతిలో నొక వెలుగుచున్న కొవ్వువత్తియు ను

న్నవి. ఆవ్యవహార మంతయుఁ జూడ నాయొడలు గగుర్పొడుచుకొని పోయెను. అది చాల గురుతర మైన దని నాకు వెంటనే స్ఫురించెను.

మమ్ములను జూచి మిసెసురాయి మొట్టమొదట గంద్రగోళ పడెను. నోటమాటఁ జెప్పలేక పోయెను. ముఖము తెల్లవడి పోయెను. కాని యొకింత సేపటిలో నామె మనసు గుదిఁగూర్చికొని కంఠశుద్ధిఁ జేసి మాయుభయులదిక్కుఁ జూచి, 'మీరెవరియు తెరువున నాయింటియందీయర్ధరాత్రి దొంగలవలె దూరినారు? ఇట్లు నిర్భయముగా వచ్చుటలో మీ యుద్దేశ మేమి?''.

అంతట నాకు నిర్లక్ష్యమైనసాహసము పుట్టెను. నాకంతయు నర్థ మయ్యెను. మిసెసురాయితో మాట లాడుటకు నేనిచ్చగింపలేదు. ఆమె స్త్రీయనియు గౌరవించవలె ననియు నాకు బుద్ధి పుట్టలేదు. ఏపని యైనను జేసి మాయుద్యమమును నెరవేర్చుకొనవలె నని నాకుఁ దోచెను. అందుచేఁ గేవలము సాహసముపై భార ముంచి, 'నేను మనోమోహినినిఁ జూడవచ్చితి' నంటిని.

మిసెసురాయి యామాటలు విని ఆగ్రహము నొంది 'మీరు నిశ్చయముగా నున్మాదమత్తులై యున్నారు. లేనియెడల నేదైన దుర్బుద్ధితో వచ్చి యుండవలెను. కానిచో రాత్రి దొంగలవలె నీయింటియందుఁ బ్రవేశింపరు. మీ రేమైనబాగుపడవలె నని కోరుదు రేని, ఇప్పు డైన నింటినుండి బయటకు వెడలి పొండు. కాకున్న మిమ్ములను పోలీసు కొప్పగించెదను.

నేను—మిస్ మనోమోహినినిఁ జూడక నేనొక్క యడుగైన వెనుకఁ బెట్టను.

మి. రాయి—మీకు నిజముగా బుద్ధి పోయినది. మీరు చూడఁ దలఁచుకొన్న చిన్నదిచనిపోయి చాలసేపయినది. ఆమాట నాకుఁ జెప్పినఁ దోఁచకున్నదా యేమి?

నా కప్పుడు కోపము మండిపోవుచున్నది. మిసెసురాయి మాటకు జవాబు చెప్పుటకూడ నాకు గౌరవహీన మని తోఁచెను. నే నప్పు డొక మానవతితో మాటలాడుచున్నా నని గూడ తలంచలేదు. అది యొకరమణీరూపము దాల్చిన పిశాచమువలెఁ గాన్పించెను. ఆమెకు జవా బేమియుఁ జెప్పక యొక్క త్రోపున నే నాగదియందుఁ జొచ్చుటకు ముందుకు నడచితిని. మిసెసురాయి నా కడ్డపడఁ బ్రయత్నించెను. నే నొక్కత్రోపు త్రోసుకొని జోరుగ నింటిలోఁ బ్రవేశించితిని. ఆమె క్రిందఁ బడెను. మరల లేఁచియక్కడనుండి వెడలిపోవుచుండెను. మఱునిమిషమున రాజీవలోచనుఁడు ఆమెతో నిట్లనినట్లు నాకు వినఁబడెను, 'మిసెసురాయి! నేను నిన్నుఁ జేయిచేసుకుని హఠాత్తుగఁ బట్టుకొనుట కిష్టపడను. మీయింటియందుఁ బట్టుకొని యవమానము సేయుటకుఁ గూడ నేనిష్టపడను. నీమేలుగోరుదు వేని మాటలాడక నోరు మూసుకొని నావెంట రమ్ము. ఇఁక నీ విక్కడుండఁ దగదు. గంద్రగోళము చేసిన లాభము లేదు. నీవేషమును నీ వ్యవహారములును మాకు బోధపడినవి. పోలీసువాండ్రు నీయింటిచుట్టును ముట్టడించి యున్నారు. మి. కుక్ పట్టుపడినాఁడు. నీ కింక వేఱు శరణ్యము లేదు.

౨

నేను గదిలోఁ బ్రవేశించినాను. లోపల గాఢాంధకారము! మేము బయటనుండి చూచినదీపము లేదు. మిసెసురాయి దానిని నార్పివేసి యుండవచ్చును. నేను, 'మనోమోహినీ! మిస్. మనోమోహినీ!' యని పిలిచితిని.

ఎవరును జవాబు చెప్పలేదు. ఎవరియొక్క యలికిడియు వినఁబడలేదు. జేబులో నిప్పుపెట్టియున్నది. బయటకుఁ దీసి పుల్ల వెలిగించినాను. దగ్గఱ లాంతరున్నది. దానిని వెలిగించినాను. అంతట గదియంతయు వెలుతురు వ్యాపించెను. అంతయు నాకు దృష్టిగోచర మయ్యెను.

గదియంతయు చీదరగా నుండెను. ప్రపంచములో నెచ్చటను ఇంతవిషాదముండు నని నాకుఁ దోఁచలేదు. ఒకమురికిపఱుపుమీఁద మనోమోహిని ఒడలు తెలియకుండఁ బడియుండెను. నాయొడలు కంపమెత్తి గద్గద స్వరముతో, 'మనోమోహినీ, మిస్ మనోమోహినీ' అని అఱచితిని.

అప్పటికిని ఆమె బదులు చెప్పలేదు. మందభాగ్యురాలు పాపము చచ్చిపోయినది కాఁబోలు! అయ్యో! ఈజన్మలో నామెకింక నెవ్వరితోడను మాటలాడుటకుఁ బ్రాప్తి లేదు కాఁబోలు!

మనోమోహిని ప్రక్కను మోకాళ్లపై నాని కూర్చుని చూచితిని. నెమ్మదిగా నామె తలయెత్తి పట్టుకొంటిని. ముక్కుయొద్ద చేయిపెట్టి ఊపిరి వచ్చుచు పోవుచున్నదేమో పరీక్షించితిని. మరల నొక్కసారి, 'మనోమోహినీ! మిస్ మనోమోహినీ!

ను వచ్చితిని. నేను డాక్టరు ఓగిల్వీని, నీప్రాణముఁ గాచుటకు వచ్చితిని. ఒక్కసారి కండ్లెత్తిచూడు" అని బిగ్గరగా నంటిని.

నా జాలికరమైనకేకయుఁ, బ్రేమాహ్వానమును ఆమె చైతన్యమును మేలుకొల్పిట్లుగాఁ దోఁచినది. విస్మయముతో నామె కండ్లు దెరచి క్షణకాలము నావంకఁ జూచెను. అటుపిమ్మట నామె నామెడపట్టుకొని కౌఁగలించుకొని మరలఁ గన్నులు మూసుకొనెను. మెల్లగా జాలిగా 'వచ్చితిరా, నన్ను విడిచి పోవద్దు. నన్ను వదలి పోవద్దు' అని యామె పలికెను.

నేనామెకు ధైర్యము వచ్చుటకుఁ గాను, 'లేదు, లేదు నిన్ను విడిచి పోను, నీ కేమియు భయము లేదు. నియాపదకు నేనడ్డున్నాను. గట్టెక్కఁగలవు.' అని జవాబు చెప్పితిని.

మనోమోహిని మరలఁ బిచ్చిదానివలె శూన్యదృష్టితో నావంకఁ జూడ నారంభించి, 'నేనెక్కడున్నాను? నేనెక్కడున్నాను?' అని యడిగెను.

నేను-మీ యింటిలోనే యున్నావు. ఇదివఱ కెక్కడున్నావో యక్కడే యున్నావు. నాదిక్కు అటులఁ జూచెదవేమి? నీకింకనేమియు భయములేదు.'

మనోమోహిని యంతట నలుదిక్కులఁ గలయఁ జూచెను. ఒక్కటొకటే సంగతులన్నియును జ్ఞాపకము వచ్చెను. పిమ్మట, 'వాండ్రింకను నన్నగదినుండి తీసుకొని వెళ్లలేదా? నే నింకను ఈయింటియందే యున్నానా? నేనేమి! కలఁగనుచున్నానా?'

నేను-కలగాదు. నీయెదుటఁ జూచున దంతయు సత్యము. నీ

ఇంకను మీ నాయనగారింటియందే యున్నావు. కాని నీ విక నిచ్చటనుండఁ గూడదు. ఈ రాత్రియే నేను నిన్ను భద్రముగాఁ దీసుకొని వెళ్లెదను. నీవు కొంచెము లేచి నిలువఁగలవా? కొంచెము ప్రయత్నము చేసిచూడు. ఇక్కడ నొక్క క్షణమైన నుండఁగూడదు.'

ఇంతవఱకుఁ జెప్పి నే నామెను బట్టుకొని లేవఁదీయుటకుఁ బ్రయత్నము సేసితిని. ఆమె తనయొక్క శరీరభారము నంతయును నామీఁద నానుకొని లేఁచి నిలువఁబడెను. పిమ్మట నామె, నన్ను మీరు వదలిపెట్టి పోవద్దు వదలిపెట్టి పోవద్దు. నే నిక్కడ నెన్నాళ్ళనుండి యుంటిని? ఈరో జేమివారము? ఇప్పు డెంతవేళ?"

నేను—నేఁడు సోమవారము. ఇప్పుడు రాత్రి ఒంటిగంట యైనది.

మనోమోహిని ఉలికిపడి 'ఏమీ నే నిక్కడ నాలుగుదినములనుండి యుంటినా? ఇంకను నేను జావకుండఁ బ్రతికి యున్నానా? నా కెన్ని యేండ్లనుండియో పడి యున్నట్లుగా నున్నది.

మనోమోహిని నిదివఱకు నేను 'మీరు, మీరు' అని మర్యాద నెక్కువ సేయుచు బిలుచుచుంటిని. కాని యిప్పుడు నే నట్లు సేయుటలేదు. అనఁగా నే నిప్పు డగౌరవముగా బిలుచున్నానని యర్థముగాదు. ఆమెయెడల నాయొక్క ప్రేమయు వాత్సల్యమును వృద్ధి యయ్యెను. అందుచేత నామెను చనువునఁ బిల్చిన నగౌరవము గానేరదు.

నేను—మనోమోహినీ! నీవు నాతోఁ మేడఁ దిగి మెల్లగా రాఁగలవా?

మనోమోహిని ద్వారమువైపు దృష్టి నిలిపి చూచెను. గద్గదకంఠముతోఁ 'వా రెక్కడనున్నారు?' అని జవాబు చెప్పెను.

నేను- వార లిక్కడనే యింట్లోయున్నారు. మాతోఁ పోలీసువాండ్రు దిట్టమైన ఇద్దఱు అపరాధపరిశోధకులున్నారు. ఈ పాటికి కుక్‌ను మిసెసురాయిని పట్టుకుని యరదండములు వేసి యుందురు. కుక్కు తోటలో నున్నాఁడు. ఒక అపరాధపరిశోధకుఁడు వానిని ఖైదుసేయుటకు సంసిద్ధుఁడై యున్నాఁడు.

మనో- తోటలోనా! మరలఁ దోటలోనా? తోటలో నేమి చేయుచున్నాఁడో తెలియునా? మరల గోరీ త్రవ్వుచున్నాఁడా? నాయన చచ్చిపోయిన రాత్రియు నే నాప్రకారము త్రవ్వుశబ్దము విన్నాను. ఈరోజును అట్టి శబ్దమే వినఁబడుచున్నది. నాకొఱకు నొకక్రొత్తగోరీని కుక్కు త్రవ్వుచున్నాఁడని నామనస్సునకు బాగా తోఁచినది.

నేను మనోమోహినిని కష్టపడ నాభుజము నూఁతయిచ్చి యేదోయొక విధముగ నాగదినుండి బయటకుఁ దీసుకొని వచ్చితిని. ఆమె యింకను స్వయముగ నడచి రాఁగల్గిన శక్తిలో లేదు. అందుచేత నేను సాయపడితిని. కాని యామె సామాన్యముగా శయనించుగది గుమ్మముయొద్దకు రాఁగనే యామె నాతో నిట్లు పలికెను. 'అయ్యా, మీరు ఇక్కడఁ గొంచెము నిలఁచియుండుఁడు. నేను గదిలోనికిఁ బోయి వేఱుబట్టలు గట్టుకొనివచ్చెదను.

నా కిప్పుడు కొంచెము బలము వచ్చెనని. నాయంతట నేను పోఁగలను. పడిపోను."

ఈ మాటలకు నేను వ్యతిరేకముగఁ జెప్పవీలు లేదుకదా. అందుచేత నా కయిష్టమైనను నేనామెను బట్టలు మార్చుకొనుటకు గదిలోనికి వెడలనిచ్చి వాకిటియొద్ద గనిపెట్టుకొనియుంటిని. ఆమె బలహీనముచేఁ బడిపోవునేమోయని భయపడుచుంటిని.

మనోమోహిని గదిలోనికిఁ బ్రవేశింపక పూర్వమే నాయొద్ద నిప్పుపెట్టె యడిగి పుచ్చుకొనిపోయెను. గదిలో మధ్యభాగమునకు వెళ్లి అగ్గిపుల్లను వెలిగించెను. వెంటనే యామె భయంకరమగు నొక్కకేక పెట్టెను. నేనింక నాలోచించుటకుఁ గాలములేదు. లోపలకు వెళ్లవచ్చునా లేదా యని యోచించుటకు నిలువలేదు. తొందరగ లోపలకుఁబోయితిని. వెంటనే చేతులందుఁ బట్టుకొనకపోయిన మూర్ఛవచ్చి క్రింద పడిపోయెడిదే.

'అదేమి' అని యామె తనవ్రేలితో మంచముపైపు చూపించెను. నేనాదిక్కుముఖమై చూచితిని. దానినిఁ జూచిన నా గుండెలు దడదడఁ గొట్టుకొనెను. ఎంత ఘోరమెంత ఘోరము! మంచముపై సరిగా మనోమోహినివలెనున్న మఱియొక స్త్రీ చచ్చి పడియున్నది. గృహమధ్యమున దీపము వెలిగించగనే మనోమోహినికండ్ల కెదురుగఁ గనఁబడినది. దానినిఁ జూచి యామె వికారముగ నొక యఱుపు అఱచెను.

మనో- ఈదృశ్యమేమి? డాక్టరుగారూ! ఇది ఇంకనొక క్రొత్తఘోరము! ఏకారణముచే నీమెయిక్కడ చచ్చి పడియున్నది.

నేను- నాకేమియు నర్థమగుటలేదు. ఏమియు నర్థమగుటలేదు. నేను రాజీవలోచనునియు ధనదాసును గలుసుకొనువఱకు ఈ సంగతులనుగూర్చి మీమాంస చేయఁజాలను. ఏమైనను ఇక్కడ నొక్కనిమిషమైన నుండఁజనదు. ఈ పాపకుటీరమునుండి యెంతత్వరగ వెడలిపోయిన నంతమంచిది. ఈ బట్టలువిడిచి వేఱుబట్టలు కట్టుకొనుటకును నీవు ఆలస్యము చేయఁగూడదు. వెంటనే నొక శాలువ గప్పుకొని నావెంట నీవు శీఘ్రముగ బయటకు రమ్ము. వ్యాపారము చాల దుర్భరముగ నున్నది. అందుకు సందేహములేదు. రాజీవలోచనుఁడు మిసెసు రాయుని బట్టుకొని యెక్కడకు దీసుకొని వెళ్లినాఁడో తెలియదు. ధనదాసు కుక్కను బంధీగఁ జేసినాఁడో లేదో తెలియదు. ఈ యింటియందు ఇంకఁ గాలవిళంబనము చేయఁదగదు. ఇంకనొక నిమిషములో నెవరల మన కేమియాపద గల్గునో ఏమి చెప్పఁగలము?"

మనోమోహిని నామాటలను తప్పక గ్రహించినది. ఆమె యింక నాలస్యము చేయలేదు. దేహమునందు బలహీనత యున్నను ప్రాణరక్షణకొఱకు ఆమె ఒక శాలువాను బట్టమాత్రము తీసుకొని నాభుజముపైఁ జేయివేసి బయలుదేరుట కంగీకరించెను.

రాజీవలోచనుఁ డెక్కడికేగెనో నాకుఁ దెలియదాయెను. ఆయన పేరుపెట్టి పిలిచితినిగాని యెవ్వరును జవాబు చెప్పలేదు. ధనదాసుని గేకవెట్టి పిలిచితినిగాని యెవ్వరును బలుకలేదు. ఆ

యనకూడ వెడలిపోయి నాఁడని యనుకొంటిని. నేనప్పుడు మనోమోహినితో (అమ్మా! మీరిక్కడ కొన్నిక్షణములు నాకొఱకు వేచియుండుము. నాకొక సందేహము పొడముచున్నది. వీరలు కుక్క చేతిలో నోడియుందురు. వాఁడు మనెపురాయుని వెంటఁదీసుకొని పాఱిపోయియుండును. అటులైనచో మనలకు గొప్పనష్టము.

మనో- ఇంటిలోపల నుండుటకు నాకింక సాహసములేదు. నేనిక్కడ నుండజాలను. మీరు ముందుకు నడువుఁడు. నేను గూడ మీవెంట వచ్చెదను.

నేనును మిస్ మనోమోహిని నొక్కదానినే విడిచి పోవసాహసింపలేదు. కావున నామెఁగూడ నావెంట వచ్చుట కియ్యకొంటిని.

కుక్క గోయి త్రవ్వుచున్న చోటి కరిగి వెదుక నారంభించితిని. ధనదాసుపేరు పెట్టి అనేకసార్లు కేకలు వేసితిని, కాని యెవ్వరును బలుకరైరి. చాలవిచారము కలిగెను. అత్యంత భయమువేసెను. గేటువైపునకు వెదకికొనుచుఁ బోయితిని. కొంతదూర మట్లుపోవునరికి కాలికి గట్టిగా నేదియో తగిలెను. దప్పునఁ గాలు వెనుకకుఁ దీసుకొని క్రిందఁ జూచునప్పటికి నొకమనిషి దేహము. ఏమి ఘోరము! ఇక్కడ మరల ఖూనీ!! అగ్గిపుల్ల వెలిగించి చూచితిని. ధనదాసుఁడు అర్ధచైతన్యావస్థయందుండెను. అతనికోటు భిన్నభిన్నమై యుండెను. ఒడలినిండ రక్తము. రెండుమూఁడుచోట్లఁ గత్తిపోట్లు గానవచ్చెను. స్మారకము

తప్పియుండెను నాడి కొట్టుకొనుచుండెను ఇంకను ప్రాణముపోలేదు.

నే నాతనియొడలిపైఁ జేయి వేసినమాత్రమున నతఁడు గురక వేయ నారంభించెను. పిమ్మటఁ గొంతసేపటికి ఒకటి రెండు మాటలు మాటాడెను. కుక్క ఈతని చిట్టిమూర్ఛకుఁ దెచ్చెనని నేనూహించితిని. గాయములఁ గట్టు కట్టి కొంతసేపు సేవాశుశ్రూషలు సల్పిన మీఁదట నతను లేచి కూర్చుండెను.

ఆయనను మనోమోహినిచేఁ గూర్చుండఁబెట్టి నేను వరాసరి రాజీవలోచనుని వెదుకుట కారంభించితిని. ఎక్కడను గనఁబడలేదు. చివరకు వేసారి తిరిగి ధనదాసునియొద్దకు వచ్చి కూర్చుని యాతనిగాయములను శుభ్రముగాఁ గడిగి మరల బాగుగాఁ గట్టు కట్టితిని.

అంతట ధనదాసు కొంచెము బలప్రాప్తినొందెను. (నీ కీయవస్థ యెటులకలిగెనో వివరింపు' మని యడిగితిని.

3

ధనదాసు నెమ్మదినెమ్మదిగాఁ జెప్ప నారంభించెను. మీరింటిలోఁ బ్రవేశించినతోడనే కుక్క అనుగతి నెటులో తెలిసికొన్ని పారయక్కడఁ బాఱవేసి పరుగెత్తికొనివచ్చెను. నేను తక్షణమే వానివెంటనంటి వానిఁ బట్టుకొంటిని. నాతో వాఁడు పూర్తిగాఁ బెనగులాడ నారంభించెను. పిమ్మట మీరు మేడమీఁద నెక్కి ఏదియో గదిలోఁ బ్రవేశించినట్లు చప్పుడాయెను. ఆ చప్పుడువిని కుక్క మఱింత ఉత్తేజితుఁడాయెను. నావలన నుండి వదలించుకొనవలెనని యెంతయో ప్రయత్నముచేసెను.

ఆచీఁకటిలో విశ్వాభవనమందు కీచకభీముల యుద్ధమునందువలె నిద్దఱమును బలవీర్యములను బరీక్షించుకొనుచుంటిమి. నేను వాని నేమాత్రమును వదలిపెట్టలేదు. జలగవలె వానిని బట్టుకొని యుంటిని. అంతట వెనుకనుండి హఠాత్తుగ మఱియొక స్త్రీవచ్చి నాపై నాక్రమించెను. అంధకారమున నెదుట నున్న దెద్దియుఁ గాన్పించుటలేదు. శత్రువుయొక్క యవయవములును నాకుఁ దిన్నగాఁ గాన్పించుటలేదు. ఈసమయమున వెనుకనుండి వచ్చి యాక్రమించిన స్త్రీ నాముఖముమీఁద నొకరుమాలు తీసుకొనివచ్చి గట్టిగాఁ గట్టివేసెను. అది కట్టినతోడనే నా స్మృతి యంతరించెను. దాని తరువాత నేమయ్యెనో నాకుఁ దెలియదు.

నేను క్లోరోఫారమ్! ఇంక నేమియుఁగాదు. ఆక్లోరోఫారమ్ సీసాయు ఫ్లానల్ యు నాపాపిరక్కసి చేతిలోనుండెను. పోనిమ్ము. ఆమాట తరువాత విచారింతము. మనోమోహినీ, ఈమధ్యకాలములో మీయింటిలో జరిగినవృత్తాంత మేమో చెప్పుము.

మనో—నాకు విస్తారమేమియుఁ దెలియదు. విస్తారమేమియుఁ జెప్పలేను. కడచిన గురువారమునుండి ఇప్పటివఱకును ఏయేసంగతులు జరిగినవో యేమాత్రమును దెలియదు. డాక్టరు ఓగిల్వి నాకు ఈరోజు సోమవారమని చెప్పునంతవఱకు నాకేమియుఁ దెలియదు. ఒకదినమో ఒకవారమో ఒకమాసమో ఎంతకడచినదో నాకేమియుఁ దెలియదు. మిసెసురాయి అప్పు

యప్పుడు ఇల్లువిడిచి ఎక్కడికో వెడలుచుండెడిది. నాకుఁ జాల భయముగా నుండెడిది. కుక్కతోగూడ నేనొక్కదాని నింటిలోనుండుట నాకు విషతుల్యముగా నుండెను. వానిప్రవర్తనను గూర్చి నాకుఁజాల ననుమానము. ఇంటిలో నొక్కదాసీమాత్రముండెను. దానిని నేపనిమీఁదను బయటకు పోవద్దనియాజ్ఞాపించితిని; అదియు నందుకు సమ్మతించెను. కాని కుక్కదాని నింటిలో నుండవద్దని చెప్పినందున నది వెడలవలసి వచ్చుచుండెను. అది వెడలిపోయిన యెడల నేను నాపడకగదిలోనికిపోయి యుండెడిదానను. గదిలోపలకు వెళ్ళి లోపల తాళము వేసుకొని పడుకొని యుండెడిదానను. రాత్రులును నేను లోపల తాళము వేసుకుని పడుకొని యుండెడిదానను. ఒకనాటి [illegible] నేను లోపలకు వెళ్ళి తాళమును తాళముచెవియును [illegible] నవి కనఁబడలేదు. అంత నేయుపాయమును గానక [illegible]తియంతయు నిద్రఁబోవక మేలుకొనియుండవలెనని [illegible]యుంటిని. రాత్రి రెండుఝాములకు నావినా[illegible] [illegible]డియేమో వచ్చుచున్నట్లు తోచెను. నేను భయమున [illegible]యుఁ జప్పుడు నేయక నొకకుర్చీమీఁద కూర్చుని యుం[illegible]తరువాత ఎట్లు మేడమీఁదకు వచ్చెనో తెలియలేదు. పీడీల[illegible] నెక్కినట్లు చప్పుడైనఁ గాలేదు. నాగదితలుపు ద[illegible]వేసియున్నది. హఠాత్తుగ నది తెరచుకొనెను. నేను వె[illegible] దానిని చూచుటకుఁ గూడ ధైర్యము చేయలేకపోతిని. [illegible] నాముఖమున నెవ్వరో యేదియో గుడ్డ గట్టిగాఁ గట్టిరి.

ధన—నాకును సరిగా నట్లే జరిగెను.

మనో—నేను మొట్టమొదట నాత్మ[illegible]టకుఁ జాలఁ బ్రయత్నము సేసితిని. కాని కొంచెము సేపటిలో నేను అవసానదశకు వచ్చితిని. నాశరీరము బలహీనమైపోయెను. గలకాయ తిరిగిపోవ నారంభించెను. కన్నులు మూతలు వడిపోయెను. క్రమక్రమముగా నైకము క్రిమ్మి కలలు కనఁబడఁజొచ్చెను. బహిర్జగత్తంతయు మాయమైపోయెను. ఆస్వప్నావస్థయుఁ బోయి కేవలము గాఢసుషుప్తివచ్చి యావహించెను. స్మారకము తప్పి క్రిందఁబడిపోతిని. ఎంత కాల[illegible]ంటినో తెలియదు. తిరిగి కొంచెము స్మృతివచ్చెను. [illegible]డస్సిపోయెను. ఆకలయు దీపించెను. కాని యేమియు[illegible]టకు సాహసింపలేదు. వారలు నన్ను జంపవలెనని ఆహా[illegible]దు విషప్రయోగము సేసియుందురని నాకు అనుమానము[illegible] నే నెక్కడఁబడి యుంటినో నాకప్పటికిని తెలియదు. న[illegible]రు వచ్చి రక్షించినగాని లోనికి నే నెట్లు వచ్చితినో తెలి[illegible]నా కా మత్తులో గొయ్య త్రవ్విన శబ్దము మరల మ[illegible]టికి వినవచ్చెను. పిమ్మట మరల నేమైనదో ఏమిభా[illegible] ఏమిచేసితినో యంతయు స్వప్నతుల్యముగా నుండె[illegible]ంత నా నిద్రలోనే మేడమెట్లపై నెవ్వరిదో కాలిచప్పు[illegible]ఁబడెను. పై కెక్కినట్లును దిగినట్లును నాకుఁ దో[illegible]ను. ఈసారితప్పక నా మృత్యు వాసన్నమైనదనియు న[illegible]పుటకు వచ్చుచున్నారనియుఁ దలంచితిని. మిం. కుక్కే[illegible]

ము గట్టుకొనుననియుఁ దలంచితిని. భయమునఁ గదలక మెదలక పడియుంటిని. అంత బాగుగా మెలఁకువ వచ్చునప్పటికి కుక్కకు బదులుగా మీదర్శనము లభించెను. బ్రతికితిని.

చాలఁ బ్రయాసముమీఁద మనోమోహిని తనకథనంతయు వివరించెను. ఆమె కష్టమును గనిపెట్టి కొన్ని బిస్కటులును గొంచెము జలమును ఆమెకు [illegible]నుండి గొనివచ్చితిని. ధనదాసును గొంచెమా యుపహారమును గ్రహించెను. అందుచే నుభయులును గొంత బలమును బొందియుండిరి.

ధన—డాక్టరు ఓగిల్బీగారూ! మీ రిప్పుడు బాగుగ గ్రహించితిరా? ఈ సమస్తవ్యవహారమునకును మూలమేమియో దెలిసినదా? ధనమే ఇన్నిటికి మూలము. ధనము పాపిష్టిది. ఈ వీరేశ్వరరాయికి ధనమే లేకపోయిన మిసెసుగారు ఆయన నెన్నటికిని వివాహముచేసికొని యుండదు. ఆయనను మట్టుపెట్టి యాయన ధనసంపద నంతను హరింపవలెననియే ఈ పన్నుగడ నామె బయలుదేఱఁ దీసినది.

నేను—కాని వీరేశ్వరరాయి క్షయరోగముచేఁ జనిపోయినాఁడని నేఁ బ్రమాణము చేసి చెప్పఁగలను.

ధన—ఇట్టి విషయములలో డాక్టరుల ప్రమాణము మాకుఁ బ్రమాణము కాదు. మిమ్మును కుక్క వీరేశ్వరరాయిగారి చికిత్సకొఱకు బిలిచినప్పుడే వాఁడు అన్నిపనులు చక్కఁజేసికొని యున్నాఁడు. మీకుఁ జికిత్స నొప్పగించినాఁడు; తాను తన ద్రోహకార్యమున దప్రమత్తుఁడై యున్నాఁడు. మీరు మంచి

పెద్దమనుష్యులు—ఇతరజోక్యములు మీరు పెట్టుకొనకు. మీ రోగియొక్క రోగమును జూచుకొన్నారు. చికిత్స నాలోచించుచున్నారు. ఇంతకంటె వేఱుపని మీరు పెట్టుకొనలేదు. మిస్ మనోమోహిని స్థానాంతరమున నున్నది. నౌకర్లను చాకర్లను నదోవంక బెట్టి వెడలం గొట్టడమైనది. ఒక్క దాసి మాత్రమున్నది. దానినిఁగూడ నింటిలోనికి రావద్దని యాజ్ఞయైపోయినది. వ్రజేశ్వరరాయివంటి మరియొక మనిషి దొరకినాండు. వానికి ఆయన బట్టలుగట్టిన నింక నెవ్వరు నానవాలుపట్టలేరు. అందుల వ్రజేశ్వరరాయిగారికి క్లోరోఫారము బాగుగా నిచ్చి పైగదిలో చైతన్యహీనమైన యవస్థయందుంచి డాక్టరును బిలిచి నామమాత్రచికిత్సం జేయింపవచ్చును. ఏరూపముగ మనోమోహినికి క్లోరోఫారమ్ ఇచ్చినారోయట్లే వ్రజేశ్వరరాయికినిం జేసిరి.

అట్లు చెప్పినధనదాసుని మాటలువిని నేను నిర్ఘాంతపోయి వానిదిక్కు చూచుచుంటిని.

ధన—కుక్కన మినెపురాయియుం గలిసి వ్రజేశ్వరరాయినిం జంపవలెనని ప్రయత్నము చేసినట్లు మీకింకను బూర్తిగా నమ్మకము లేనట్లున్నది. కాని బహిరంగముగం జంపిన శిక్ష గదా. ఉరి లేక ద్వీపాంతరవాసము తప్పదు. ఆ భయమున్నది. కాని డాక్టరుద్వారా చికిత్సజరుగుచుం జనిపోయిన నీసంగతి నెవ్వరు విచారింతురు? క్లోరోఫారముతో స్మారకము దప్పింపవచ్చునుగాని ఒకపట్టునం జంపుటకు వీలులేదు. అందుచేత మఱియొక మనిషిని పట్టుకొనవలెను. గోరిలోం బాతిపెట్టుటకొక మనిషి

శవము గావలెను. మిస్ మనోమోహిని ఇటియందున్నయెడల ననేకవిధముల ననుమానింపం గలదు. అనేకప్రశ్నలను వేయం గలదు. కావున ముందామెను స్థానాంతరము సేయవలెను. అన్ని వ్యవహారములును జక్కగాం గుదిరినవి. ఇంక వారి యుద్దేశము సిద్ధినొందుటకు కడపటిపనియొక్కటే మిగిలియున్నది.”

నేను—మీరు చెప్పినదంతయును నాకు విరళముగం దెలియుటలేదు.

ధన—ఇంకను ఇంత చెప్పినను దెలియుటలేదా? అటులైన విమర్శగాం జెప్పెదనువినుండు. వ్రజేశ్వరరాయి మహాశయుండు చాల భాగ్యవంతుండు వానిసంపద నంతయు నొడిచికొందమని కుక్కన మినెపురాయియు ద్రోహమునకుం దలంబెట్టిరి. రాయి మహాశయునికి భార్యపోయి కొన్నాళ్లు అయినది. మినెపురాయి యొక్క మోహినీరూపమును జూచి యామె వలలలోంబడి వివాహము చేసుకొన్నాండు. మినెపురాయికిమాత్రము వేఱేయుద్దేశమున్నది. ఆమె మాయసధనముకొఱకు వచ్చినదిగాని భార్యగానుండుటకు రాలేదు. ఆమె దలంచుకొన్న ద్రోహమునందు సహచరుండు కుక్కన. వివాహమైనప్పటినుండియు వ్రజేశ్వరునిం బరలోకమునకుం బంపించుట కుపాయము లరయుచుండెను. సామాన్యముగా హత్యసేయుట కామెకు సాధ్యముకాదు. అందఱకును వెల్లడియైపోవునని భయమున్నది. అందుచేత మీవంటి డాక్టరుగారొకరు ఈకథలోం బాత్రగావలసి వచ్చినారు. అంతేకాదు. ఆకృతియందు వ్రజేశ్వరరాయిని బోలియున్న మఱి

నొకమనిషి కావలసివచ్చినాఁడు. చాల వెదకి వెదకి మీ. కుక వానిని బట్టుకొని వచ్చినాఁడు. మూలారునితండ్రి వీనిచేతులలోఁ బ్రాణములు వదలుటకు నిశ్చయము చేసుకున్నాఁడు. వాఁడొక దరిద్రుఁడు. అన్నములేక బాధపడుచున్నాఁడు. మూలరుఁ డప్పుడు దేశమునందు లేఁడు. వానికీసంగతియుఁ దెలియదు. మూలారుని తండ్రికి [illegible]జ్ఞాపించినతోడనే కుక్క వెంటఁబడి వచ్చినాఁడు. వానిని వ్రజేశ్వరరాయి యింటికి కుక్క తీసుకొని వచ్చినాఁడు. వానికి మందుముతో విషము గలిపి కుక్క త్రాగనిచ్చినాఁడో లేక మరియేయుపాయము సేసినాఁడో మొత్తమునకు కుక్క వానిని గడఁదేర్చినాఁడు. మీరు వానికే చికిత్సచేసి యుండవచ్చును. వాఁడు చనిపోయినతోడనే మీరు నాడి చూచినారు; శ్వాసచూచినారు; చచ్చిపోయినాఁడని స్థిరపఱచినారు. కాని యప్పటికి నిజమైన వ్రజేశ్వరరాయి బ్రతికియే యున్నాఁడు. ఆయింటిలో నెచ్చటనో రహస్యస్థలములో నాయన నిశ్చేతనదేహమును వారలు దాచినారు. రాత్రి నాలుగువైపులను నిశ్శబ్దముగానున్నపుడు కుక్క తోటలోని కరిగి గోరి త్రవ్వుట కారంభించినాఁడు. ఆగోరీ యెవ్వరిదో మీకుఁ దెలియునా? వ్రజేశ్వరరాయిని జీవముండఁగానే యందులో పాతిపెట్టవలెనని" ధనదాసుమాటలు పిమ్మట వినఁబడలేదు. ఏలయన నామాటలు విననతోడనే ఒక్క కేక వేసి యేడువఁదొడఁగెను. మూర్ఛవచ్చి క్రిందఁబడెను. నేనామెను దెచ్చి తగులకుండఁ బట్టుకుంటిని. చాలఁగ శాంతవచనములు

చెప్పినమీఁదట నామె కొంతస్వస్థత నొందెను.

ధనదాసుఁడు మనోమోహిని శాంతపడినట్లుచూచి మరల తనకథ నుపక్రమించెను, "కాని యారాత్రి వ్రజేశ్వరరాయిని జీవముండఁగనే యేలవారు గోరీస్థాపన సేయలేదు? ఆరాత్రి హఠాత్తుగ మనోమోహిని రానియెడల నంతపనియు జరిగెడిదే. వ్రజేశ్వరరాయి [illegible]మునకు బదులుగ మూలారుని తండ్రిశవము మంచముమీఁదనున్నది. అందుచేత మాయమాటలు చెప్పి యారాత్రి శవమును మనోమోహినిని మిసెసురాయి చూడనిచ్చినది కాదు. ఆమె జూచినయెడల శవము తనతండ్రిది కాదని వెంటనే యానవాలు పట్టును. ఆరాత్రి తెల్లవారఝామున వారిద్దఱును వేఱుపనిమీఁద నుండగా వారలకుఁ దెలియకుండ మనోమోహిని చూచినది; అంతేకాక యామె తోటలో గొయ్యిత్రవ్వుచున్నట్లు చప్పుడువిన్నది. ఆసమయములో వ్రజేశ్వరరాయిగారి అచేతనదేహము మఱియొక క్రీత్వ్యయందుఁబెట్టి యుంచఁబడినది. క్లోరోఫారముయొక్క మత్తు కొంతవదలినతరువాత నాయన కొం[illegible] కొంత తెలివి వచ్చెను. ఆసమయమున నాయన తనవిపత్తును గ్రహించి తనను రక్షించుటకో లేక యంత్యకాలమునఁ జూడఁబోతినని యో కుమార్తెను ఆర్తస్వరంబుతోఁ బేరుఁబెట్టి పిలిచెను. ఆ ఆర్తస్వరంబే మిస్ మనోమోహినికిఁ జెవులార వినవచ్చెను."

ఈమాటలువిని మరల మనోమోహిని వ్యాకులత నొందసాగెను. అప్పుడైనఁ దండ్రికై వెదకులాడిన నామెతండ్రిని

బ్రతికింపఁగబడినదానని మనుష్యనుతాపముచేఁ గృశింపసాగెను. నాకును జాల విచారము కలిగెను. మొదటిదినముననే నేను మనోమోహినిని విశ్వసించి పోలీసువారి కీవ్యాపారము నొప్పగించినయెడల వ్రజేశ్వరరాయిగారి యకాలమరణమ నొందకుండెడివారు.

ధన—అటుపిమ్మట మధ్యాహ్నము మనోమోహిని యొక్క మృతదేహమును జూచుకొని రాత్రి జరిగినదంతయుఁ సత్యమయే యని సంతుష్టిఁజెందెను. మూలారునిశవదేహము రాత్రి త్రవ్విన గొయ్యిలోపల లోలోపుగనే చేరెను. మనోమోహినితాను పూర్వరాత్రి కన్నదియు విన్నదియు భ్రమయని యనుకొనినను వారియెడల నామె సందేహము వదలినది కాదు. ఈసంగతి కుక్కకును మనోహరరాయికిని గూడఁ దెలియును. అందుచేత నామె నేదూరదేశమైన దీసుకొనిపోయి హత్యగావించవలెనని వారు సంకల్పించుకొనిరి. కాని మిస్ మనోమోహిని స్థానాంతరమున కేగుటకిష్టపడలేదు. అందుచేత నామె నిచ్చటనే యంత మొందింపవలెనని స్థిరపరచుకొన్నారు. ప్రయత్నమును మునుపు వ్రజేశ్వరరాయిని జేసినట్లుగనే చేసిరి. సరిగా మిస్ మనోమోహినివంటి స్త్రీయొక్క శవదేహము మేడమీఁద నున్నది. మిస్ మనోమోహిని క్లోరోఫారముచేఁ జావక పోయినయెడల నామెయే బహిరంగముగ గోరీస్థాపన చేయఁబడును మిస్ మనోమోహిని రహస్యముగఁ బాతిపెట్టఁబడును. ఒకవేళ మనోమోహిని చచ్చినయెడల సిద్ధజీని ఫిర్యాదుచేసి మనో

మోహినిని బహిరంగ గోరీయందుంచి రెండవదానిని రహస్యపుగోరియందును ఉంచుదురు. అందుకనియే రహస్యపుగొయ్యి కుక్క ఈరాత్రి త్రవ్వుచున్నాఁడు. మనము రాకున్నయెడల నెవ్వరీగోరీయందుండెడివారో భగవంతునికిఁ దెలియును. వారి యుద్దేశమున నెట్లున్నదో నేను ధనదాసునిమాటలు విని యాశ్చర్యపోతిని. మనోమోహిని యేడువఁ జొచ్చెను. ధనదాసు ఇంక మాటలాడలేకపోయెను. ఆతనిశరీరము క్రమముగా దుర్బలముగాఁ జొచ్చెను. కత్తిపోట్లు ప్రాణాపాయకరముగా నుండకపోయినను, దానివలన నాతఁడు చాలడస్సిపోయెను. అందువలన మరలనే నాతనికిఁ గొంచెము బ్రాందీ యిచ్చితిని. మనోమోహిని ఈసంగతులన్నియును మీరెట్లు కనుఁగొంటిరి? యివి యనుమానము లన్నియు నిజములు కాక పోవచ్చును.' అనినుడివెను.

ధనదాసు-నిజములు కావచ్చును, కాకపోవచ్చును; కేవలము అనుమానములమీఁద నాధారపడి నాపనులను జేసియుండలేదు. మీరేమియెఱుఁగుదురు? మూలారాయఁడు నాకార్యమునకు విఘాతము సేయుచుండినయెడల మనకు నేఁడిట్టివిపత్తు రాకపోయెడిది. కుక్కయు, వానిపత్నియు ఈపాటికి నిశ్చయముగఁ గారాగారబద్ధులయ్యెడువారు. మిస్ మనోమోహినికీదుర్దశ పట్టకపోయెడిది. నాకును ఈవిపత్తు సంభవించెడిది గాదు.

౪

నేను ధనదాసునిమాటలు విని నివ్వెరపడి, 'కుక్కపత్నియా! మీరెవరినిగూర్చి మాటలాడుచున్నారు' అంటిని.

మనో—అసంభవము! అని యెన్నటికిని గారదు.
ధన—ఈజగత్తిలో సంభవ మిద్ధియును గాదు అని నాయు
భిప్రాయము.
నేను—ఈవిధముగ మానవజగత్తిలో నుండఁజాలదు.
నావిశ్వాసము. నాకండ్లముందు నాభార్య వ్యభిచారము
యుచుండిన నేనుజూచి భరింప ము.
ధన—మీరు సహించలేకపోయిన నీచుల వటుల సహిం
వారు ప్రపంచములో లేరని మీరెట్లుచెప్పఁగలరు? వారిద్ద
మి. కుక్కు, మిసెసుకుక్కు; మీరు మిసెసురాయి అనునా
గ్నే మిసెసుకుక్కు సరిగా నీవిధముగనే కొన్నిదినములకుఁ బూ
ర్వము ఆలహాబాదులో నొక గొప్పభాగ్యవంతుని సర్వనాశన
ము చేసియున్నారు. మీారేమి పత్రికలలో నాసంగతి చ
దువలేదా?
మనో—ఔను. ఆనేరస్థు లింకను బట్టువడలేదు. వారిపే
ర్లు మి. కుక్కు, మిసెసుకుక్కు అని లేవు.
ధన—పేర్లు మార్చుకొను టెంతసేపు? నాపేరు ధనదాసు
నే నింక నేయూరైనఁ బోయిన యదునాథుఁడ నని చెప్పుకొ
నెదను. నన్నెవరు [illegible]కొనఁగలరు? ఈధనదాసుఁడే యదునా
థుఁడని ఎవరు చెప్పఁగలరు? ఇప్పుడాసంగతి ఎందుకు? దానిని
వదలిపెట్టి నామాట వినుఁడు. ఈవిధముగా మి. కుక్కు, మి
సెసుకుక్కున్ను మాయచేసి డబ్బు సంపాదించి యక్కడనుండి
మఱియొక చోటకు బయలుదేరిరి. మార్గమధ్యమున వారలకు

నేను—మనోమోహిని, అయిపోయిన దేమో అయిపోయి
. ఇఁకరమ్ము. మన మీాపాపపురిని బరిత్యజింపవలెను.
మనో—ఒక్కసారి మీారు ఇద్దఱును గొంచెము బయటకు
వెళ్లియుండుఁడు. నేను వేఱుబట్టలు ధరింపవలెను.
ధనదాసుఁడును నేనును ఫలహారము చేసితిమి. కొంచె
ము సేపటిలో మనోమోహిని వచ్చి మమ్ముఁగలిసికొనెను.
ధనదాసుఁడు మాతో రాలేదు. ఆయన చచ్చిపోయిన బా
లియొక్క తల్లిదండ్రులను బంధువులను గనుఁగొనుటకు గట్టి
ప్రయత్నము చేసెదనని చెప్పెను. నేనును మఱునాఁడు పది
గంటలకు వచ్చి కలసికొందునని చెప్పి మనోమోహిని వెంటఁ
బెట్టుకొని వెడలిపోతిని.
నేను ఇంటికి వెళ్లునప్పటికి మనోమోహిని మార్గాయాస
మున నత్యంతబలహీనము నొందెను. కావున మొట్టమొదట
నామె కాహారమొసంగుట కేర్పాటుచేసి పిమ్మట సుసజ్జితమగు
గదియొకటి పండుకొనుట కేర్పాటుచేసితిని. ఆగది నాశయన
మునకు దగ్గఱగా నుండుటచే నామెకు ఆరాత్రి నిర్భయవిశ్రాంతి
లభించెను. మఱునాఁడు ఉదయమున నేలేచి ఆమెకుఁ గొంచె
ము తేజోవర్ధకమగు నౌషధమును జేసి యిచ్చితిని. నాచాకర్లు
[illegible] ఉపచారములు సరిగాఁ జేయవలసినదని యాజ్ఞ
యిచ్చితిని.
మనో—వారిసంగతి ఏమైనది?
నేను—ఎవరిమాట యడుగుచున్నావు?

మనో—ఏమి. తక్కిన మిసెసురాయి [illegible] యొక్క వృత్తాంతము.

నేను—వానిని మొట్టమొదటఁ బట్టుకొనవలెను.

మనో—వారలింకను పట్టుబడలేదా? మీరింక [illegible] బట్టుకొనలేరని నాయభిప్రాయము. వారి నొకవేళఁ బట్టుకొనను వారియపరాధమును రుజువుసేయుట కష్టము.

నేను—ఏమి? వారియపరాధమును సులభముగా రు[illegible] చేయవచ్చునని ధనదాసు రాత్రి చెప్పలేదా? అలహాబాదు[illegible] వారుచేసినపనిని గూర్చియు, నిన్ను హత్యసేయుటకుఁ [illegible] ప్రయత్నమునుగూర్చియు అపరాధమును రుజువుసేయుటకుఁ [illegible]గినప్రమాణసామగ్రియున్నది. మీతండ్రిగారిని హత్యచేసి[illegible] దానిని గూర్చియే కొంతకష్టమున్నదని తోచుచున్నది. నేఁ[illegible] ఉదయము ధనదాసును రాజీవలోచనుఁడును పోలీసువారున[illegible] పంచాయతీమెంబరులు తోటలోనున్న గోరీత్రవ్వి మృతదేహము[illegible]ను బయటకుఁ దీసి పరీక్షింతురు.

మనో—తోటలో మాలాదుని తండ్రిశవమును దీసి ప[illegible]క్షింతురా?

నేను—కాదు. తోటలో మీతండ్రిదేహము జీవితావ[illegible]యందు పాతిపెట్టియున్నారని నానమ్మకము. మట్టిలోనుండి బయటకుదీసి డాక్టరులు పరీక్షించినఁ దెలియఁగలదు.

ఈ మాటలువిని మనోమోహినియొక్క కండ్లు రెండు[illegible] నీళ్ళతో నిండిపోయెను. ఆమె ఆర్తకంఠముతో, "డాక్టరుగా[illegible]

[illegible] యంతమైనది. ఇం[illegible]

[illegible] చేయదరు? వారికేకష్టము ని[illegible]

[illegible] ననుకొనుచు. సన్నిహితునఁ

[illegible] నాతండ్రిని విశ్వా

[illegible]దా. అహోవిశ్వాసఘాతిని

[illegible] ఆపాపమామెదేశాని నేనా

[illegible] ముకలకి [illegible]ంచును. నాకుఁజేసినహాని

[illegible]. నాతండ్రితిరిగి రాఁడు.

[illegible] నిష్ఫలము? ఇంకఁ గోర్టుకు

[illegible]రు కళంకితము గాకుండ

[illegible] నకళంకవృత్తాంతము నేల

[illegible]

[illegible] మనసులోనిమాటలు మీ[illegible] [illegible] బయలు వెడలినట్లు, చెప్పవచ్చు [illegible] కములో నిట్లు వా[illegible]ర్ధవము [illegible] ఈసంగతి నింక దాచి [illegible] నీ వేమిచేయుమనిన నది [illegible] బోలీసువారి చేతిలోఁ [illegible]. అదిగాక ఈసంగతియుం [illegible] ము మీయధనసంపత్తి [illegible] దానిని వదలిపెట్టు టుచి[illegible] [illegible]హిని తనతండ్రియొక్క గో[illegible]

రీనితిరిగి బ్రతుకుట మ్రాన్పించవలెనని నన్ను
నారంభించెను. ఈప్రార్థనలు వ్యర్థమని
లహృదయములు కోమలములు. అందు
టలు చెప్పుచుండెను. తర్కముచే నా
చేతఁగాక రెండబద్ధములాడి యామెను
గులను జూచుటకు బయటకు వెడలితి
యింటియొద్దనే యుండెను.

౭

నేను సరిగా ఉదయము పదిఘంటల
రాయిగారి యింటియొద్ద హాజరైతిని. ధ
లోచనుఁడు అచ్చట నిలిచియుండిరి.
వారు చాలమందియు వచ్చియుండిరి.
తండ్రిని బాతిపెట్టిన గొయ్యిని
జూచి పంచాయతీచేసిరి. శవము
ములచేఁ దినఁబడి యుండుటచేత
ఏలులేకపోయినది.
యినాఁడు. కాని ఎవ్వరో
దాచిపెట్టినట్లు

ఈ పంచాయతీ
జీవలోచనునియొద్ద కరిగి రాత్రి
గనఁబడలేదు. ఎక్కడకో

రాజీవ-అక్కడ

నా ప్రాణము రక్షించినాఁడు.

నేను—ఏమది? ఏమిజరిగినది?

రాజీవ—నీవు మనోమోహిని యున్నగదిలోనికి వెళ్ళిన
తరువాత నేనామెను తీసుకొని పోయి పాతిపోకుండఁ బ
ంటిని. అప్పుడామె చేతిలో రుమాలు నాముఖముమీఁద
నది. దానివాసన నాముక్కులోనికి పోయినకొంతసేపటికి
పైత్య మెక్కి పడిపోయితిని. అది నాచేతులలోనుండి త
కొనిపోయినది. తరువాత ధనదాసు వెదకుకొనుచువచ్చి
మైకమునుండి తప్పించునప్పటికి నేను మేడమెట్లక్రింద
గదిలోఁ బడియుంటిని. నన్నాపిశాచము లోపల కీడ్చియుం
వచ్చును.

నేను—ఎంతపని చేసినది! ఇప్పుడు వారు ఎచ్చట నున్నారు?
నుటకుఁ దగినబందోబస్తు చేసియున్నారా?

రాజీవ—ఏమి వడక ఎచ్చటకుఁ బోఁగలరు?

అంతట ధనదాసు అక్కడకు వచ్చెను. ఆయన నన్ను జూ
ఏమండీ, డాక్టరుగారూ! ఇప్పుడు నామాటలు నమ్మెదరా?'
నేనేమిచెప్పఁగలను? డాక్టరు దేహతత్త్వ మెఱుగు వాఁడు
మనోతత్త్వము తెలియఁగ వాఁడుకాఁడు.

పోలీసువారు నిజముగాఁ దొంగలను
లేకుందురా?
అక్కడ

రించుచున్నారు. వేల్సు మాన్యుకోని యుంచుకవి అద్భిత [illegible]
అపరాధపరిశోధకులకుఁ దెలియునుగదా. అందుచేత వానిని
బట్టుకొనుట కెంతమాత్రము కష్టము కలుగలేదు.

ఈ యపరాధవిషయమై వాఁడేమియు నొప్పుకొనలేదు. [illegible]
జువు భారమంతయుఁ బోలీసువారిదే కదా. సెషన్సు సందు
వారణ నైనది.

మి. కుక్కు ఆమెయొక్క సోదరుఁడు గాఁడనియు [illegible]
యునియు రుజువు ఆమెను వరిజేశ్వరరాయుని క్లోరోఫా [illegible]
జంపినట్లును, మూలారుని తండ్రిని దీసికొనివచ్చి వివ్రి [illegible]
గము చేసినట్లును మనోమోహినికి బదులుగా మఱియొక [illegible]
కన్యను దనలోపలిగదికిఁ దీసికొని దానిని జంపినట్లును [illegible]
నోమోహినినిఁ జంపుటకుఁ బ్రయత్నించినట్లును [illegible]
జీవలోచనులను క్లోరోఫారముచే మూర్ఛితులను జేసినట్లును
ఈమహాపిశాచకార్యములందు ఈదుష్టదంపతు లిద్దఱును [illegible]
ర్వర్తించినట్లును. అంతయు స్పష్టముగా రుజువయ్యెను. [illegible]
[illegible] దేశీయులెవ్వరుచుండరాదని ముద్దాయిలు [illegible]
ను జూరీవారికి వ్యతిరేకముగా నపరాధము చేసిరని [illegible]
క్యకంఠముతోఁ జెప్పిరి. ముద్దాయిలిద్దఱకును ద్వీపాంతరవా
శిక్ష లభించెను. కఠినప [illegible] శయు లగువారు క్షమా [illegible] ను దలవ
కొని స్వీకరించిరి. పైతృకసంబంధమైన యాస్తియంతయు మ
నోమోహినికి లభించెను.

సమాప్తము.

END OF
TITLE